# మీలో ఉన్నవాడు

సహోదరుడా నెవిల్, నీకు ధన్యవాదములు. ప్రభువు మిమ్మును దీవించును గాక.

మనము ప్రార్థించుచుండగా ఒక్క క్షణము లేచి నిలబడియుందాము. ఇప్పుడు మన శిరములు వంచుదాము. ఈ ప్రార్థనలో జ్ఞాపకము చేసుకొనబడవలెనని కోరువారందరూ తమ చేతులెత్తి, "దేవా, నన్ను జ్ఞాపకము చేసుకొనుము," అని చెప్పండి.

2 అతిపరిశుద్ధుడవును మరియు అత్యంత కృపగల దేవా, మేము ఈ జనులను వారి విన్నపములతో మీ ఎదుటకు తీసుకువచ్చుచున్నాము. తమను జ్ఞాపకము చేసుకొనవలెనని వారు అడిగియున్నారు. మరియు ప్రభువా, నేను కూడా నా చేతిని పైకెత్తియున్నాను. మా పట్ల కనికరము కలిగియుండమని నేను నిన్ను వేడుకొనుచున్నాను. నీవు మా అవసరతలను ఎరిగియున్నావు. "నీ రాజ్యము వచ్చును గాక! పరలోకమందు నెరవేరుచున్నట్లుగా నీ చిత్తము భూమి మీదను నెరవేరును గాక," అని ప్రార్థించమని నీవు మాకు నేర్పించిన రీతిగానే మేము ప్రార్థించుచున్నాము. తండ్రీ, నీ సంఘమునకు ఈ ఘడియయొక్క వర్తమానమని మేము దేనినైతే నమ్ముచున్నామో అట్టి సువార్త సత్యమును ప్రజలయొద్దకు తీసుకొనివచ్చుటకు మేము సామర్థ్యము కలిగియుండునట్లు కృప కొరకు మరియు ఆత్మయొక్క స్వేచ్ఛ కొరకు ఈ రాత్రి మేము అడుగుచున్నాము. ప్రభువా, అంత్యదినములలో బయటకు పిలువబడు ఆ సంఘములో మేము కూడా ఒక భాగమైయున్నామని ప్రార్థించుచున్నాము! తండ్రీ, మేము ఆ భాగము కానియెడల, ఆ భాగమైయుండుటకు మేము ఏమి చేయవలెనో మాకు బయలుపరచండి. మరియు ఇక్కడ నివసిస్తున్న వారందరిని పరీక్షించుటకు భూమి మీదనున్న ఈ పరీక్ష ఘడియలో నీ కృపను, శక్తిని మాకు అనుగ్రహించండి. తుదకు ఆ ముగింపులో కాలముయొక్క ఆరంభము నుండి విశ్వాసులందరూ ఎదురుచూసిన ఆ నిత్యజీవముకొరకు మేము నీ వద్దకు సమాధానముతో వచ్చునట్లు, మాకు దారి చూపించుటకు మరియు మమ్మల్ని నడిపించుటకు నీ పరిశుద్ధాత్మను మాకు అనుగ్రహించండి! ప్రభువా, మాకు సహాయము చేయండి. యేసు నామములో మేము అడుగుచున్నాము. ఆమేన్.

మీరు కూర్చొనవచ్చును.

3 ఈ రాత్రి ఇక్కడ ఉండే భాగ్యమును కలిగియుండుటనుబట్టి మరియు యేసు ద్వారా మనకు ఇవ్వబడిన దేవుని కృపనుబట్టియు నేను నిశ్చయంగా కృతజ్ఞుడనైయున్నాను.

4 మరియు పిదప ఈ ఉదయకాలపు వర్తమానము విషయానికి వస్తే, ఇప్పుడు ప్రతిఒక్కరూ క్షుణ్ణంగా అర్థం చేసుకొనవలెనని నేను కోరుచున్నాను. ఇప్పుడు, ఇది ఆ సమయం కాదని నేను దేవునిపై నమ్మకం ఉంచుతున్నాను. చూశారా? కానీ ఆ వర్తమానము సత్యమైయున్నది. ఆ వర్తమానము వాస్తవమైయున్నది.

ఇది ఆ సమయము కానియెడల అది మరియొక సమయమై యుంటుంది. అయితే చూడండి, జరగవలసిన ప్రతీదానిని, "దేవుని సంకల్పమంతటిని మీకు తెలుపకుండా నేనేమియు దాచుకొనలేదు," అని చెప్పిన ఆనాటి పౌలువలె నాకు కూడా అనిపించేంతగా, ఇదే ఆ సమయమన్నట్లు కనిపించుచున్నది.

5 ఈ ఉదయమున నేనొక పని చేశాను. నేను దానిని చెప్పినందుకు నన్ను క్షమించండి. అతడు తప్పులో ఉన్నాడని నేను అనుకొనిన ఒక సహోదరుని పేరును నేను ప్రస్తావించాను. నేనట్లు చేసియుండకూడదు. ఒక వ్యక్తి పేరును నేనెన్నడూ చెప్పను; మరియు ఆ టేపు అతని చేతిలో పడినయెడల అతడేమనుకొనునో గదా. మరియు ఆ సహోదరుని చూడాలని మరియు అతనితో మాట్లాడాలని నేను కోరుచున్నాను, ఎందుకనగా సరిగ్గా ఇక్కడ, ఈ వేదిక మీదనుండియే ప్రసంగించిన ఆ సహోదరుడు, ఒక గొప్ప వ్యక్తియని, ఒక మంచి వ్యక్తియని నేను తలంచుచున్నాను, అతడే సహోదరుడు డేవిడ్ డూప్లెసిస్. మరియు అతని పేరు బయటకు చెప్పాలన్నది నా ఉద్దేశ్యం కాదు. ఆ వర్తమానము గూర్చి మరియు అది ఈ సమయమే అయినచో పరిస్థితి ఏమిటన్నదానిగూర్చి మరియు అటువంటివాటిని గూర్చిన ఆందోళనలో, నేను ఆ సహోదరుని పేరును ప్రస్తావించాను. సాధారణంగా నేనలా చేయను. నేను దానిని చేసినందుకు నన్ను మన్నించండి. సహోదరుడు డేవిడ్ డూప్లెసిస్ ను నేను ప్రేమిస్తాను. అతడు మన సహోదరుడు, మరియు అంతటి తెలివైన ఒక వ్యక్తి లేఖన విషయాల్లో మరి ఎక్కువగా ఉపదేశించబడవలెనని నేను అనుకొనుచున్నాను.

అదేమిటో నేను మీకు చెప్తాను. అది, నాకు మరియు డేవిడ్ కు మధ్య జరిగిన సంభాషణ...

6 అతడు నా కొరకు ఒకసారి కూటములలో మాట్లాడినాడు. అతడు సరిగ్గా ఈ వేదికమీద నుండే ప్రసంగించాడు. లేక పాత చర్చి కావచ్చు, కానీ మొత్తానికి సరిగ్గా ఈ వేదిక మీద నుండే అతడు ప్రసంగించాడు. నేనెక్కడికైతే తిరిగి వెళ్తున్నానో ఆ దక్షిణాఫ్రికాలో అతని సహోదరుడైన జస్టస్ నాకు అనువాదకుడైయున్నాడు. మరియు వారు ఒక చక్కని కుటుంబములో నుండి, ఒక పెంతెకోస్తు గృహమునుండి వచ్చియున్నారు, మరియు అతడు చాలా చక్కని వ్యక్తియైయున్నాడు. ప్రపంచ పెంతెకోస్తు సమైఖ్యలో ఒకానొక సమయంలో డేవిడ్ ప్రపంచ పెంతెకోస్తు అసెంబ్లీయొక్క చైర్మెన్ గా ఉన్నాడని నేను అనుకుంటున్నాను. ఆ అధ్యక్షులలో ఒకనిగా అతడు ఉండెను. ఆ తర్వాత అతడు అమెరికాకు వచ్చి సహోదరుడు గార్డన్ లిండ్సేతో కలిసి టెక్సాస్ లో స్థిరపడినాడు మరియు పిదప ఆయా స్థలములలో బోధించుటను మొదలుపెట్టాడు.

7 నేనైనా లేక మరెవరైనా తప్పులు చేస్తాము; అయితే సరిగ్గా అలాగే మన ప్రశస్త సహోదరుడు ఎక్కడ తప్పు చేసాడని నేను అనుకొనుచున్నానంటే; అతడు గొప్పవాటితో వ్యవహరించడం ప్రారంభించాడు. అతడు సరియైన దానినే చేయుచున్నాడని తలంచుచు, ప్రిన్స్టన్ విశ్వవిద్యాలయం గురించి మరియు తనని ఆహ్వానిస్తున్న స్థలముల గురించి మాట్లాడుతూ, మేతను నేరుగా యంత్రములోనికి వేయుచున్నాడు; చూడండి, మరియు అతడు అటువంటి ఆనందములో ఉండియున్నాడు!

అంతే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా నా కూటములకు ఆర్థికంగా సహాయము చేయుచున్న సంపూర్ణ సువార్త వ్యాపారవేత్తలు కలరు. చూశారా? నేను ఆ జనులను ప్రేమిస్తాను, చూడండి, అయితే నిశ్చయంగా వారి సూత్రములతో నేను ఏకీభవించను. వారు ఎక్కడినుండైతే వారి సూత్రములను మొదలుపెట్టారో, అక్కడి నుండి వారు తొలగిపోయారు, మరియు ఇప్పుడు ఈ మిగతా సంస్థల వలెనే వారు మారిపోవుచున్నారు. చూశారా? మరియు అదేమిటనగా, వారు పెంతెకోస్తువారి వలె ఉండుటకు ప్రయత్నించుటలేదు గానీ, పెంతెకోస్తును మరియు ఆ మిగతా వాటిని ఒకటిగా మిశ్రమము చేయుటకు ప్రయత్నించుచున్నారు.

8 మరియు అలాంటి అద్భుతమగు ఒక మంచివ్యక్తియైన సహోదరుడు డేవిడ్ డూప్లేసిస్, నూనెను కొనడానికి ప్రయత్నించుచున్న ఆ నిద్రించుచున్న కన్యకలను చూసినప్పుడు, అప్పటికే సమయము అయిపోయినదని ఆ లేఖనమును గూర్చి అతడు తెలుసుకొనియుంటే బాగుండునని నాకు అనిపించుచున్నది. చూశారా? గుర్తుంచుకొనండి. ఆమె నూనె కొనడానికి వచ్చినప్పుడు నూనె మిగలనేలేదు. అది లేఖనమైయున్నది. మరియు, "మీ నూనెలో కొంచెము మాకియ్యుడి," అని ఆమె సంఘమును అడిగినది కానీ, ఆమె దానిని పొందుకోలేదు. ఆమె పైకి క్రిందకి ఎగరవచ్చును, భాషలలో మాట్లాడవచ్చును, మరింకేదైనను చేయవచ్చును కానీ దేవుని స్వంత వాక్యప్రకారమైతే ఆమె దానిని పొందుకోలేదు. మరియు ఎన్నుకోబడిన వధువు ఇదివరకే లోపలికి వెళ్ళిపోగా, ఆమె మాత్రం వెలుపటి చీకటిలోనికి త్రోసివేయబడినది; మరియు అక్కడ ఏడ్పును, పండ్లు కొరుకుటయును ఉండును. ఆ బుద్ధిగల కన్యక మాత్రం తన దివిటీలో నూనెను కలిగియున్నది.

9 ఇప్పుడు, మరొక వ్యక్తిని నేను ఎరిగియున్నాను, ఇది కేవలం కొద్దిరోజుల క్రితమే జరిగిన సంగతైయున్నది. అదేమిటంటే ఈ చక్కని ప్రజలు, చూడండి, ఒక చిన్న పట్టు, నా భావమేమిటో మీకర్థమగుచున్నదా, వారికి ప్రజల మధ్యన ఒక చిన్న పట్టు దొరకగానే, జరిగే మొదటి విషయం ఏమిటనగా, దానిని చేయుచున్నది దేవుడే, అని వారనుకుంటారు. అయితే చాలా సార్లు దానిని చేయుచున్నది దయ్యమేయైయున్నది. చూశారా?

10 యేసు హేరోదు యెదుటకు వెళ్ళవలసివచ్చెను; ఆయన ఎందరి యెదుటకో వెళ్ళవలసివచ్చెను, అయితే వారు ఆయనను వినోదం కొరకు వాడుకొనగోరారు. చూశారా?

పెంతెకోస్తును కూడా ఆ విధంగానే చేయడానికి వారు ప్రయత్నిస్తున్నారు. ప్రత్యేకంగా ఉండుట కొరకే, వాటన్నిటినుండి పెంతెకోస్తు బయటకు వచ్చినది. అయితే, "కుక్క తన వాంతికి తిరిగినట్టును, కడగబడిన పంది బురదలో దొర్లుటకు మళ్ళినట్లే," ఇప్పుడు ఈ సార్వత్రిక సంఘసంస్థలలో జరుగుచున్నది. చూశారా? ఇది మరీ దరిద్రంగానున్నది. ఇది ఒక సిగ్గుచేటు విషయమైయున్నది.

11 దేవుడు తన సత్యమును తాను బయలుపరచుకొనునట్లు, నన్ను అల్పునిగాను, మరియు దీనునిగానూ ఉంచుతాడు. చూశారా? ఈ లోకము కొరకు ఏ మెరుపులు, మరియు ఎటువంటి ఆడంబరాలు, నావద్ద లేవు. అటువంటివి నేనెన్నడూ చేయగోరుటలేదు; ప్రభువుయొక్క తృణీకరించబడిన ఆ కొద్దిమందితోనే నన్నుండనివ్వండి. వాక్యముతోనే నన్ను నిలబడనివ్వండి.

12 ఇప్పుడు, సార్వత్రిక సంఘము వాటికన్ తో ఏకమయ్యేదాని గూర్చి మాట్లాడుకున్నట్లైతే, వాక్య విషయంలో వారు ఒకటి కాగలరని మీరు నమ్ముచున్నారా? వారు సంస్థ విషయంలో కావచ్చుగానీ, వాక్య విషయంలో మాత్రం ఒకటి కాలేరు. చూశారా? అదే నిజము. కావున రాజీపడటానికి ఏమియూ లేదు. చూశారా? ఇక సంస్థ అయితే, అవన్నీ ఒక్కటే, అవన్నియూ ఒకే విధంగా ఉన్నాయి; తల్లీ మరియు కూతుర్లు, అవి సరిగ్గా వరుసలోనే ఉన్నాయి. అయితే ఈ వాక్య విషయానికి వచ్చినప్పుడు మాత్రం, కథోలిజంకు నేను ఎంత వ్యతిరేకంగా ఉన్నానో అంతే ధృడంగా మెథడిస్టు, బ్యాప్టిస్టు మరియు ప్రెస్బిటేరియన్లకు నేను వ్యతిరేకంగా ఉన్నాను, ఎందుకంటే ఈ వాక్య ప్రకారంగా అవి తల్లీ, కూతుళ్ళై ఉన్నవి. నేను నిలబడునది ఈ వాక్య పక్షమైయున్నది, చూడండి, ఇదే, దీనిలోని ప్రతి మాట పక్షమున నేను నిలబడతాను.

13 ఇప్పుడు, ఈ ప్రశస్త సహోదరుడు, అతడు మరియు అతని భార్య నాకు ఆప్త మిత్రులైయున్నారు. దేవుని చేత పంపబడిన ఆ ప్రశస్త సహోదరుడు అసలు తన భార్యను ఎలా అనుమతించగలిగాడన్న దానిగూర్చి మీలో చాలామంది ఆ పత్రికలో చూసేయున్నారు...ఆమె జాక్లిన్ కెనెడి వలె ఉన్నదని, ఎవరో ఆమెతో అన్నారని, ఆమె తన జుట్టును ఆ పెద్ద క్రాపులలో ఒకదానివలె చేసుకున్నది. అదేమైయున్నది? అన్నివేళలా అటువంటి జనులతోనే ఆమె సహవాసం చేస్తూ ఉంటుంది, మరియు తుదకు...

ఒక మంచి వ్యక్తి ఒక చెడ్డ స్త్రీ ని వివాహము చేసుకున్నయెడల, ఆమె ఒక మంచి స్త్రీగానైనా మారుతుంది లేదా...నా భావమేమిటనగా, ఒక మంచి వ్యక్తి ఒక చెడ్డ స్త్రీ ని వివాహము చేసుకున్నయెడల, ఆమె ఒక మంచి స్త్రీగానైనా మారుతుంది లేదా అతడు ఒక చెడ్డవానిగానైనా మారతాడు. మీ సహచరులను నాకు చూపించండి మీరెలాంటివారో నేను మీకు చెప్తాను. చూశారా? ఒకే జాతి పక్షులు కలిసి ఎగురుతాయి. మెరుస్తున్నవాటి నుండి దూరంగా ఉండండి!

14 ఒకరోజు, మెక్సికో మరియు ఆరిజోనా సరిహద్దులలో ఉన్న కొండలలోగల గనిలోపలికి నేను వెళ్ళాను. ఇక్కడ కూర్చునియున్న సహోదరుడు సాత్మన్ మరియు నేను, అక్కడ కలిసి ఉన్నాము. మరియు నేను ఇంకా లోపలికి వెళ్ళి సరిగ్గా బంగారం లాగానే కనిపిస్తున్న ఒక దానిని త్రవ్వాను. అయితే అది బంగారం కాదని మీరు చెప్పగలిగే ఒకే ఒక మార్గమేదనగా, అది బంగారం కంటెను చాలా బాగా మెరుస్తుంది. అది బాగా మెరుస్తుంది. అయితే బంగారం మెరవదు, కానీ ప్రకాశిస్తుంది. చూశారా? మరియు దీనిని, "వెర్రివాని బంగారం" అని అంటారు. అది ఎందులో అయితే ఉంటుందో కనీసం ఆ రాయికి ఉన్నంత విలువ కూడా దానికి ఉండదు. దానిని ఇనుప పైరైటు అని అంటారు. ఆ—ఆ...ఆ నీళ్ళు మరియు కారుచున్న ఆమ్లములు మరియు అవన్నియు దానిని గట్టిపరిచి మరియు దానిని బంగారంగా మార్చి ఒక రూపములోనికి ఎన్నడును తీసుకురాలేకపోయెనని శాస్త్రవేత్తలు చెప్పారని నేననుకుంటున్నాను. కావున అది—అది బాగా మెరుస్తుంది, కాని అది దానిలో ఆ రసాయనం కలిగిలేదు.

మరియు చాలావరకు నామకార్థ క్రైస్తవ్యము సరిగ్గా ఆ విధంగానే ఉండియున్నది, చూడండి, అది హాలీవుడ్ వలె మెరుస్తుంది. కాని సంఘం మాత్రం సువార్తతో ప్రకాశిస్తుంది. చూశారా?

15 ఇప్పుడు, ఈ లైఫ్ పత్రికను తీసుకొని, అందులోని ఈ ఏడుదూతల పఠమును పెద్దగా చేయించి నాకు పంపినటువంటి ఒక చక్కని సహోదరి ఇక్కడ ఉండియున్నది. ఇంతకుముందే బిల్లీ ఆమెను నాకు చూపించాడు. ఆ పఠము ఇదే. మరియు ఇప్పుడు మీరిక్కడ గమనించినయెడల, ఆ దూతలు వచ్చి వారి వర్తమానమును ఇచ్చి తిరిగి వెళ్ళుచుండగా, అది ఒక పిరమిడ్ ఆకారములో ఉండియున్నది; అది జరుగుటకు మూడు నెలల క్రితమే, అది ఏ విధంగా ఉంటుందని నేను మీకు చెప్పానో, అక్షరాలా ఆ విధంగానే అది ఉన్నది. అది నిజమేనా? [సంఘము "ఆమేన్" అని చెప్పుచున్నది.—సంపా.]

మరియు వెనుక వైపునకు తన రెక్కలు కలిగి, ప్రత్యేకంగా ఉన్న ఆ దూత, మీకు జ్ఞాపకమున్నాడా? "అతడు తన తలను త్రిప్పుకొని...ఇంత వేగముతో వచ్చుచుండెను." అని చెప్పాను. కనీసం మీరు అక్కడ ఆ రెక్కలను చూడటం లేదా? మరియు సరిగ్గా చెప్పబడిన రీతిగానే, ఆ దూత అక్కడ ఉండియున్నాడు.

16 ఇప్పుడు, దేవుడు మాత్రమే దానిని చేయగలడు. ఇక్కడొక స్త్రీ గురించి చెప్పినప్పుడు, ఒక ఫోటోను కూడా వారక్కడ కలిగియున్నారు...చాలాసార్లు, ప్రజలు ఇట్లంటారు...

17 "ఈ వ్యక్తిని మరణపు ఛాయ, ఒక చీకటి నీడ కమ్ముకొనియున్నది," అని వివేచనలో చెప్పబడుతుంది అనుకుందాము.

18 అప్పుడు, "సరి, అతడు ఊరకే ఆలాగున చెప్తాడు." అని వారంటారు. చూడండి, చివరి వరకు వెళ్ళలేని ప్రజలు వారేయైయున్నారు, వారు దానిని చూడలేరు. వారు మీతో కలిసి కేకలు వేయగలరు, వారు—వారు మీతో మాట్లాడగలరు; కానీ పూర్ణాత్మతోను, పూర్ణ శరీరముతోను, నిజంగా నమ్మే విషయానికి వచ్చినప్పుడు, వారు దానిని చేయలేరు.

కావున, దేవుడు అందులో ఉండి, మరియు సత్యమును చెప్పుచున్నట్లైతే, మీరు చూడండి, చరిత్రకు ఇదే ఆఖరి సమయమైయున్నది. ఇక ప్రపంచ చరిత్రకు ఇదే ఆఖరిదైయున్నది. ఇది ముగించబడుచున్నది. ఏదో ఒక దినమున ఇక సమయమన్నది ఉండదు. ఆత్మీయంగాను మరియు శాస్త్రీయంగాను, దేవుడు సమస్తమును నిర్ధారించుచున్నాడు.

19 నేను బాలుడిగా ఉన్నప్పుడు, "అగ్నిస్థంభము ఒక నక్షత్రమువలె కనిపించుచున్నది," అని చెప్పాను.

20 ఇక్కడ ఆ నది వద్ద అది ప్రత్యక్షమై, "బాప్తీస్మమిచ్చు యోహాను పంపబడినట్లే..." అని ఆయన చెప్పినప్పుడు, వారు దానిని ఆ రోజుల్లో "నక్షత్రం" అని పిలిచేవారని మీలో ఎంత మందికి జ్ఞాపకమున్నది?

21 ఇప్పుడు, చివరికి, అది దిగి వచ్చినది, మరియు దాని ఫోటో తీయబడినది. ఇక్కడే ఎక్కడో ఒక దానిని మనం కలిగియున్నాము. అవునండీ, అది ఆ మూలన ఉన్నదని వారు చెప్తున్నారు; అది నాకు కనిపించుటలేదు. అది సత్యమని శాస్త్రీయంగా ఋజువు చేయబడుతుంది.

22 మరియు ఇప్పుడు, ఆ ప్రజలను "చీకటి" కమ్మియున్నదని చెప్పియుంటిని. ఇప్పుడిక్కడ ఒక స్త్రీయొక్క ఫోటో ఉండియున్నది. అదిగో, అది అక్కడ ఉండియున్నది. సహజంగా ఒక యంత్రముతో వేరే ఏ ఇతర ఫోటోను తీసినట్లే

ఇది కూడా తీయబడినది. ఒక వ్యక్తి దానిగూర్చి ఆశ్చర్యపడుచుండెను. నేను అన్నాను...మరియు నేనా స్త్రీతో ఇట్లన్నాను, “క్యాన్సర్ ద్వారా నిన్ను మరణఛాయ కమ్మియున్నది, అక్కడ ఒక చీకటి నిన్ను కమ్మియున్నది.” ఆమె ప్రక్కకు తిరుగగా ఆ ఫోటో తీయబడినది. ఆ స్త్రీ తన సాక్ష్యమును ఇచ్చుటకు ఇక్కడ ఉన్నది, మరియు నాకు తెలిసినంతవరకు బహుషా ఈ రాత్రి కూడా ఆమె ఇక్కడ ఉండవచ్చును. చూశారా?

ఇప్పుడు, అదిగో తన తలపై ఒక నల్లని తెరవంటిది కమ్మియున్న స్త్రీ ఉండియున్నది. అది సరియే, ఇప్పుడది వాస్తవమని తెలియజేయడానికి అక్కడ శాస్త్రీయమైన ఋజువు కూడా ఉండియున్నది. మరియు ఆ స్త్రీ “బాగయినది” అని చెప్పబడిన వెంటనే వారు ఫోటో తీసారు, మరియు అది అక్కడ లేదు. అప్పుడా లెన్సును తాకినది ఏమిటి? మరియు ఆమె స్వస్థపరచబడినది అని చెప్పబడినప్పుడు ఆ లెన్సుపై ఉండకుండ, విడిచిపెట్టిపోయినది ఏమిటి? చూశారా?

ఇప్పుడు, ఇక్కడే నిలబడి ఆ దూతలు రావడం గురించి మీకు చెప్పాను.

23 సహోదరుడు ఫ్రెడ్, ఒకడిగా...కొద్దిసేపటి క్రితం నేను సహోదరుడు ఫ్రెడ్ ని చూసాను. అతను సరిగ్గా ఇక్కడే ఉన్నాడని నేననుకున్నాను, కాని నేనతడిని ఎక్కడో తప్పిపోయాను. ఓహ్, ఇక్కడ వెనుక ఉన్నాడు, అది సరియే. నేను ఉన్న చోటునుండి, ఒక రెండు మైళ్ళు, లేదా ఒక మైలున్నర లేదా రెండు మైళ్ళ దూరంలో నిలబడియున్న అతడు ఆ ప్రేలుడు సంభవించినప్పుడు ఆ శబ్దమును విన్నాడు; ఆ రాళ్ళు దొర్లుటను మరియు సంభవించిన ప్రతీదాన్ని అతడు స్పృశించాడు. సహోదరుడా ఫ్రెడ్, అది నిజమేనా?

మరియు తమ వర్తమానముతో పంపబడిన ఆ దూతలు అచ్చటుండిరి. నేను వెళ్ళుటకు ముందు వారు ఏవిధంగా నిలబడియుంటారో నేను మీకు చెప్పాను, మరియు ఇక్కడ అది ఏవిధంగా ఉంటుందని నేను మీకు చూపించానో ఆ ప్రకారంగానే అది ఆ పిరమిడ్ ఆకారములో కూడా ఉన్నది.

ఫోటో వెంబడి ఫోటో తీయబడెను, ముప్పది మైళ్ళ ఎత్తులో మరియు ఇరువది ఏడు మైళ్ళ వెడల్పులో దేశమంతటా, నేరుగా మెక్సికో లోనికి కూడా అది వ్యాపించియుండెను. మరియు తేమ అయినా లేక ఏదైనా గాని సమీపించలేనంత ఎత్తులో అది ఉండియున్నది...దాదాపు ఎనిమిది లేదా తొమ్మిది మైళ్ళ ఎత్తు కంటే పైకి తేమ వెళ్ళదు, పిదప తేమను తయారుచేయుటకు ఏమి లేనటువంటి చోటుకు అవి వెళ్ళియుండెను. చూశారా? మరియు ఇది ఇరవై ఏడు మైళ్ళ ఎత్తులో మరియు ముప్పై మైళ్ళ వెడల్పులోనో లేదా అది——అది ఇరవై...లేక ముప్పై మైళ్ళ ఎత్తులో మరియు ఇరవై ఏడు మైళ్ళ వెడల్పులో ఉన్నదని నేననుకొనుచున్నాను, ఆ రెండింటిలో ఏదో ఒకటైయున్నది. ఆ లైఫ్ పత్రిక లేదా లుక్ పత్రిక దానిని ప్రచురించినది. అది ఏది, లైఫ్ పత్రికనా? లేక లుక్ పత్రికనా? లైఫ్ పత్రిక, అది లైఫ్ పత్రికైయున్నది. అది మే 17వ సంచికయని నేను అనుకుంటున్నాను. అదేయైయున్నది.

24 అది సత్యమని శాస్త్రీయంగా నిరూపించబడి సరిగ్గా ఇప్పుడిక్కడ ఉన్నది, కాబట్టి అది సత్యమా కాదా అన్నదాని గూర్చి మనము చింతించము;

శాస్త్రీయంగాను మరియు ఆత్మీయంగాను రెండు విధాలుగా ఏమి జరుగునని చెప్పబడెనో అది జరిగినది. కావున ఈ ఏడు ముద్రలయొక్క వర్తమానము, వాటి ముగింపులో, పరిశుద్ధ గ్రంధమంతటియొక్క వర్తమానము అదేయైయున్నది. ఆ ఏడు ముద్రలు క్రొత్త నిభందనను ముగించి మరియు దానికి ముద్ర వేసెను. అది వాస్తవమైయున్నది. ఇప్పుడు, ప్రవక్త ఉచ్చరించుట ద్వారా, శాస్త్రీయ ఋజువు ద్వారా మరియు వాక్యము ద్వారా అది అదేనని మనకు తెలిసియున్నది. అది సత్యమేనని, ఆ మూడు సాక్ష్యమిచ్చియున్నవి.

25 కావున, మనము అంత్యకాలములో ఉన్నామని మనము ఎరిగియున్నాము. మనమిచ్చట ఉన్నాము. ఎంత దూరమో నాకు తెలియదు, నేను—నేను... ఆయన దానిని మనకు ఎన్నడూ తెలియనివ్వడు, ఎందుకనగా ఆయన రాకడ "రాత్రి వేళ వచ్చు ఒక దొంగవలె ఉన్నది." నా స్నేహితులారా, నా సహోదరుడా, సహోదరి, ఏది ఏమైననూ మనము సిద్ధముగా ఉందాము. మనల్ని మనము శుద్ధి చేసుకుందాము. చూశారా? ఎందుకనగా లోకము ఇంకనూ అట్లే కొనసాగుతుంది. కనీసం అది జరిగినదని కూడా వారెన్నటికీ తెలుసుకొనలేరు. కృపా ద్వారములు మూసివేయబడిన తర్వాత కూడా, ప్రజలు పశ్చాత్తాపపడునట్లు చేయుచూ, బోధకులు రక్షణ గురించి ప్రకటిస్తూనే ఉంటారు. ఎప్పుడూ జరిగినట్లుగానే అది కొనసాగుచుండును. ఆ ఇతర కాలములలో అలాగే జరిగినది, మరియు అది...ఈ కాలంలో కూడా అది అలాగే జరుగుతుంది.

మరియు ఎత్తబడుట ఎంత అకస్మాత్తుగా మరియు ఎంత త్వరగా జరుగుతుందంటే, వారు వెళ్ళిపోయారన్నట్టుగా ఎన్నడునూ, ఈ లోకమునకు కనీసం వారి లోటైనా తెలియదు. ఇది నిజం. దాని గూర్చి వారికేమియూ తెలియదు. ఆయన వచ్చి రహస్యంగా ఆమెను తీసుకొనిపోవును. అది జరిగిపోవును, దాని గూర్చి వారికేమియూ తెలియకుండును.

కావున, ప్రార్ధనలో ఉండండి. నా కొరకు ప్రార్ధన చేయండి. నేను మీ కొరకు ప్రార్ధన చేస్తాను. ఆ ఘడియ ఎప్పుడు వచ్చునో మనకు తెలియదు కాని, అది త్వరలో వచ్చునని మనము నమ్ముచున్నాము. మెరుస్తున్నవాటినుండి దూరముగా ఉండండి. ఈ సువార్తతో నిలిచి యుండండి, చూడండి, ఇప్పుడు సరిగ్గా అక్కడే నిలిచియుండి మరియు ప్రార్ధించండి.

26 ఇప్పుడు, ఒక చిన్న బిడ్డను, ఎవరో ప్రతిష్ఠించగోరుతున్నారని చెప్తూ, బిల్లీ నాకొక ఉత్తరమును లేదా ఒక గమనికను వ్రాసి పంపించాడు. అది నిజమే అయితే, (నిజమేనా?) మీ చెయ్యి పైకెత్తండి, ఎవరైనా...అవును, ఇద్దరు బిడ్డలున్నారు. సరి, వారిని ఇప్పుడే ఇక్కడికి తీసుకొనిరండి. మరియు సహోదరుడా నెవిల్...మరియు ఈ పిల్లల ప్రతిష్ట కొరకై పియానో వద్దనున్న మన సహోదరి ఒక క్షణం ఇక్కడకు వచ్చినట్లయితే బాగుండును. మనము దేనిని విడిచిపెట్టగోరము.

27 ఇప్పుడు, గుర్తుంచుకొనండి, ప్రభువు చిత్తమైతే, రేపు రాత్రి ఈ సమయానికి నేను న్యూయార్క్ నగరములో ఉంటాను. మరియు అక్కడనున్న యుద్ధరంగము మీదకు "విశ్వాస సంబంధమైన మంచి పోరాటమును పోరాడుటకు" మేమచ్చటకు వెళ్ళుచున్నాము.

28 కావున సహోదరి, నీకిష్టమైనచో ఇక్కడకు రమ్ము. నేరుగా ఇక్కడ ముందుకు వచ్చినచో నేను వారిని ఎత్తుకుంటాను. అవునండి. మీకు ధన్యవాదములు. మరియు ఇప్పుడు మనము...

29 ఎంతమంది నాకొరకు ప్రార్థించెదరు? [సంఘము "ఆమేన్" అని చెప్పుచున్నది—సంపా] ఇప్పుడు దేవుని చిత్తమైతే; అది ఆయన చిత్తమేనని నేను ఆశిస్తున్నాను; ఆదివారము, ఒక వారము...సహోదరుడు నెవిల్ కి కుదిరినట్లయితే, ["అది మంచిదే" అని సహోదరుడు నెవిల్ చెప్పుచున్నాడు.] ఆదివారమున, ఒక వారము తర్వాత నేను లూసియానాకు వెళ్ళు దారిలో మరలా ఒక కూటము కొరకై ఇక్కడ మన సంఘము వద్ద ఆగుతాను. ["ఆమేన్"]

30 మీ వాత్సల్యమును బట్టి నేను మీ అందరికి కృతజ్ఞతలు చెల్లించగోరుచున్నాను. నాకు ఆ మిఠాయిని పంపిన ఆ స్త్రీ ని, నేను—నేను అభినందిస్తున్నాను. ఆ స్త్రీ ఎవరో నాకు తెలియదు. ఎవరో నాకు ఒక మిఠాయి పెట్టెను మరియు కొన్ని చిన్న పుట్ట గొడుగుల వంటివి నాకు పంపించారు. అవి నిజముగా చాలా రుచికరముగా ఉన్నాయి. సరిగ్గా ఇప్పుడు వాటితో నా కడుపు నిండిపోయింది, మరియు మీకు నా—నా ధన్యవాదములు. మరియు ఇవి అంత పెద్ద విషయాలేమి కావు అని మీరనుకుంటున్నారా? నిశ్చయంగా దానికి అర్థమున్నది; చిన్న గుర్తులైయున్నవి. మరియు ఆయా ప్రజలు, వారి చిన్న ప్రేమ కానుకలను ఇచ్చుచుండిరి. మరియు బిల్లీ పాల్ కి చూపించుచు, వాటిని ఇచ్చుచుండిరి. నేను—నేను వాటిని పొందుకున్నాను, చూడండి. నేను వాటిని ఎంతగా అభినందిస్తానో మీకు తెలియదు! ప్రభువు మిమ్మును దీవించును. నేను దానిని గుర్తుంచుకుంటాను, మరి ఆయన దానిని ఇంకెంతగా గుర్తుంచుకుంటాడో చూడండి. "ఈ చిన్నవారిలో ఒకరికి మీరు చేసితిరి గనుక మీరు నాకును చేసినట్లే." చూశారా? ఇప్పుడు, కనికరము చూపువారికి కనికరము అనుగ్రహించబడుతుంది.

31 ఇప్పుడు, చక్కని చిన్న బిడ్డలను కొంతమందిని మనమిక్కడ కలిగియున్నాము. మీరు...మీరక్కడుండి మరియు తర్వాత *"వారిని లోపలికి తీసుకురండి"* అను పాటను పాడవలెనని నేను కోరుచున్నాను. మంచిది, సహోదరులారా మీరు ఒక్క నిమిషం ఇక్కడపైకి రండి.

ఓహ్, మొదటి బిడ్డ ఇక్కడున్నది, ఒక పెద్ద అందమైన నవ్వుతో గోధుమరంగు నేత్రములు నా వైపు చూచుచున్నవి. చిన్న పాప, తన...["షారోన్ రోస్. షారోన్ రోస్." అని ఆ తల్లి చెప్పుచున్నది—సంపా] షారోన్ రోస్, నాకది గొప్ప పేరు. ["సహోదరుడా బ్రెన్హామ్ మీ కుమార్తె పేరునే మేము తనకు పెట్టాము."] చనిపోయిన నా చిన్న కుమార్తె పేరును ["సహోదరుడా బ్రెన్హామ్ ఆమె పుట్టకముందే మేము తనకు పేరు పెట్టాము."] తను పుట్టకముందే మీరామెకు పేరు పెట్టారు. అంటే ఒకవేళ అమ్మాయి అయితే, తనకు మీరు షారోన్ రోస్ అని పేరు పెడదామనుకున్నారా. ["అమ్మాయే పుడుతుందని మేము నిశ్చయతను కలిగియున్నాము. అమ్మాయే అవ్వవలసియున్నది."] అమ్మాయే అయ్యుండవలసియున్నది. ["షారోన్ రోస్ గుడ్ మ్యాన్".]

మీకు తెలుసా? మీకది తెలుసో లేదో నాకు తెలియదు గానీ, నా భార్య గనుక ఇక్కడ నిలబడియుంటే, బహుశా ఆమె దాదాపు స్పృహ కోల్పోయి ఉండేది. తన ప్రతిష్ట కార్యక్రమమప్పుడు నా చిన్న బిడ్డ వేసుకున్న బట్టలు సరిగ్గా ఇలాంటివే,

చిన్న షారోన్ రోస్, ఆ బిడ్డ...దేవుడు నా బిడ్డను తీసుకున్న చోట, ఈ బిడ్డ జీవించును గాక;

మీ ఇంటిపేరు ఏమిటి? ['గుడ్ మ్యాన్' అని తల్లి చెప్పుచున్నది.—సంపా.] శ్రీమతి మరియు...మీరు ఈ పట్టణములోని వారేనా? ["చికాగో"] చికాగో. సహోదరుడు మరియు సహోదరి గుడ్ మ్యాన్, దేవుడు మిమ్మును దీవించును గాక.

మీకు తెలుసా, నా చిన్ని షారోను ఇలాగే ఉండేది. చూడటానికి ఆమె ఎలా ఉండేదో ఇక్కడున్నవారేవరికైనా గుర్తున్నదని నేను అనుకోవడంలేదు. వాళ్ళ అమ్మవలెనే ఆమెకు, ఈలాగే గోధుమ రంగులోని చిన్ని కళ్ళు ఉండేవి, నల్లని జుట్టుతో తను నిజంగా ఒక చక్కని చిన్న పాప. దాదాపు కేవలం...

ఈ పాప వయసు ఎంత? ["ఐదు నెలలు" అని ఆ తల్లి చెప్పుచున్నది.—సంపా.] ఐదు నెలలు. దేవుడు తనని పిలిచినప్పుడు తనకు ఎనిమిది నెలలు. అది జరిగిన కొంత సమయము తరువాత, నేను ఆమెను చూశాను. మీకు ఆ కథ తెలియును. ["ఇంటివద్ద మేము దానిని టేపులో కలిగియున్నాము."] ఇంటివద్ద మీరు దానిని టేపులో కలిగియున్నారు.

షారోన్ రోస్ అనేది వాక్యమునుండి వచ్చినది. నేను దానిని, "షారోను పొలములోని రోస్" అన్న దాని నుండి త్రిప్పి వ్రాశాను. మరియు ఆయనకు తన బలిపీఠమువద్ద అట్టి చిన్నవారిలో ఒకరు అవసరమాయెను, కావున ఆయన తనను తీసుకొనెను. చూశారా? మరియు మరలా నేను తనతో కలిసి ఉంటాను. ఇక్కడ భూమి మీద తను జీవించి ఉండే జీవితమును పూర్తి చేయుటకు మీ చిన్ని షారోన్ జీవించునుగాక. మరియు నా షారోను నాతో పాటు ఉంటుందని నాకనిపించినట్లే, ఆమె మీతో పాటు మహిమలో ఉండును గాక.

నీవు ఎలా ఉన్నావు? చూశారా? ఏదైనా కొంచెం స్నేహపూర్వకమైన దాని గురించి మీరు మాట్లాడితే, దీనిని చూడండి! ఈమె కేవలము ఆనందంగా నవ్వుతూ ఉన్నది.

మనం తలలు వంచుదాము.

ప్రియమైన దేవా, షారోను రోస్ అనే ఈ చిన్న సంపదను, నేను ఎత్తుకొనియుండగా, ప్రభువా, నా హృదయమందు నేనేమనుకొనుచున్నానో నీవెరుగుదువు, గనుక నేను దానిని వ్యక్తపరచనవసరము లేదు. ఈ చిన్ని ముత్యాలను మన హృదయములకు అనుగ్రహించునట్టి దేవుడు స్తుతింపబడునుగాక! ఈ గుడ్ మ్యాన్ గృహమును ఆశీర్వదించుము. ఇటువంటి ఒక ముత్యమును వారి గృహములో కలిగియున్నందుకు, వారెప్పటియట్లే ఘనపరచబడెదరు గాక. ప్రభువా, వీరి కుటుంబములో ఈ బిడ్డ ఉండిపోవునుగాక. మరియు రేపన్నది ఉన్నయెడల, రేపటి కొరకు ఒక గౌరవప్రదమైన స్త్రీ గా ఈ బిడ్డను చేయుము.

మరియు ఇప్పుడు, ప్రభువైన దేవా, నీవు చిన్న పిల్లలను మీ చేతులలోకి తీసుకొని మరియు వారిని ఆశీర్వదించి, "చిన్న బిడ్డలను ఆటంకపరచక వారిని నా యొద్దకు రానియ్యుడి." అను మాదిరి ద్వారా, నీవు మాకు ఆజ్ఞాపించిన దానికి విధేయులుగా మరియు నీ పనిని కొనసాగించమని నీ సేవకులకు నీవు

చెప్పిన దాన్నిబట్టి నీ దాసుడనైన నా వద్దకు వీరు తమ బిడ్డను తీసుకునివచ్చారు. మరియు నీ సేవకులైన సహోదరుడు నెవిల్, సహోదరుడు కాప్స్ మరియు నేను ఇచ్చట నిలబడియున్నాము. మరియు ఇప్పుడు, ప్రభువైన దేవా, తన తల్లిదండ్రుల చేతులలో నుండి చిన్న షారోన్ రోస్ గుడ్ మ్యాన్ ను మేము నీకు అప్పగించుచున్నాము, ప్రభువైన యేసుక్రీస్తు నామములో ఒక సేవా జీవితం కొరకు ఆమెను ప్రతిష్టించుచున్నాము. ఆమేన్.

దేవుడు మిమ్మల్ని దీవించును గాక! ["సహోదరుడా బ్రెన్హామ్, మేము ఇంటివద్ద ఇంకా ఐదుగురిని కలిగియున్నాము, ఇద్దరు అమ్మాయిలు మరియు ఇద్దరు అబ్బాయిలు" అని సహోదరి గుడ్ మ్యాన్ చెప్పుచున్నది.—సంపా.] ఈ బిడ్డ కాకుండా ఇంకా ఐదుగురు చిన్నవారా! [అవును] ఎంత మాధుర్యం! సహోదరుడా గుడ్ మ్యాన్ దేవుడు నిన్ను దీవించును గాక. సహోదరి గుడ్ మ్యాన్, దేవుడు నిన్ను దీవించును గాక. మరియు చిన్ని షారోనును దేవుడు దీవించును గాక!

సహోదరుడా నీవెలా ఉన్నావు? ఇప్పుడు మనం చూద్దాము, అ—అ... ఆర్నెట్. [ఆ తండ్రి "ఆర్నెట్" అని చెప్పుచున్నాడు.—సంపా.] ఆర్నెట్. ఆర్నెట్, మంచిది. ["మీ పేరునే—మీ పేరునే పెట్టాము."] అది నిజమా? విలియం, విలియం ఆర్నెటా? ["జేమ్స్ విలియం ఆర్నెట్."] జేమ్స్ విలియం ఆర్నెట్. ఇతడొక మంచి బాలుడు. అతనిలోమరియు నాలో, మీకు తెలుసా, ముందుగానే మాలో కొన్ని విషయాలు ఒకేలాగున్నవి, మీరు చూడండి. మా పేర్లు, ఆపై మా పాపిడలు ఒకేలాగా తీసుకొనియున్నాము. ఇతడొక మంచి బాలుడు, జిమ్మీ. మీరు అతణ్ణి అలాగే పిలుస్తారని నేననుకుంటున్నాను! ["జేమ్స్."] జేమ్స్, అయితే, సరే.

అతణ్ణి నేను ఎత్తుకోగలనా అని ఆలోచిస్తున్నాను? ["అతడు మిమ్మల్ని ఎత్తుకోనిస్తాడు కావచ్చు"] నాకు తెలియదు. ఇదిగో, జిమ్మి, మంచిది, మనము నిజమైన స్నేహితులము. అది నీకు తెలుసు, కదా? మంచిది.

మనము తలలు వంచెదము.

ప్రభువైన దేవా, ఈ చక్కని చిన్న బాలుడితో ఈ గృహమును, అనగా ఈ ఆర్నెట్ గృహమును నీవు ఆశీర్వదించితివి. మరియు అతని తండ్రిని, అతని తల్లిని, అతనికి ప్రియమైన వారందరినీ నీవు ఆశీర్వదించెదవని నేను ప్రార్థిస్తున్నాను. వారు క్రైస్తవులు. అతని తండ్రి ఆ సిగరెట్లతో మరియు వివిధ విషయాలతో అంత గట్టిగా ఎలా పోరాడెనో, వాటినుండి...ఒక దినమున, **"యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు"** ద్వారా అది వచ్చినది. ఎలాగైనా ఆమె అక్కడికి చేరుకుంటుందని, వీడని పట్టుదలతో ఉన్న ఆ స్త్రీ వలె అతడున్నాడు. అతని వ్యాపారము అతణ్ణి ఓడించినా, మరియు ప్రతిది ఓడిపోతున్నట్లు కనిపించినప్పటికినీ, అతడు ఇంకనూ తన డబ్బులోని కొంత భాగమును తీసి, ఇంటర్వ్యూ తర్వాత ఇంటర్వ్యూ కొరకు అతడు ఎంతగానో వేచియుండెను, చివరికి ఒక ఉదయమున అది జరిగినది. అది జరుగునని అతడు నమ్మియుండెను.

ఓ దేవా, నీవు అతనికి ఆశీర్వదించి ఇచ్చిన, వారి కలయికయొక్క ఫలమైయున్న ఈ చిన్న బాబును అతడు తీసుకొని వచ్చుచున్నాడు. యేసుక్రీస్తు నామములో, ఈ చిన్న జేమ్స్ విలియం ఆర్నెట్ ను నేను దీవించుచున్నాను. ఇతనికి దీర్ఘాయుషును ఇవ్వుము. రేపన్నది ఉన్నయెడల, రేపటి కొరకు మీ సువార్తకు

అతణ్ణి అర్హుడిగా చేయుము. మరియు చివరిగా, రాబోవు ఆ రాజ్యములో, మేము కలిసి అక్కడ ఉండెదముగాక. నేను...నీ సేవకులమైన మేము మా చేతులను అతని మీద ఉంచి ఈ సేవా జీవితము కొరకు ఇతణ్ణి యేసుక్రీస్తుకు అప్పచెప్పుకుంటున్నాము. ఆమేన్.

దీవించును గాక సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక. ఇంకా ఇద్దరు ఉన్నారా? వీరంతా ఒక్కటే. మంచిది.

నేను నిన్ను ఎత్తుకొనుటకు బదులు దాదాపు నీవే నన్ను ఎత్తుకోగలవని నేను అనుకొనుచున్నాను. ఇది...["అది——అది ఆల్" అని సోదరుడు ఆర్నెట్ చెప్పుచున్నారు.——సంపా.] ఆల్ఫ్రెడ్, మరియు ఆల్ మరియు మార్తా. ఊరకే సంఘమును చూడనివ్వండి, వారు ఈ పిల్లలను చూడవలెనని నేను కోరుచున్నాను. వారు చిన్న పిల్లలుగా ఉన్నప్పుడు వారు చక్కగా ఉండెదరని నేననుకొనుచున్నాను.

ఇప్పుడు మన చేతులను వారిపై ఉంచెదము.

సర్వశక్తుడైన దేవా, అదే విధంగా, ఇప్పుడే ఇక్కడ ప్రతిష్ఠించబడిన ఈ చిన్న బాబుకు అన్నయ్య మరియు అక్కయైన ఈ చిన్నపిల్లలపై నీ సేవకులమైన మేము మా చేతులను ఉంచుతున్నాము. ఒక——ఒక సేవాజీవితం కొరకు వారి తల్లిదండ్రుల దగ్గర నుండి, యేసుక్రీస్తుయొక్క చేతులలోనికి ప్రతిష్టించుటకై వీరిపై మా చేతులను ఉంచుచున్నాము, యేసుక్రీస్తు నామములో ఆమేన్.

ఆల్ మరియు మార్తా దేవుడు మిమ్మల్ని దీవించును గాక. సహోదరి, మరలా మిమ్మల్ని చూచుట నిజముగా ఆనందంగా ఉంది. ప్రభువు మీకు తోడైయుండును గాక.

ఈ చిన్న బాబు, ఓ, ఇతడు ఒక చక్కని బాలుడు. నేను కూడా అలాగే నా జుట్టును దువ్వుకునేవాడిని. చూశారా? అతని పేరు ఏమిటి? ["టెరెల్ కీత్ వాకర్" అని ఆ తండ్రి, చెప్పుచున్నాడు.——సంపా.] కీ-...["టెరెల్ కీత్ వాకర్."] హెరెల్ కీత్ వాకర్. ఎంత చక్కని బాబు!

నాకు అస్సలు తెలియదు, నేను ఆలోచిస్తున్నాను! చూడండి. అతడు ఏదో చేయునన్నట్లుగా నా వైపు చూస్తున్నాడు. నేనతణ్ణి ఎత్తుకోగలనా అని ఆశ్చర్యపోవుచున్నాను? [ఆ బాబు మాట్లాడుచున్నాడు.——సంపా.] కీత్, అది నిజమేనా? ఓ, నిశ్చయముగా ఇతడొక చక్కని బాలుడు. ఇతడొక ప్రియమైన చిన్నబాబు కాదా? హెరెల్. [ఆ తల్లి, "టెరెల్" అని చెప్పుచున్నది] హెరెల్, టెరెల్ కీత్ వాకర్.

సర్వశక్తుడవైన దేవా, తల్లిదండ్రుల చేతుల నుండి, యేసుక్రీస్తు యొక్క చేతులలోనికి, ఈ చిన్న టెరెల్ కీత్ వాకర్ ను సర్వశక్తుడైన దేవునికి ప్రతిష్టించుచు, మేము అతనిపై మా చేతులను ఉంచుతున్నాము. ఈ బిడ్డ దేవుని బోధనలో పెంచబడవలెనని ఆ తల్లిదండ్రులు ఎంతగానో ఆశించినలాగును, రేపన్నది ఉన్నయెడల ఈ ప్రతిష్ఠకు తగిన ఒక సేవకునిగా అతణ్ణి చేయుము, ఎందుకనగా నీ సేవకులమైన మేము ఈ బిడ్డపై మా చేతులను ఉంచి మరియు ప్రభువైన యేసుక్రీస్తుకు ఇతణ్ణి సమర్పించుచున్నాము. ఆమేన్.

సహోదరుడా వాకర్, నీకు దీవెనలు. ఈమె సహోదరి వాకరేనా? ["అవునయ్యా" అని సహోదరి వాకర్ చెప్పుచున్నది.—సంపా.] అది నిజంగా బాగున్నది. మీరు చక్కని బాబుని కలిగియున్నారు, మరియు దేవుడు మిమ్మును దీవించును గాక.

[సహోదరుడు గ్రాంబీ, సహోదరుడు బ్రెన్హామ్ తో మాట్లాడుచున్నాడు.—సంపా.] సరేనయ్యా. [సహోదరుడు గ్రాంబీ మరలా మాట్లాడుచున్నాడు.] అవును. ["మరియు ఆమె పుట్టినప్పుడు ఆమె కొరకు ప్రార్థించారు. తన దవడలో ఒక కణితి కలిగి ఆమె పుట్టినది. మరియు మీరు ఆమె కొరకు ప్రార్థించగా, అది వెంటనే తొలగిపోయినది."] ఈ చిన్న పాప, సహోదరుడు గ్రిమ్ స్లీ మన... ["గ్రాంబీ" అని ఆ సహోదరుడు చెప్పుచున్నాడు.] గ్రాంబీ. నేను—నేను పొరపడ్డాను. నేను ఒక సహోదరుడు గ్రిమ్ స్లీ ని కలిగియున్నాను, నేను ఆలోచిస్తూ ఉంటాను...సహోదరుడు గ్రాంబీ ఈ చిన్నపాపను తీసుకువచ్చును. మరియు ఆమె పుట్టినప్పుడు, తన ముఖములో ఒక పెద్ద కణితి ఆమె కలిగియున్నది, మరియు నేను తన కొరకు ప్రార్థించగా, ఆ కణితి తొలగిపోయినది. మరియు ఇప్పుడు వారు ప్రార్థించమని కోరుచున్నారు, ఎందుకంటే...తన తల్లిదండ్రులు క్రైస్తవులా? ["క్రైస్తవులు కాదు."] వారు క్రైస్తవులు కారు. మరియు ఒక దురాత్మ ఆ బిడ్డను స్వాధీనపరచుకుంటుందని వారు భయపడుచున్నారు, మరియు అది తొలగిపోవలెనని వారు కోరుచున్నారు.

మనము ప్రార్థించెదము.

ప్రభువైన యేసూ, ఈ చిన్న పాప బలిపీఠముపై ఆనుకొనియుండగా...తన నోటిలోని కణితి గడ్డను తొలగించుటకు నీవు కృప చూపించావు. ఇప్పుడు ఒక దురాత్మ ఈ పాప ప్రాణమును తీసుకొనుటకు ప్రయత్నించుచున్నది. నీవు ఈ పాపను ఉపయోగించుకొనుటకు ప్రణాళికను కలిగియున్నావనుటలో ఎటువంటి సందేహము లేదు, అయితే అపవాది మాత్రం ఆ ప్రణాళికను పాడుచేయుటకు ప్రయత్నిస్తున్నాడు. కాబట్టి, దేవుని మహిమార్థమై, ఈ పాపను ప్రభువైన క్రీస్తుకు అప్పజెప్పుచుండగా, వాడి చేతులను తీసివేసి మరియు స్వయంగా వాడు ఈ పాప నుండి తొలగిపోవాలని యేసుక్రీస్తు నామమున మేము అపవాదిని గద్దించుచున్నాము. ఆమేన్.

సహోదరుడా గ్రాంబీ, నీవు నమ్ముము. విశ్వాసముంచటానికి ఈ పాప చాలా చిన్నది, కానీ అది జరుగును.

32 నేను ఆయనను ప్రేమించుచున్నాను, మీరు ప్రేమించుట లేదా? [సంఘము "ఆమేన్" అని చెప్పుచున్నది.—సంపా.] ఆయన అద్భుతకరుడు.

ఇప్పుడు, ప్రతీఒక్కరూ, ఈ రాత్రి నేను ఎనిమిదిన్నరకే ముగించుదునని నేను వాగ్దానము చేసియున్నాను, కావున ఇంకా అరగంట మాత్రమే నాకున్నది. దాని గూర్చి ఇప్పుడు నాకేమియూ తెలియదు. బహుశా నేను దానికంటే కొంచెం ఆలస్యం చేయవచ్చును. కానీ ఇప్పుడైతే మనము...

33 ఈ ఉదయమున ఇక్కడ సహోదరుడు డాచ్ ను చూస్తున్నందుకు నాకు ఆనందంగా ఉంది. మరియు ఆ వేరొక వ్యక్తి ఎచ్చటికి వెళ్ళియున్నాడో నాకు తెలియదు; అయితే ఈ ఉదయము, ఇతనిలాగే ఎవరైనా అసలు ఉన్నారంటే,

అక్కడ ఆ వెనుక కూర్చుని ఉన్న ఒక వ్యక్తి ఉన్నాడు, అతడు సరిగ్గా ఈయన లాగానే ఉండియున్నాడు. "వీరిలో సహోదరుడు డాచ్ ఎవరు?" అని నేనన్నాను. నేను ముందు, వెనుక చూసి, మరియు ఎవరన్నది చెప్పబోయాను; అయితే ఆ వర్తమానములో నేనెంతగానో నిమగ్నమైపోయాను. సహోదరుడా డాచ్, నీకు తెలుసా, నీవు ఎప్పటిలాగానే కనిపించుచున్నావు. అతడిని ఈ స్థితిలో చూస్తున్నందుకు నాకెంతో సంతోషంగా ఉంది.

34 ఈ మధ్యనే, అతనికేదో జరిగినదని, మరలా అతని కొరకు ప్రార్థించమని, టూసాన్ నుండి ఒక ట్రంకాల్ వచ్చినది. సహోదరుడు డాచ్ కు తొంభై లేదా తొంభై ఒక్క సంవత్సరాలు అని నేననుకుంటున్నాను. తొంభై లేదా తొంభై ఒకటి సంవత్సరాలు అని నేను నమ్ముచున్నాను. మరప్పుడు మీ శరీరము క్షీణించిపోతుంది. అయితే, "నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు, కానీ వాటన్నిటి నుండి యెహోవా వానిని విడిపించును." మరియు ఒక సమయమున, తన శరీరము ఇక ఎంతమాత్రము పట్టు నిలుపలేని స్థితికి వచ్చినప్పుడు, అతడు ఒక హస్తమును పట్టుకొనియున్నాడని నేనెరుగుదును. ఒక మట్టిముద్ద అయినప్పటికినీ, అంత్యదినములలో దానిని లేపుతానని దేవుడు వాగ్దానము చేసియున్నాడు. అందుకు నేనెంతో కృతజ్ఞుడనైయున్నాను.

35 యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము తీసుకోవడానికి ఆ సహోదరుడు డాచ్ ఇక్కడ కొలనులోనికి వచ్చినది నాకు జ్ఞాపకమున్నది, మరియు బాప్తిస్మము పొందటానికి అతనికి కనీసం బట్టలు కూడా లేకుండెను, కాని ఎలాగైనా సరే వెళ్ళగోరెను మరియు దేవుడు అతనిపట్ల దయ కలిగియుండెను. ఒక్కసారి ఆలోచించండి, దేవుడతనికి వాగ్దానము చేసిన కాలమును అతడు దాటి ఇరువది ఏండ్లు అవుతున్నది. చూశారా? అది కృప కాక మరి ఏమిటి?

మరియు ఒకరోజు పూర్తిగా గుండె సరిగా పనిచేయని స్థితిలోయుండి, చూడండి, దానికి పైగా గుండెపోటుతో పడియున్నాడు. అప్పటికప్పుడు దేవుడు ఆ మనిషిని బాగుచేసి మరియు అతణ్ణి అక్కడినుండి లేవనెత్తనియెడల ఏమిటి? మరియు ఆ తర్వాత తన వైద్యుడే చనిపోయాడని నేను నమ్ముచున్నాను. అది నిజమేనా? నేను___అవును, అతడికి వైద్యం చేయుచున్న యూదుడైన ఆ వైద్యుడు, ఆ గదిలో నిలుచుని మరియు అతని గురించి నాతో మాట్లాడినాడు. అతడు కూడా వెళ్ళిపోయాడు. చూశారా?

ఓహ్, నీ ప్రేమ ఎంత లోతైనదో ప్రభువా! నీ ప్రేమ ఎంతో గొప్పది!

36 ఇప్పుడిక్కడ కొన్ని చేతిరుమాళ్ళు ఉన్నాయి, మరికొద్ది క్షణాల్లో వాటికి మనము ప్రార్థన చేయుదుము. అయితే నేను విశ్వాసం గురించి కొంతసేపు మాట్లాడబోవుచున్నాను, మరియు పిదప దేవుడు ఎలా నడిపించునో, అక్కడి నుండి మనము ఏమి చేయాలో చూద్దాము. మంచిది, మనము దానిని ఆయనకే వదిలేద్దాము, అదే ఉత్తమమైన విధానము. ఓ, పరలోకపు స్థలములయందు కలిసి కూర్చొనియుండుట!

37 అక్కడున్న బ్లూ బోర్ నుండి నేను బయటకు వచ్చిన తర్వాత ఈ రోజు నా స్నేహితులలో కొంతమందితో నేను మాట్లాడాను. మరియు "ప్రార్థనా కూటమునకు మీరు ఉండబోవుచున్నారా?" అని నేను అడిగాను.

38 “అవును” అని వారన్నారు.

39 “మీరు బహుశా పన్నెండు లేదా ఒంటిగంట వరకు వాహనం నడుపుకుంటూ వెళ్ళవలసి ఉంటుంది” అని నేనన్నాను. వారు తెల్లవారున ఆరు గంటల ప్రాంతములో ఇంటికి చేరుకుంటారని అనుకుంటున్నారు, చాలా దూరం ప్రయాణించవలసి ఉంటుంది. గుర్తుంచుకోండి, వారు కూడా మానవమాత్రులే, మరియు నాలాగే వారు కూడా అలసిపోతారు. టెన్నెసీ లోపలికి మరియు ఆ చుట్టుప్రక్కల ప్రాంతములకు వారు వెళ్ళుచున్నారు. దేవుడు వారిని దీవించును గాక.

40 నేను చెప్పటానికి అనేక సంగతులు కలవు; అయితే అందుకు సమయమంతటిని నేను తీసుకుంటాను. కానీ నేను——నేను తరుచుగా మిమ్మల్ని చూడలేను. మరియు నాకు——నాకు, ఏదోవిధంగా మీతో మాట్లాడటం నాకు ఇష్టం. అయితే నేను మీ గురించి తలంచుచున్నదంతయూ ఇక్కడ చెప్పలేనియెడల,...చూశారా?

నేను ఆ సహోదరులతో చెప్పగోరుచున్నాను. వారిలో కొందరు వారి సంఘములను పంపివేశారు.

41 ఇక్కడ ఈ ఉదయము సహోదరుడు జాక్సన్, ఎవరో ఒక సహోదరుడు మాట్లాడిన అన్యభాషకు చక్కని అనువాదం ఇచ్చాడు, మరియు అది దేవుడేనని నిర్ధారించబడెను లేదా ఋజువుచేయబడెను. మీరు గమనించారా, అది తప్పు కాదని ఆయన అస్సలు చెప్పలేదు, అది ఆలాగు కాదని ఆయనెన్నడూ చెప్పలేదు; ఆయన కేవలం వినమని హెచ్చరిక చేశాడు. చూశారా? చూశారా? కాబట్టి సహోదరుడు జూనియర్ తన సంఘమును పంపివేసి మరియు ఈ రోజు ఉదయం ఇక్కడున్నాడు.

ఇక సెల్లర్స్ బర్గ్ వద్దనున్న ఇతర సంఘముల వారును...ఆ ప్రకారమే చేశారని నాకు అర్థమైనది.

42 మరియు——మరియు సహోదరుడు రడ్డేల్, ఈ ఉదయము ఇక్కడ ఉన్నాడు. వారు ఈ రాత్రి ఇక్కడ ఉన్నారో లేరో నాకు తెలియదు. మంచిది, మరలా ఈ రాత్రి ఇచ్చుటున్నాడు! మంచిది, సహోదరుడా రడ్డేల్, దేవుడు నిన్ను దీవించును గాక, మరియు మీరు...

నేను ఏమనుకొనుచున్నానో, దానినసలు వ్యక్తపరచలేను. కానీ బహుశా... మంచిది, మనము అద్దరికి వెళ్ళినప్పుడు, ఒక్కొక్క విషయమునకు పదివేల సంవత్సరాల చొప్పున మీతో కూర్చొనియుండాలని కోరుచున్నాను, మీరు చూడండి. అప్పుడు, చూడండి, మనము వాటన్నింటినీ మాట్లాడుకుంటాము.

43 మరియు పైరు పరిపక్వతకు వచ్చియుండి, పనివారు కొద్దిమంది ఉన్నప్పుడే, మనము నేరుగా దానిలోనికి త్రవ్వుదాము, బహుశా, అక్కడ ఒక పాపి కూర్చొని ఉండవచ్చునేమో. బహుశా ఈ రాత్రి వారి పూర్తి నడవడికను మార్చుకొనే వారెవరైనా ఉండవచ్చునేమో.

మరియు ఒకవేళ, ఈ ఉదయము ఆ సమయము కానియెడల, ఆ గ్రంథములు ఈ రాత్రి మూసివేయబడవచ్చును. గుర్తుంచుకోండి, ఆ పేర్లు విమోచించబడిన పిమ్మట ఇక అంతకుమించి ఒక్కరు కూడా లోపలికి రారు.

ముందుగా, ఇప్పుడు, నేను ఈ లేఖనమును చదవడానికి ముందు, అందరూ జాగ్రత్తగా వినండి.

44 ప్రపంచము ఉనికిలోనికి రాకముందే, విమోచించబడువారు ఎవరో, వారందరి పేర్లను దేవుడు గొర్రెపిల్ల జీవగ్రంథములో పెట్టెను. ఇది ఎంతమందికి తెలుసు? ఇది లేఖనానుసారమైయున్నది. [టేపు ఖాళీగా ఉంది.—సంపా.] మరియు ఈ చివరి దినములలో క్రీస్తు విరోధి, సరిగ్గా యూదావలెనే అసలైన విషయమునకు, అసలైన సంఘమునకు, సాధ్యమైతే ఏర్పరచబడిన వారిని సైతం మోసపరచునంత దగ్గరగా ఉండబోతాడు. అది నిజమేనా? అయితే దేవుడు తనను పంపించకుండా ఏ మనుష్యుడును యేసునొద్దకు రాలేడు, మరియు దేవుడు ఆయనకు అనుగ్రహించిన ప్రతిఒక్కరు ఆయన వద్దకువచ్చెదరు. మరియు ఆయన ఆ పుస్తకమును తీసుకున్నప్పుడు, ఆ చివరి పేరు...

45 లూథరు కాలములో ఉన్నవారిని చూడండి, వారిని ఆయన బయటకు లాగెను. వెస్లీ కాలములో వారిని, ఆయన వారిని బయటకు లాగెను. వివిధ కాలములలో, మరియు పెంతెకోస్తు కాలములో, ఆయన వారిని బయటకు లాగుతాడు. వారిచ్చటనున్నారు, వారితో పాటు తీర్పుతీర్చబడరు. వారు ఎత్తబడుచున్నారు. మరియు పిదప జగత్తు పునాది వేయబడకముందే వధించబడిన ఆ గొర్రెపిల్ల జీవగ్రంథములో ఉంచబడిన ఆ చివరి పేరు బయటకు వచ్చినప్పుడు; ఆ చివరిపేరు విమోచించబడినప్పుడు, ఆయన పని ముగియును. తాను విమోచించిన దానిపై తన హక్కును పొందడానికి ఆయన ముందుకు వచ్చును. అది మన గుండె పగులునట్లుచేస్తుంది. అయితే అది ఇలాగే ఒక వెయ్యి సంవత్సరాలకు పైగా కొనసాగినా గానీ, ఒక్కరు కూడా విమోచించబడరు.

మరియు జగత్తుపునాది వేయబడకముందే గొర్రెపిల్ల జీవగ్రంథములో వారు ఉంచబడితే తప్ప ఎవ్వరూ కూడా విమోచించబడలేరు. ఎవరు వారు? నాకు తెలియదు. ఎవరికినీ తెలియదు, చూడండి, దేవుడికి మాత్రమే తెలియును. మనలో ప్రతీఒక్కరి పేర్లు ఆ గ్రంథములో ఉన్నవని నేను నమ్ముచున్నాను. నా పేరు అందులో ఉన్నట్లయితే, నిశ్చయంగా నేను అక్కడ ఉండెదను; అది అందులో లేనియెడల, నేనక్కడ ఉండను. అంతే. చూడండి, కేవలం, అది కేవలం దేవునిపై ఆధారపడియున్నది. "కాగా పొందగోరు వానివలననైనను, ప్రయాసపడువాని వలననైనను కాదుగాని, కరుణించు దేవుని వలననే అగును." చూశారా?

46 ఇప్పుడు, పూర్ణగౌరవముతో మరియు యదార్థతతో మనమిప్పుడు వాక్యమును సమీపించెదము. మనము చేయవలసింది అదే అని నేను అనుకొనుచున్నాను, చూడండి. ఈ వ్యర్థమైన వాటన్నిటినీ మనము ఆపివేద్దాము! గౌరవంతో, యదార్థంగా ఉందాము!

ఆ బిల్లీ గ్రహం కూటమును టెలివిజన్ లో వారు కలిగియున్నప్పుడు; కొన్నిసార్లు ఆ ఒప్పుకోళ్ళను నేను గమనించాను...బిల్లీ గ్రహం కు వ్యతిరేకంగా చెప్పాలని కాదు. అయితే కాలిఫోర్నియాలో, ఒక రోజు రాత్రి ఆ వ్యక్తి ఒక అద్భుతమైన వర్తమానమును ప్రసంగించాడు; ఇక్కడ కొద్దికాలం క్రితం, "ఆయన నిన్ను త్రాసులో తూచగా నీవు తక్కువగా కనబడితివి," అని, దానియేలుపై, నేను ప్రసంగించిన దానినే అతడు ప్రసంగించాడు. దానిని ఎందరు చూశారు? మీలో చాలామంది చూశారని నేను అనుకుంటున్నాను.

47 చూడండి, చీకుడు బిళ్ళలు నములుతూ, నవ్వుకుంటూ, ఒకరిపై ఒకరు ఛలోక్తులు విసురుకుంటూ, ఆ హాలులో నుండి ప్రజలు రావడం మీరు గమనించారా? చావు బ్రతుకుల మధ్య నడవటం అంటే అది కాదు. పాపము విషయమై పశ్చాత్తాపపడటం మరియు బాధపడటం అంటే అది కాదు. చూశారా? అది సరిగ్గా "తీర్మానం చేసుకొనుట" గూర్చి బిలీ చెప్పినట్లే ఉన్నది. మరియు స్పందన లేని, చమర్చని కన్నులతో చేసిన ఒక తీర్మానము, అది ఏమీ కాదు, అది అసలు విషయమే కాదు. మీరు పాపము విషయమై పశ్చాత్తాపపడి, మరియు దానినుండి మరలిపోవలసియున్నది.

మరియు స్వయంగా బిలీ ఇట్లు చెప్పెను, "ముప్పై వేలమందిలో, సంవత్సరం తిరిగేసరికి ముప్పైమందిని కూడా మీరు కనుగొనలేరు, అని ఋజువగుచున్నది." గడిచిన దినమున ఆయన ఇంకా ఇట్లు చెప్పాడు. "న్యూయార్క్ సంగతేమిటి? అక్కడ నేనా పెద్ద కూటమును జరిపాను, కాని ఏమి జరిగింది? పాపము ఎప్పటికంటెను నీచంగా మారిపోయింది."

48 మరియు అది ఇంకనూ అధ్వాన్నమైపోతూనే ఉంటుంది. ఏదియును లేదు...జాతీయ పశ్చాత్తాపమనేది లేదు. దేశము పాడైపోయినది. అది ఇదివరకే కానియెడల, త్వరలో దాని పనైపోతుంది. ఇప్పుడు కేవలం వ్యక్తిగతముగా; యౌవనస్థులైన మీరు దానిని గుర్తుపెట్టుకొనండి. సహోదరుడు బ్రెన్హామ్ ఎంతవరకో...నేను చెప్పినది తప్పో ఒప్పో చూడండి. లేకపోతే సహోదరుడు బ్రెన్హామే కాదు. ఏదో ఒకనాడు అగ్ని ఆకాశమును అంటుకొని, అది భూమి మీద పడి, మరియు ఈ భూమి తీవ్రమైన వేడిచేత దహించబడునంతగా, పాపము అంతకంతకు నీచాతి నీచంగా తయారగుచున్నది. కాని అప్పుడు, విమోచించబడినవారు ఇక్కడ ఉండరు, వారు వెళ్ళిపోయియుందురు.

49 ఇప్పుడు మార్కు సువార్త 11వ అధ్యాయము, మొదటి యోహాను 4:4 మరియు మత్తయి సువార్త 28:20 నుండి నేను చదువగోరుచున్నాను.

50 ఇప్పుడు మొదటిగా మార్కు సువార్త 11వ అధ్యాయములో 12వ వచనము నుండి 24వ వచనము వరకు నేను చదువగోరుచున్నాను.

ఇప్పుడు మనము చదువుచుండగా చాలా జాగ్రత్తగా ఆలకించండి. మరియు ఇప్పుడు ఇది ఒక చిన్న సాక్ష్యమునకు ఆధారంగాను మరియు ప్రోత్సాహకరమైన కొన్ని మాటలుగానూ ఉండబోవుచున్నది, పిదప ప్రభువు మనలను ఏమి చేయమంటాడో చూద్దాము. మనము చదువుచుండగా, ఇప్పుడు ప్రతీఒక్కరూ కూర్చునియుండి మరియు ప్రార్థనాపూర్వకంగా ఉండండి.

51 మార్కు సువార్త 11:12

*మరునాడు వారు...బేతనియ నుండి వెళ్ళుచుండగా ఆయన ఆకలిగొని, ఆకులు గల ఒక అంజూరపు చెట్టును దూరము నుండి చూచి, దాని మీద ఏమైననూ దొరుకునేమో అని వచ్చెను. దానియొద్దకు వచ్చి చూడగా, ఆకులు తప్ప మరేమియూ కనపడలేదు; ఏలయనగా అది అంజూరపు పండ్ల కాలం కాదు. అందుకాయన——ఇకమీదట ఎన్నటికిని నీ పండ్లు ఎవరును తినకుందురు గాక అని చెప్పెను; ఇది ఆయన శిష్యులు వినిరి.*

*వారు యెరూషలేమునకు వచ్చినప్పుడు ఆయన దేవాలయములో ప్రవేశించి, దేవాలయములో క్రయ విక్రయములు చేయువారిని వెళ్లగొట్ట నారంభించి, రూకలు మార్చు వారి బల్లలను, గువ్వలమ్మువారి పీటలను పడద్రోసి దేవాలయము గుండా ఏ పాత్రయైనను ఎవరిని తేనీయకుండెను.*

*మరియు ఆయన బోధించుచూ నా మందిరము సమస్తమైన అన్యజనులకు ప్రార్థనమందిరమనబడును అని...వ్రాయబడలేదా? అయితే మీరు దానిని దొంగల గుహగా చేసితిరనెను.*

*శాస్త్రులును ప్రధానయాజకులును ఆ మాట విని, జన సమూహమంతయు ఆయన బోధకు బహుగా ఆశ్చర్యపడుట చూచి, ఆయనకు భయపడి, ఆయన నేలాగు సంహరించుదమా అని సమయము చూచుచుండిరి.*

*సాయంకాలమైనప్పుడు ఆయన పట్టణములోనుండి బయలుదేరెను.*

*మరియు ప్రొద్దున వారు మార్గమున పోవుచుండగా,* (ఇప్పుడది మరొక దినమైయున్నది.) *ఆ అంజూరపు చెట్టు వేళ్ళు మొదలుకొని యెండియుండుట చూచిరి.*

"ఎవరును తినకుందురు గాక" అని దానితో చెప్పిన తర్వాత ఇరువది నాలుగు గంటలలోపు ఆ అద్భుతము జరిగియుండెను. అప్పటికప్పుడు ఏమియూ జరిగినట్టు కనిపించలేదు కాని మరుసటి దినమునకు అది ఎండిపోయెను.

*అప్పుడు పేతురు ఆ సంగతి జ్ఞాపకమునకు తెచ్చుకొని బోధకుడా, ఇదిగో నీవు శపించిన అంజూరపు చెట్టు ఎండిపోయెనని ఆయనతో చెప్పెను. అందుకు యేసు వారితో ఇట్లనెను– మీరు దేవునియందు విశ్వాసముంచుడి.*

*ఎవడైనను ఈ కొండను చూచి– నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మినయెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.*

*అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి; అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను.*

*మీకు ఒకని మీద విరోధమేమైనను కలిగియున్నయెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి. అప్పుడు పరలోకమందున్న మీ తండ్రియు మీ పాపములు క్షమించును.*

*అయితే మీరు క్షమించనియెడల, అప్పుడు పరలోకమందున్న మీ తండ్రియు మీ పాపములు క్షమించడు.* (అది షరతులపై ఉండియున్నది.)

52 ఇప్పుడు నేను మొదటి యోహాను 4:4 నుండి చదువగోరుచున్నాను.

*చిన్నపిల్లలారా, మీరు దేవుని సంబంధులు; (జాగ్రత్తగా వినండి)... మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటే గొప్పవాడు గనుక... మీరు వారిని జయించియున్నారు.*

53 ఇప్పుడు మరలా నన్ను దీనిని చదువనివ్వండి.

*చిన్నపిల్లలారా, మీరు దేవుని సంబంధులు, మరియు మీరు వారిని జయించియున్నారు; (క్రీస్తు విరోధి గురించి మాట్లాడుచున్నాడు), ఎందుకనగా మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటే గొప్పవాడు.*

రెండు సర్వనామములు, చూడండి, "వాడు", వ్యక్తిగత సర్వనామము; లోకములో ఉన్న"వాడు" మరియు మీలోనున్న"వాడు" "మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటే గొప్పవాడు."

54 ఇప్పుడు, మత్తయి సువార్త 28వ అధ్యాయము మరియు 20వ వచనము.

*నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటన్నింటిని గైకొనవలెనని వారికి బోధించుడి...ఇదిగో, నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను.*

55 ఇప్పుడు ఈ రాత్రి దానినుండి ఒక పాఠ్యాంశమునకై, మీలో ఉన్నవాడు అనుదానిని పాఠ్యాంశముగా నేను తీసుకొనగోరుచున్నాను. మరియు ఒక ప్రార్థనా కూటము కొరకు దీనిపై నేను విశ్వాసమును కట్టగోరుచున్నాను. మరియు వీలైనంత త్వరగా...

56 ఇప్పుడు, నేను మీతో చెప్పినట్లుగానే, జరిగిన సంఘటనలను నేను మీ ముందు ఉంచగోరుచున్నాను. మరియు సాధారణంగా ఆ సంఘటనలు చెప్పుట కొరకు ఇక్కడ సంఘమునకు వచ్చేవరకు నేను వేచియుంటాను. మరియు ఇతరులు దానిని వినగోరినయెడల వారు టేపుల నుండి వాటిని వినవచ్చును. అయితే నేను ఇక్కడకు వచ్చేవరకు నేను వేచియుంటాను.

మరియు నేనిప్పుడు మీకు చెప్పబోవు ఈ సంఘటనకైతే, ఈ క్రైస్తవ సహోదరులలో, దానికి సాక్షులుగానున్న చాలా మంది పురుషులు ఇక్కడ ఉన్నారు. అందులో ఇక్కడున్న సహోదరుడు బాన్క్స్ ఉడ్ ఒకడైయున్నాడు. ఇక్కడున్నవారిలో మరొకరు సహోదరుడు డేవిడ్ ఉడ్. ఇక్కడున్నవారిలో మరొకరు సహోదరుడు ఇవాన్స్ మరియు అతని కుమారుడు రోనాల్డ్ అయియున్నాడు. ఇక్కడున్న వారిలో మరొకరు ఘనుడైన మన డీకెన్ సహోదరుడు వీలర్. మరియు మరొక వ్యక్తి ఉన్నాడు. అతడు సహోదరుడు మన్. న్యూ ఆల్బనివాడైన సహోదరుడు మన్ ఇక్కడ ఉన్నాడా? అతడొక మెథడిస్ట్ బోధకుడు, ఈ మధ్యనే నేను ఆయనకు యేసుక్రీస్తు నామములో బాప్తీస్మము ఇచ్చియున్నాను, ఇది జరిగినప్పుడు అతను కూడా అచ్చట ఉండియున్నాడు.

57 కొంతకాలంగా, దాదాపు కొన్ని సంవత్సరముల నుండి నా హృదయములో ఎంతో భారముగా ఉన్నది. నేనేదో తప్పుచేసినట్లు అనిపించేటట్లుగా అది ఉండియున్నది. మరియు ఆ తప్పు ఏమిటని చూచుటకు నా జీవితమును పదే పదే పరిశీలించుకున్నాను. "ప్రభువా, నేను ఏదైనా తప్పు చేసినయెడల అప్పుడు కేవలం ఆ తప్పు ఏమిటో నీవు దానిని నాకు బయలుపరచుము, మరియు నేను వెళ్ళి దానిని సరిచేసుకుంటాను." అని నేను చెప్పేవాణ్ణి. కానీ

నాకు ఏమియూ బయలుపరచబడేది కాదు. “నేను ఎవరినైనా బాధ పెట్టానా? నేను దేనినైనా పూర్తి చేయకుండా విడిచిపెట్టానా? నేను...నేను చాలినంతగా చదువుచున్నానా? నేను చాలినంతగా ప్రార్థించుచున్నానా?” అని నేను అనుకునేవాణ్ణి. నేను చదివి మరియు ప్రార్థించేవాణ్ణి. మరియు——మరియు, “దానిని నాకు బయలుపరుచుము. నేను ఎవరినైనా ఎక్కడైనా బాధపెట్టానా? నేను అలాగు చేసినట్లయితే, నేను దానిని సరిచేసుకుంటాను. కేవలం నాకు చూపించుము; ఈ భారము నాకు వద్దు,” అని నేను అనేవాణ్ణి. మరియు గత ఐదు సంవత్సరాలుగా నేను రంగం మీదనుంచి వచ్చినప్పటినుండీ నా హృదయములో అది భారముగానే ఉన్నది.

58 నేను కొండలకు వెళ్ళాను. నేను సముద్రతీరాలకు వెళ్ళాను. నేను ప్రతిచోటకు వెళ్ళాను మరియు ప్రార్థన చేస్తూ, ప్రార్థన చేస్తూ, మరియు ప్రార్థన చేస్తూనే ఉన్నాను, మరి అయినాగాని అది విడిచిపెట్టలేదు. మరియు నేను ఏమైనా చేశానా అని అన్నిటి గురించి నేను ఆలోచించాను. కాని, ఇంకా ఆ భారము విడిచిపెట్టుటలేదు; నేనేదో దాసత్వములో ఉన్నట్లుగా, ఉండియున్నాను.

మరియు చూడండి, ఈ ఉదయమున సరిగ్గా ఈ వర్తమానము వచ్చే సమయానికి ఇది తీసివేయబడటం ఎంతో ఆశ్చర్యంగా ఉన్నది. ఇప్పుడు దీని కొరకు బిగబట్టి ఉంచినది దేవుడేనా? నాకు తెలియదు. చూడండి, నేను...ఈ సంగతులన్నియూ నా మనసులో ఉండియున్నవి. మీరటువంటి వాటిని ఎదుర్కొన్నప్పుడు ఒక మనుష్యుని హృదయంలో ఏమి ఉంటుందో మీరు ఊహించగలరు, చూడండి, జరుగుతున్నవాటి గూర్చి ఆలోచిస్తూ, కొందరు తప్పుడు కోణంలో చూస్తారని మరియు కొందరు ఈ వైపునకు మరికొందరు ఆ వైపునకు వెళతారని తెలిసికూడా, ప్రజలకు దానిని చెప్పాలని ఎరిగియుండటమనేది ఎలా ఉంటుందో మీకు తెలుసుగదా. కొందరు నమ్ముతారు, మరియు కొందరు నమ్మరు. మరి అయిననూ, మీరు దానిని భరించవలసియున్నది.

59 బాధ కలిగించకుండా దానిని మీరెట్లు చెప్పగలరు? ప్రభావము పడకుండా దానిని మీరెట్లు చెప్పగలరు? మీరు వారిని ఎత్తిచూపడం లేదు గాని వారిని ప్రేమిస్తున్నారని ప్రజలకు తెలియజేయునట్లు దానిని మీరెట్లు చెప్పగలరు? మీరు ఖండితంగా మరియు స్థిరముగా ఉండి, మరి అయిననూ ఎట్లు ప్రేమించగలరు? మరియు, ఓ, దానిని నీవెట్లు వ్యక్తపరచబోవుచున్నావు? మరియు నేను దానిని వ్యక్తపరచనియెడల నాకు శ్రమ! చూశారా? మరియు సరిగ్గా ఇప్పుడు జరుగుతున్నది అదే. చూశారా? అది మిమ్మల్ని ఉద్రిక్తతలోను మరియు బాధలోను ఉంచుననుటలో ఎటువంటి ఆశ్చర్యం లేదు.

60 ప్రతి సంవత్సరము కొలరాడోలో నాతోపాటు వేటాడుటకు వచ్చునటువంటి ఒక సహోదరుల గుంపును కలుసుకొనుటకు నేను ఆరిజోనా నుండి వచ్చియున్నాను.

ఇప్పుడు, “నీవు ఎందుకొరకు వేటకు వెళ్ళుచున్నావు? కారణమేమిటి?” అని కొంతమంది ప్రజలు ఆశ్చర్యపోవుచున్నారు.

చూడండి, ఇక్కడ మీరు నింపబడుచున్నారు, నేను ఖాళీ అగుచున్నాను; నేనిక్కడ ఖాళీ అవ్వడం కొరకు, అక్కడ నేను నింపబడతాను. చూశారా? నేను కేవలం వేటాడుట కొరకు వెళ్ళడంలేదు. అంతెందుకు, నేను కొన్ని వందల జంతువులను దాటి పోవుదుననియు మరియు కనీసం వాటిని నేను తాకననియు ఇక్కడ నాతో వేటకు వచ్చేవారెవరికైనా తెలియును. నేనట్లు చేయను.

61 ఇప్పుడు కొంతకాలంక్రితం ఇక్కడ, "బిల్లీ, నీవు వేటకు వెళ్ళినప్పుడు నాకు ఒక ఆవును, నాకు ఒక ఆంబోతును తెచ్చిపెట్టుము, నాకు ఒక కణుజును తెచ్చిపెట్టుము నాకు దీన్ని లేదా దాన్ని, దేనినైనా తెచ్చిపెట్టుము" అని వారు చెప్పినప్పుడు, నేను ఆ క్రైస్తవ వ్యాపారవేత్తల కొరకు వేటాడనారంభించాను. నేను వెళ్ళి అడవి మొత్తం గాలించి వేటాడేవాణ్ణి. ప్రభువు నాకు సహాయం చేయుటవలన నేను వెదకి మరియు జంతువులను కనుగొని మరియు సరిగ్గా కాల్చి వాటిని చంపేవాణ్ణి. మరియు——మరియు వారు మాత్రం ఊరకే కూర్చుని వారి వ్యాపారం గురించి మాట్లాడుకునేవారు.

62 పిదప మరెన్నడూ ఆ విధంగా చేయవద్దని ప్రభువు నాతో చెప్పియున్నాడు. మరియు దాని విషయమై నేను——నేను బాధపడ్డాను, కావున ఇక మీదట నేనాలాగు చేయనని ఆయనకు వాగ్దానము చేశాను. అలా చెయ్యను. "అయితే అది అత్యవసర పరిస్థితియైయుండి, మరియు ఎవరికైనా అది అవసరమైనప్పుడు నేను దానిని చేస్తాను. కానీ వారికది అవసరము లేనట్లైతే, నేను దానిని చెయ్యను," అని చెప్పాను. ఆ మనుష్యుల విషయమైతే, ఎద్దు మాంసమును మరియు అటువంటి వాటిని కొనుగోలు చేయుటకు వారి వద్ద చాలా డబ్బు ఉన్నది. కావున నేనెందుకు దానిని చేయాలి? మీరు దానిని ఉపయోగించుకొనని యెడల కనీసం ఆ జంతువునైనా బ్రతకనీయండి.

63 కావున నేను ఏకాంతంగా ఉండటానికి వెళ్ళేవాడిని. మరియు నేను ఎవరితోను కలిసి వేటాడనని, నాతో వేటకి వచ్చే ఏ వ్యక్తికైనా తెలియును. నేను ఏకాంతముగా ఉండటానికే బయటకు వెళ్తాను. సహవాసము, ప్రార్థన మరియు అటువంటి వాటికోసం కొంత సమయాన్ని గడుపుటకు, రాత్రివేళలో నేను వారితో కలిసి వెళ్తుంటాను.

అయితే అక్కడ ఇంకా చాలామంది సేవకులు ఉండియున్నారు. ఈ సంవత్సరం అక్కడ కొండమీద మన సహోదరుడు పామర్ కూడా ఉండియున్నాడు. కొద్ది సేపటిక్రితం అతణ్ణి ఎక్కడో చూసానని నేను నమ్ముచున్నాను...ఇదిగో సహోదరుడు పామర్ ఇక్కడ కూర్చునియున్నాడు. మరియు సహోదరుడు బాబ్ ల్యాంబర్ట్, ఈ ఉదయం ఇక్కడ ఉండియున్నాడు, ఎక్కడో అతడు కేకవేయడం నేను వినియున్నాను. అతడింకా ఇక్కడే ఉన్నాడని నేను అనుకొనుచున్నాను. మరియు మరియొక సహోదరుడున్నాడు... మార్టిన్ యొక్క ఇద్దరు కుమారులు ఇచ్చట ఉన్నారని నేననుకొనుచున్నాను. వారు మార్టిన్ కుమారులేనా? సహోదరుడు మార్టిన్ ఒక రోజున నీవు నన్ను పిలవడం మంచిదైనది. ఆ అబ్బాయి అనగా సేవకుడైన ఆ సహోదరుడు స్వస్థపరచబడినాడు.

64 ఒక రోజు ఫోనులో నేను ఒకరి గూర్చి ప్రార్థించాను కదా, నీవిచ్చట ఉన్నావా? అతని పేరు నేను మర్చిపోయాను, అతడు ఆర్కాన్సస్ వాడైయున్నాడు.

ఆ వ్యక్తి ఒక ప్రక్కంతయూ వాచిపోయి మరియు తీవ్రమైన జ్వరముతో, మరణించనైయున్నాడని అతని భార్య నాకు ఫోన్ చేసి చెప్పినది. ఆ వ్యక్తి మరెవరో కాదుగానీ లిటిల్ రాక్, లేదా హాట్ స్ప్రింగ్స్ కూటములలో పిలవబడినవాడే, అతడా కూటములలో పాల్గొనియున్నాడు.

మరియు అతడు చూడటానికి చక్కని వ్యక్తియైయున్నాడు. అతనిక్కడ ఉండినయెడల, ఇప్పుడతడు అస్సలు లేవడని నేననుకొనుచున్నాను. కానీ నేను అతని పేరు మర్చిపోయాను. అతని పేరు నాకు తట్టడంలేదు. ["సహోదరుడు బ్లెయిర్" అని ఎవరో చెప్తున్నారు.—సంపా.] బ్లెయిర్, సహోదరుడు బ్లెయిర్. ఎవరైనా...

సరి, ఇప్పుడు, లిటిల్ రాక్ కూటములలో అనగా హాట్ స్ప్రింగ్స్ వద్ద జరిగిన ఆ కూటములలో ఎంతమంది ఉన్నారు? మరియు పరిశుద్ధాత్మ ఆ యౌవనస్తుని వివేచించి, పిలిచి, నీవు నన్ను ఒక "అబద్ధ ప్రవక్త" అని చెప్పి, నన్ను వ్యతిరేకించునట్లు చేయడానికి అపవాది ప్రయత్నిస్తుందని అతనితో చెప్పెను. మరియు అది సత్యమేయని ఆ వ్యక్తి సాక్ష్యమిచ్చాడు. అపవాది ఏమి చేయుచుండెనో మీరు చూశారా? ఆ వ్యక్తి వైద్యుల వద్దకు వెళ్ళడు. వైద్యుల వద్దకు వెళ్లడంలో అతడు నమ్మికయుంచడు. అయితే ఆ వ్యాధి అతణ్ణి తాకబోవుచున్నదనియు మరియు వాడు అతణ్ణి సరిగ్గా అక్కడే చంపివేయగలడని సాతానుడు ఎరిగియున్నాడు. చూశారా? కావున అతడు నన్ను వ్యతిరేకించునట్లు చేయడానికి వాడు ప్రయత్నించుచుండెను. మరియు పరిశుద్ధాత్మ కృపచేత అతణ్ణి పిలిచి, అట్లు చేయవద్దని చెప్పెను; అపరిచితుడైన ఆ వ్యక్తితో అట్లు ప్రవర్తించవద్దని చెప్పెను.

65 అయితే ఒకరోజు రాత్రి, అతని భార్య నాకు ఫోన్ చేసి, "బ్రెన్హామ్ సహోదరుడా, అతడు చనిపోవుచున్నాడని నేను అనుకొనుచున్నాను." అని అన్నది. "అతడు— అతడు పూర్తిగా ఉబ్బిపోయాడనియు మరియు అతనికున్న జ్వరమువలన అతడు దాదాపుగా మతిస్థిమితములో లేడు." అని చెప్పినది. మరియు ఇట్లన్నది, "అతడు చివరిసారిగా చెప్పినమాట ఏమిటనగా, 'బ్రెన్హామ్ సహోదరుడిని పిలిపించండి.'"

"నీ పర్సులో చేతి రుమాలు లేదా అటువంటిదేదైనా నీ వద్ద ఉన్నదా?" అని నేను అడిగాను.

"లేదు" అని ఆమె చెప్పినది. అప్పుడు నేను టూసాన్ లో ఉన్నాను. ఆమె ఆర్కాన్సస్ లో ఉన్నది.

"నీ వద్ద ఇంకేమైనా ఉన్నదా?" అని నేను అన్నాను.

"శాలువా ఉన్నది" అని ఆమె చెప్పినది.

"ఇప్పుడు ఒక చేత్తో ఫోన్ ను పట్టుకొనియుండగా మరొక చేతిని శాలువాపై యుంచుము" అని నేను చెప్పాను. మరియు కనికరము చూపమనియు, ఆ శత్రువుని గద్దించమనియూ నేను దేవుడికి ప్రార్థన చేశాను.

66 మరియు ఆమె వెళ్ళి ఆ శాలువాను ఆ వ్యక్తిపైన ఉంచినది. మరియు మరునాడు ఉదయం అతడు నాకు ఫోన్ చేసి మాట్లాడినాడు.

దాదాపు ఇరువది నాలుగు గంటలు లేదా అంతకన్నా ముందే అది జరిగినది.

67 రాయ్ రాబర్సన్ మన ప్రశస్త సహోదరుడు, ఈ రాత్రి నేనింతవరకు అతణ్ణి చూడలేదు. మరియు ఒకప్పుడు, మీకు తెలుసా, ఒకవిధంగా సహోదరుడు రాయ్ రాబర్సన్ ఒక మిలిటరీ వ్యక్తియైయున్నాడు. అతడిక్కడ ఉన్నట్లయితే, అతడు అర్థం చేసుకుంటాడని నేను ఆశిస్తున్నాను, ఎందుకనగా దానిని నేను——నేను ఖండించుటలేదు. అయితే అన్నియూ కఠినముగా ఉన్నవి, అతడు సైన్యంలో హవాల్దార్ గా ఉండెను, మీకు తెలియునా, సైన్యంలో వారితో ఏ విధంగా వ్యవహరిస్తారో దానికి మీరు అలవాటుపడవలసియున్నది. "సరి, ఈ ఆత్మీయ సంగతులు వేరే ఎవరి కొరకోయైయున్నవి," తన కోసం కాదు! అన్నట్లు అతడుండేవాడు. అయినాగాని ప్రభువు అతణ్ణి కాపాడెను. అతడు చనిపోయేవాడు. అతడు చనిపోయాడనుకొని చాలా సేపటివరకు అతణ్ణి బయట ఉంచారు. దేవుడు అతణ్ణి స్వస్థపరిచాడు; అప్పటినుండి అతడు వెంబడించాడు. కానీ ఈ ఆత్మీయ విషయములన్నింటి గూర్చి మరియు దర్శనముల గూర్చి అతడికేమీయు తెలియదు.

68 మరియు ఈ మధ్యనే నేను కనీసం అక్కడకి వెళ్ళడానికి ముందే నేను అక్కడ ఆ పర్వతంపై, ఆ వెలుగులో నిలబడియుండటాన్ని అతడు చూడటం గూర్చి మరియు నా వద్ద నుండి ఒక స్వరం బయలువెళ్ళడాన్ని గూర్చి సహోదరుడు రాయ్ కి ఇవ్వబడిన దర్శనము గూర్చి చాలామందికి తెలియును. అది సహోదరుడు రాయ్ లో నుండి సమస్త సందేహమును తీసివేసెను.

69 మరియు ఒకరాత్రి అతడు ఒక చోట ఎంతగా కొట్టబడినాడంటే, చాలా తీవ్రమైన జ్వరంతో అతడు బాగా జబ్బున పడ్డాడు. మరియు ఆ వైద్యుడు అతనికి మందులు ఇచ్చి ప్రతీది చేసినప్పటికి అతనికి ఎటువంటి మంచి జరగలేదు. మరియు అతడిక ఎంతమాత్రము తనకుతానుగా కదలలేనటువంటి పరిస్థితికి వచ్చాడు. అతని కాళ్ళు మరియు చేతులు చచ్చుబడినట్లు అయినవి.

70 మరియు ఒక ఎనభై——ఎనిమిది, జర్మను ఎనభై——ఎనిమిది తుపాకీలోని పదునైన తూటాతో ఆ దీన సహోదరుడు పేల్చివేయబడినాడు. మరియు అది-అది కేవలం ఒక...మరియు అతడు తప్ప, అతని బృందమంతా చంపబడినారని నేను అనుకొనుచున్నాను, అతడు ముక్కలగునట్లు పేల్చబడినాడు.

71 మరియు ఏమి జరిగినదో మీకు తెలియునా? ఘనురాలైన అతని భార్య, సహోదరి రాబర్సన్ తో నేనిట్లు చెప్పాను..."అక్కడేమైనా ఉన్నదా?" అని నేను అడిగాను.

72 "ఒకప్పుడు నీవు ప్రార్థించిన ఒక చేతి రుమాలు నావద్ద ఉన్నది." అని ఆమె చెప్పినది.

73 "వెళ్ళి దానిని తీసుకో" అప్పుడు నేను టూసాన్ లో ఉన్నాను, మరియు ఆమె చేతిని దానిపై ఉంచగా, నేను ప్రార్థన చేసి మరియు గద్దించాను, మరియు "సహోదరి రాబర్సన్! అది పోతుంది" అని నేను చెప్పాను.

74 "అది తగ్గిపోతుంది అని చెప్పు!" అని అక్కడ ఏదో నాతో చెప్పినది. మరియు అరగంటలోపే ఆ జ్వరం తగ్గిపోయినది; ఏదైనా తినడంకోసం అతడు వంటగదిలో వెతకసాగాడు. చూశారా? చూశారా?

75 నేనేమి చెప్పడానికి ప్రయత్నిస్తున్నానంటే, “ఎన్నడూ మీ నమ్మకాన్ని కోల్పోవద్దు.” అపవాదిని, నా గురించి చెడుగా మీతో చెప్పనివ్వకండి; ఎందుకనగా చాలా కలవు. మీరైతే ఆ నమ్మకాన్ని ఉంచండి; ఎందుకనగా అలాగు మీరు ఉంచనియెడల, అది జరగదు. ఒక మనిషిగా నన్ను చూడకండి; నేను అనేక తప్పులతో నిండియున్న ఒక మనిషినే. అయితే నేను ఆయన గూర్చి ఏమి చెప్పుచున్నానో దానివైపు చూడండి. అది ఆయనే. ఆయన మాత్రమే.

76 మేము కొలరాడోలో ఉండియుండగా, చూడండి, మేము అక్కడ ఉన్నాము గనుక, మేము తిరిగి వెనుకకు వెళ్ళాము. మరియు వాతావరణం చాలా పొడిగా ఉన్నది. వేట దొరకటం చాలా అరుదు. సహోదరుడు వీలర్ ను ప్రభువు దీవించి అతనికి ఒక మంచి వేటను అనుగ్రహించాడు, మరియు దాని విషయమై మేము చాలా సంతోషించాము. అతడు అడవులలో వేటాడుట అదే మొదటిసారి, మరియు ప్రభువు అతడిని ఆశీర్వదించాడు మరియు నేను ఇరువది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నటువంటి ఒక పెద్ద జంతువును నేను పేల్చాను, సహోదరుడు బ్యాంక్స్ మరియు నేను చాలా కాలంగా దాని కొరకు ఎదురుచూశాము. ఆ వేడి ప్రాంతంలో నా తుపాకిని పేల్చి, దానిని చలి ప్రదేశంలోనికి తెచ్చేసరికి, దాని కవచము గాజుదైనప్పటికీ, ఆ తుపాకి పెట్టె ఉబ్బిపోయింది. మరియు నేను కాల్చినప్పుడు...చాలా అంగుళముల దూరంలో అది పేలి, మరియు చెట్ల మధ్యన నిలబడియున్న ఆ జంతువుకు ఎక్కడైతే తగలకూడతో అక్కడ తగిలినది; అంతకంటే క్రిందకి తగిలినయెడల, ఆ జంతువు ఒక్క క్షణంలోనే సాధారణంగా చనిపోయియుండేది. కాని అది దానికి చాల పైకి తగిలినది, అది అలా పడిపోయినట్లుగా గెంతినది.

77 మరియు బిల్లీ నాతో ఉండియున్నాడు, మరియు “అది పడిపోయినది.” అని అతడన్నాడు. మరియు నేను కూడా అలాగే తలంచాను; అయితే మేము అక్కడికి వెళ్ళినప్పుడు, అది ఆ విధంగా లేకుండెను. “నీవు చెట్టును పేల్చావు” అని అతడన్నాడు. నేను పైకి క్రిందకి చూశాను, చెట్టుపై ఎలాంటి గురుతు లేకుండెను. మరియు పిదప, నేను దానికొరకు వెతకడానికి వెళ్ళాను.

మరియు అప్పుడొక హెచ్చరిక గురుతు వచ్చియున్నది. మాకంటే పైన వాస్తవంగా వందమంది మనుష్యులున్నారు. దానికి సహోదరుడు పామర్ మరియు మొదలగువారు సాక్షులైయున్నారు. మరియు సహోదరుడు ఇవాన్స్ అక్కడ ఉన్నాడన్నది వాస్తవం; సహోదరుడు వెల్ష్ ఇవాన్స్ మరియు అతని కుమారుడు, రోనీ ఉన్నారు. కొద్దిసేపటి క్రితమే నేను వారిని పిలిచానని నేను నమ్ముచున్నాను. మరియు చాలామంది గుంపులుగా మాకంటే పైకి వెళ్ళియున్నారు, అక్కడ వారు దానిని ఆవుల శిబిరం అని పిలిచేవారు, పశువుల కాపరులు అక్కడ ఉండి స్వారీ చేస్తారు, వారు ఆ ఆవులను వేరు చేస్తారు. స్వయంగా నేను కూడా అటువంటి శిబిరంలో ఉండేవాడిని మరియు ఆ పశువులను మేపి వాటిని వేరు చేసేవాడిని.

78 మరియు పిదప, అక్కడ సుమారుగా ఒక వందమంది ఉండియున్నారు. అయితే ఒక మంచు తుఫాను వచ్చునని హెచ్చరిక చేయబడినప్పుడు, వారు తక్షణమే దానికి దూరంగా వెళ్ళిపోవడం మంచిదని ఆ ప్రాంతములో ఎవరికైనా తెలియును. అందునుబట్టియే సహోదరుడు పామర్ మరియు తదితరులు

ముందుగానే వెళ్ళిపోయారు, ఎందుకనగా వారి కారులో త్రీ—స్పీడ్ ట్రాన్స్ మిషన్ మాత్రమే వారు కలిగియున్నారు, మరియు వారు అక్కడ నుండి వెళ్ళిపోవలసియున్నది; వాతావరణాన్ని బట్టి మీరక్కడ కొన్ని వారముల తరబడి ఉండవచ్చును. అయితే, "ఒక మంచు తుఫాను వచ్చుచున్నది," అని వార్తాపత్రికలోను, రేడియోలోను వారు హెచ్చరికలు జారీ చేశారు. గుంపు వెంబడి గుంపు దాదాపుగా అక్కడ చుట్టుప్రక్కలనున్న వారందరూ వెళ్ళిపోయారు. అక్కడ నుండి బయటపడవలెనని వారెరిగియున్నారు గనుక తక్షణమే వారు వెళ్ళిపోయారు.

79 అయితే రెండు దుప్పులను వేటాడు లైసెన్స్ ను నా సహోదరులు కలిగియున్నారు, కావున వారు వెళ్ళడానికి ఇష్టపడలేదు. కాబట్టి నేను—నేను, "సరి, మనము ఉందాము" అని అన్నాను. కానీ దాదాపు ఆరు దినములలో నాకు ఒక కూటము ఉండబోవుచున్నది, మరియు నేను తిరిగి టూసాన్ కు వెళ్ళవలసియున్నది.

80 అయితే, దీనురాలైన నా భార్య, నేను...మాకు వివాహము జరిగి ఇరువది రెండు సంవత్సరములగుచున్నది. మరియు ఇరవై సంవత్సరాలుగా, మా వివాహ వార్షికోత్సవానికి, నేను ప్రతిసారీ ఇక్కడే ఉన్నాను; అనుకోకుండా అలా జరిగేది. కాబట్టి నేను—నేనెల్లప్పుడు అక్కడికి వెళ్ళి, మరియు ప్రార్థన చేసుకునే ఒక చిన్న స్థలమును నేను కలిగియున్నాను, మరియు నేను ఆమెను తీసుకువెళ్ళిన ప్రదేశంలాగానే అది ఉన్నది.

81 మీకు తెలియునా, నేను ఒక చిన్న కార్యమును చేశాను. మీకు తెలియునా, వేటాడుట కొరకు మరియు మా హనీమూన్ కొరకు వెచ్చించడానికి సరిపడ డబ్బు నా వద్ద లేకుండెను, కావున నేను—నేను—నేను హనీమూన్ కొరకు నా భార్యను వేటకు తీసుకొని వెళ్ళాను. అయితే మేము న్యూయార్క్ లో ఉన్నాము, మరియు ఒక స్థలమును చేరుకోడానికి, మొద్దులు దాటించడంలాంటి విషయాలలో నేను ఆమెకు సహాయం చేయడం నాకు జ్ఞాపకం ఉన్నది. మరియు అక్కడొక చిన్న స్థలము ఉన్నది, మా పెళ్ళిరోజున నేనక్కడికి వెళ్ళినప్పుడల్లా నేను ఆమెను గూర్చి ఆలోచిస్తుండేవాడిని. అక్టోబర్ ఇరవై-మూడున అక్కడ వేటకాలము మొదలవుతుంది. మరియు ఇరవై సంవత్సరాలుగా నేను ఇంటివద్ద లేను, ఎప్పుడూ అక్కడే ఉండేవాణ్ణి.

82 కావున ఆ రోజు మా పెండ్లి రోజైయున్నది. మరియు సహోదరుడు మన్... నేనన్నాను, "ఇప్పుడు సహోదరులైన మీరు గనుక..." ఆ ఉదయమున ఆ మంటవద్ద, "ఇప్పుడు ఒకవేళ..." లేదా ఆ రాత్రి నేనిట్లు చెప్పాను, "ఇప్పుడు మీరందరూ ఇక్కడ ఉండగోరినయెడల, గుర్తుంచుకొనండి, మనము బహుశా ఒక నెలపాటు ఇక్కడ ఉండవలసియుంటుంది." ఎందుకనగా ఒక్క రాత్రిలోనే ఇరవై అడుగుల మంచు పడటం నేను చూశాను. మీరు బయటకు వెళ్ళినప్పుడు, పొడిగా మరియు చక్కగా ఉండెదరు; కానీ మరునాడు ఉదయం ఇంత ఎత్తువరకు, బహుశా మీ గుడారము పైకప్పు వరకు మంచు పడి ఉంటుంది. కావున పిదప నేను చెప్పాను...మరియు పిదప అది కరిగిపోయేవరకు మీరు అక్కడే ఉండవలసియుంటుంది. కాబట్టి మీరు ఆ అరణ్యములో పదిహేను లేదా ఇరవై మైళ్ళ దూరములో ఉంటారు. కాబట్టి పిదప నేనిట్లన్నాను...అది అత్యవసర పరిస్థితి

అయినట్లయితే వారు హెలికాప్టర్లను పంపించి మరియు మిమ్మల్ని బయటికి తీసుకువస్తారు. కానీ సాధారణంగా వారు కేవలం...ఎవరు నశించిపోయే పరిస్థితి కానట్లయితే వారు కేవలం వేచియుండాల్సి ఉంటుంది.

83 కాబట్టి ఆ వాతావరణ హెచ్చరికను విన్నవెంటనే ప్రతీఒక్కరూ వేగంగా అక్కడి నుండి వెళ్ళిపోతారు. అయితే మేము అక్కడే ఉన్నాము, మరియు, నేనిట్లు చెప్పాను, "ఇప్పుడు మీరు నిర్ణయించుకొనండి. మీరిక్కడ ఉండాలని అనుకుంటే, మీతో కలిసి వేటాడుటకు నేను సిద్ధంగా ఉన్నాను, మరియు నేను, నా భార్యకు ఫోన్ చేసి 'పెండ్లిరోజు శుభాకాంక్షలు!' అని చెప్తాను." ఇంకా ఇలా అన్నాను, "అటువంటప్పుడు, మనము ఇక్కడ ఉండాల్సి ఉంటుంది కాబట్టి మనము కొంత కిరాణ సామాగ్రిని తెచ్చుకుందాము." అప్పటికి మా వద్దనున్న రొట్టెలు అయిపోయినవి. మరియు ఇక చాలా రోజుల వరకు, ఆ అట్లను అనగా ఆ ప్యాన్ కేకులను నేనెంత మాత్రమూ చూడగోరుటలేదు! కెనెడాలో దాదాపు ఇరువై ఒక్క రోజుల వరకు నేను వాటినే తింటూ ఉన్నాను, మరియు నిశ్చయంగా వాటితో నా పొట్ట నిండిపోయింది. కావున నేను కొంచెం రొట్టెను తీసుకోవాలి అనుకున్నాను.

84 అయితే వారు ఉండగోరుచున్నారని వారు చెప్పారు. చేయడానికి... ఉండటానికి అక్కడ ఏమి లేదు. అయితే సహోదరుడు మన్ మరియు నేను బయటకు వెళ్ళాము, మరియు మేమక్కడకు వెళ్ళాము, నేను కిరాణ సామాగ్రిని తీసుకున్నాను. మరియు నేను నా భార్యకు ఫోన్ చేయగా ఎటువంటి సమాధానం లేదు. ఎవ్వరు సమాధానం ఇవ్వలేదు; కావున మేము కిరాణం కోనేంత వరకు దాదాపు ఒక గంటసేపు వేచియుండి తిరిగి వెళ్ళి ఫోన్ చేశాను, అయితే ఆమె సమాధానం ఇవ్వలేదు. అప్పుడు నేను సహోదరి ఇవాన్స్ కి ఫోన్ చేయవలసివచ్చింది.

సహోదరి ఇవాన్స్ ఇక్కడ ఉన్నదని నేను నమ్ముచున్నాను. మరియు నేను చెప్పాను...అవునండి, సహోదరుడు ఇవాన్స్ మరియు సహోదరి ఇవాన్స్ ఇక్కడ ఉన్నారు.

85 అయితే నేను సహోదరుడు ఇవాన్స్ కోసం సహోదరి ఇవాన్స్ కి ఫోన్ చేసి మరియు అతనితో చెప్పగా, "పెండ్లిరోజు శుభాకాంక్షలు, అని నేను సహోదరి బ్రెన్హామ్ కి ఫోన్ చేసి చెప్తాను" అని ఆమె అన్నది. అవును అది మీకు తెలుసు కదా. కాని ఆమె పిల్లలకోసం కొంత సామాగ్రి ని కొనుటకు బజారుకి వెళ్ళినది.

మరియు పిదప మేము తిరిగి వచ్చాము. మరియు మరునాడు ఉదయం, ఆకాశంలో మేఘములు తప్ప మరేమియు లేకుండెను. అక్కడ ఆ కాలమంతా వర్షం పడలేదు, మరియు అది నిజంగా పొడిగానున్నది. పొడిగానున్న కారణముచేత వారు వేట కాలమును అదనంగా కొన్ని రోజులు పొడిగించవలసి వచ్చినది.

86 సరి, ఆ ఉదయం సహోదరులకు నేను ఇలాగు చెప్పాను, "ఇప్పుడు, మొదటి వర్షపుచినుకు, మొదటి మంచుబిందువు, మొదటి మంచుజల్లు కురవడం మొదలవ్వగానే, వీలయినంత వేగంగా మీరు గుడారమునకు చేరుకోండి, ఎందుకనగా మరో పదిహేను నిమిషాలలో మీ ఎదుట మీ చేతులుసైతం మీకు కనబడవు. చూశారా? మరియు విపరీతంగా గాలులు వీచును, మరియు ఈ

ప్రాంతము మీకెంత బాగా తెలిసినను నేను లెక్కచేయను, మీరు—మీరు సరిగ్గా అక్కడే ఉండినయెడల, మీరు నశించిపోవుదురు. ఎందుకనగా కొన్నిసార్లు ఆ మంచుజల్లు ఆ రీతిగా వీచుచున్నప్పుడు మీరు కనీసం ఊపిరి పీల్చుకోలేరు, మరియు మీరక్కడే చనిపోవుదురు."

87 మంచిది, "మీరు వెళ్ళి ఆ లోయలలో కూర్చోండి, మరియు నేను పైకి ఎక్కి ఆ కొండపైనుండి బండలను దొర్లించి, మరియు అటువంటివి చేసి ఆ దుప్పులను భయపెట్టి వాటిని పైనుండి క్రిందకు తరిమెదను, మీకు కావాల్సిన వాటిని మీరు ఎంచుకోనండి." అని నేను అన్నాను.

88 కావున నేను పైకి ఎక్కడం మొదలుపెట్టాను, మరియు "స్యాడిల్" అని మేము పిలిచే ఒక చోటుకు నేను చేరుకున్నాను, అచ్చట పైన, సరిగ్గా ఖండాంతర విభజన పైనున్న "క్వేకర్ నాబ్" అను స్థలమునకు నేను వెళ్ళడానికి ఎప్పుడూ ఈ చిన్న స్థలమును నేను దాటుతూ ఉంటాను. అయితే దాదాపు ఈ చిన్న స్యాడిల్ వద్దకు నేను వచ్చినప్పుడు, ఈ...ఆ మేఘములు బాగా నల్లబారుచున్నాయి. అక్కడ ఒక్క కారు కూడా లేదు, మేము మాత్రమే అక్కడ పైన ఉండియున్నాము...మరియు పశులకాపరులు అచ్చట ఉన్నారు. కావున అది—అది చాలా దారుణంగా మారినది. కావున ఇక కొద్ది నిమిషాలలో, వర్షం పడటం ప్రారంభమైనది. సరి, తిరిగి వెళ్ళేటప్పుడు, అకస్మాత్తుగా ఒక ఎలుగుబంటియైనా లేక మరేదైనా ఎదురుపడుతుందేమోనని, నేను నా తుపాకీని తీసుకొని దాని లెన్సు మసకబారకుండా మరియు దాని క్రింది చెక్క భాగము తడవకుండా దానిని నా కోటు క్రింద పెట్టాను; కావున నేను—నేను లెన్సును ఆ విధంగా ఉంచి మరియు కాసేపు ఒక చెట్టు క్రింద కూర్చునియున్నాను. మరియు నేనక్కడ కూర్చుని ప్రార్థించుచుంటిని. "ప్రభువైన దేవా, నీవే ఆ గొప్ప యెహోవాయై ఉన్నావు, మరియు నేను నిన్ను ప్రేమించుచున్నాను," అని నేనన్నాను.

89 నేను ఎన్ని అనుభవాలను కలిగియుంటిని గదా! మీకు తెలుసు కదా, ఆ రోజు ఆ పక్షిరాజు లేచి ఎగురుటను నేను ఎక్కడైతే చూసానో, మరియు...అదంతయు జరిగిన ఆ స్థలములను నేను సహోదరుడు పామర్ మరియు ఆ సహోదరులకు చూపించాను. అక్కడ అది నాకు ఒక ప్రత్యేకమైన విషయమైయున్నది. ఆ పర్వతాలలో నేను, నా ప్రభువుతో ఎన్నో గొప్ప అనుభవాలు కలిగియున్నాను. కావున మీరక్కడ ఆయనను చూడకుండా ఉండలేరు; ఆయన అంతటా ఉండియున్నాడు.

90 కావున పిదప నేను—నేనచ్చట కూర్చునియుండగా, ఆ మంచు జల్లు మొదలైనది, మరియు ఆ గాలి ఆవిధంగా కుదిపివేయుచున్నది. మరియు నేనిట్లన్నాను, "సరి, నాకు క్రిందకు దారి తెలియును గాని సరిగ్గా ఇప్పుడే నేనిక్కడి నుండి బయటపడటం మంచిది." కావున నేనన్నాను...

91 అది లోతుగా కనపడినది కానీ, దాని అడుగును నేనిక ఎంతమాత్రము చూడలేకపోయాను; ఆ మేఘములు కేవలం గుండ్రముగా తిరుగుచూ మరియు కుదిపివేయుచు, ఆ మంచు జల్లు కురియుచుండెను. మరియు "ఒక పెద్ద మంచు తుఫాను రానైయున్నది!" అని చాలా రోజులుగా ప్రసారం చేయబడిన ఆ మంచు తుఫాను ఇదే!

92 సహోదరుడు టామ్ ఇచ్చట ఉన్నాడు. కెనడా నుండి వచ్చుచూ సహోదరుడు టామ్ సిమ్సన్ ఆ ప్రసారమును వినియున్నాడు, మరియు ఆ ప్రాంతముగుండా వెళ్ళవద్దని అతనికి సలహా ఇవ్వబడెను, ఎందుకనగా, "ఇది ఒక మంచు తుఫాను," అని ఈ ప్రసారంలో చెప్పబడినది. సహోదరుడా టామ్ నీవెక్కడ ఉన్నావు? నేననుకొనుచున్నాను, అవును, సరిగా ఇక్కడే ఉన్నావు. మరియు అతడు...ఆ మంచు తుఫాను రానైయున్నది! ప్రతీయొక్కరు దానికొరకు సిద్ధపడియున్నారు.

93 మంచిది, నేను నా తుపాకిని తిరిగి నా అంగీ, నా ఎర్ర చొక్కా క్రింద ఈ విధంగా పెట్టుకొని, ఆ పర్వతము క్రిందకు దిగటం మొదలుపెట్టాను. మరియు నేనక్కడ బయలుదేరి, ఆ స్యాడిల్ నుండి దాదాపు ఒక సగం మైలు దూరం రాగా; ఓ, మై, పెద్ద మంచు బిందువులు ఆ విధంగా పడుచూ మరియు ఆ గాలి మెలితిప్పుచు, ఆ పర్వతము మీదకు వీచుచుండెను. నేనిక ఆ అడుగు భాగమును ఎంతమాత్రమూ చూడలేకపోయాను. నా ఎదురుగా ఇరవై లేదా ముప్పై అడుగుల వరకే నేను చూడగలుగుచున్నాను. మరియు ఒకవేళ వాతావరణం ఇంకా దారుణంగా మారితే, నేరుగా ఈ చిన్న, "ఒక చిన్న హాగ్ బ్యాక్" అని మేము పిలిచె ఒక చిన్న శిఖరము వద్దకు రావడం నాకు తెలుసు, పిదప ఆ వాగునొద్దకు వచ్చి, మరియు ఆ వాగును వెంబడిస్తూ ఎక్కడికి వెళ్ళవలెనో నాకు తెలియును.

94 కావున పిదప నేను క్రిందకు దిగటం మొదలుపెట్టాను, మరియు దాదాపు సగం దూరం వెళ్ళాను, అప్పుడు "ఆగుము, మరియు వెనుకకు వెళ్ళుము!" అని, ఇప్పుడు మీరు నా స్వరమును వింటున్నంత స్పష్టముగా ఏదో నాతో చెప్పినది.

95 మంచిది, "నేను దేనిగూర్చి ఆలోచిస్తున్నాను? బహుషా అది కేవలం నా తలంపేనేమో," అని నేను అనుకున్నాను. మరియు నేను ఇంకొక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయాను.

96 ఆ ఉదయమున డేవిడ్ నాకు స్యాండ్విచ్ తయారుచేసి ఇచ్చాడు, మరియు ఒకసారి నేను తన తండ్రికి, ఉల్లిపాయలు మరియు తేనెతో ఒకటి తయారుచేసి ఇచ్చినందుకు ప్రతిగా అతడు కూడా అదే విధంగా చేయుటకు ప్రయత్నించాడని నేను అనుకొనుచున్నాను, మావద్ద అవి మాత్రమే ఉన్నవి. కావున అతడు నాకు ఒక మాంసపు రొట్టెను తయారు చేసాడు, మరియు, ఓ, అందులో ఏమేమి పేర్చబడినవో నాకు తెలియదు! మరియు దానిని నేను నా చొక్కాలో పెట్టుకున్నాను, అయితే నా చొక్కాలో నుండి అది తడిసిపోయినది. నేను ఇట్లనుకున్నాను, "నేను ఇప్పుడే ఆగి దీన్ని తింటాను, మరియు బహుశా నేను...అప్పుడు అంతా సర్దుకుంటుంది." కావున పది గంటలప్పుడు, నేను ఆ స్యాండ్విచ్ ను బయటకు తీసి మరియు తినడం మొదలుపెట్టాను. మరియు ఆ స్యాండ్విచ్ ను తింటుండగా, "ఇప్పుడు నాకు ఫర్వాలేదు," అని నేను అనుకున్నాను.

మరియు నేను ముందుకు వెళ్ళడం ప్రారంభించాను, కానీ ఏదో నాతో ఇట్లు చెప్పెను, "నీవెక్కడి నుండి వచ్చావో, అక్కడికి వెళ్ళుము!"

97 "ఒక సగం మైలు లేదా అంతకంటే ఎక్కువ దూరం మరలా ఆ పర్వతము పైకి, ఆ చీకటి మొద్దులలోనికి ఆ తుఫానుగుండా తిరిగి వెళ్ళవలెనా?" కనీసం అప్పుడు ఇక్కడున్న ఈ ఆర్గాను వాయిద్యమంత దూరం వరకు చూడటమే కష్టం! అయితే నేను వృద్ధుడనగుచున్నాను, మరియు ముప్పై-మూడు ఏండ్లుగా నేనొక

క్రైస్తవునిగా ఉండియున్నాను; మరియు అదేమైయున్నప్పటికీ, అది ఎంత వింతగా కనిపించినప్పటికి, ప్రభువు మీద మనస్సు పెట్టి, ప్రభువు చెప్పినది చేయవలెనని నేను ఎరిగియున్నాను.

98 మరియు నేను వెనుకకు మరలి, తిరిగి ఆ స్యాడిల్ వద్దకు తడుముకుంటూ వెళ్ళాను. ఓ, ఆ మంచుజల్లు ఎక్కువగా పడుచున్నది; కాబట్టి చీకటి అగుచున్నది. మరియు నేనక్కడ కూర్చుని, మరలా నా కోటును లేదా నా చొక్కాను ఈ విధంగా ఆ లెన్సుపై పెట్టాను; కూర్చుని నేను ఇట్లు ఆలోచించాను, "నేనిక్కడ ఏమి చేయుచున్నాను? నేనెందుకని తిరిగి ఇక్కడికి వచ్చాను?"

99 మరియు నేను కొద్ది నిమిషములు వేచియున్న తర్వాత, నేను లేచి మరలా బయలుదేర నారంభించాను మరియు నేనెప్పుడూ వినగోరేంత స్పష్టంగా ఒక స్వరము ఇట్లు పలికినది, "నేను భూమ్యాకాశాములకు సృష్టికర్తను! నేనే ఆ గాలులను మరియు వర్షమును కలుగజేసినవాడను." అప్పుడు నేను నా టోపీ ని తీసివేసాను.

100 "గొప్ప యెహోవా, అది నీవేనా?" అని నేనన్నాను.

101 ఆయన ఇట్లు చెప్పెను, "ఆ సముద్రం మీద వీచుటకు గాలిని రప్పించువాడను నేనే. అలలను క్రిందికి పోవునట్లు చేయునది నేనే. భూమ్యాకాశములను సృజించినది నేనే. ఆ ఉడుతలు కలుగునట్లు పలకమని నేను నీతో చెప్పగా, మరి అవి ఉనికిలోకి రాలేదా? నేను దేవుడనైయున్నాను."

102 ఇప్పుడు, ఒక స్వరము మీతో మాట్లాడినయెడల, అప్పుడు మీరు లేఖనముతో దానిని సరిచూడండి. అది లేఖనానుసారముగా లేనియెడల, మీరు దానిని విడిచిపెట్టండి; అది ఎంత తేటగా ఉన్నాగానీ నేను లెక్కచేయను, మీరు దానికి దూరముగా ఉండండి.

103 "అవును ప్రభువా" అని నేను అన్నాను.

104 "ఆ తుఫాను మరియు గాలులతో పొమ్మని పలుకుము మరియు అవి వెళ్ళిపోవును." అని ఆయన చెప్పెను. ఇప్పుడు నా యెదుట ఈ బైబిలు ఉండియున్నది, నా జీవము దానిలోనే ఉండియున్నది.

105 నేను పైకి లేచి, "ప్రభువా, నేను నీ స్వరమును సందేహించడంలేదు," అని అన్నాను. "మేఘములారా, మంచు, తుఫాను, మంచుజల్లు, నేను మిమ్మల్ని ఆగిపొమ్మని గద్దించుచున్నాను. యేసుక్రీస్తు నామములో, మీ స్థలములకు పొండి! మా వేటను ముగించుకొను వరకు మరియు నా సహోదరులతో నేను వెళ్ళిపోవువరకు, సూర్యుడు వెంటనే బయటకు వచ్చి, ఇంకా నాలుగు రోజుల వరకు ప్రకాశిస్తూ ఉండును గాక," అని నేను చెప్పాను.

106 అది వేగంగా బయలుదేరి, కేవలం "హూష్," మంటూ వెళ్ళిపోయినది. మరియు అది "హూష్" మని బయలుదేరి వెళుతూ, పిదప "వ్యూ, వ్యూ, వ్యూ,వ్యూ" అని ఆగిపోయెను!

107 నేను కదలకుండా అట్లే నిలబడిపోయాను. మరియు అక్కడ ఏమి జరుగుతున్నదాయని, నా సహోదరులు ఆలోచిస్తూ ఉన్నారు. మరియు ఆ మంచు జల్లు కురవడం ఆగిపోయినది. ఆ పర్వతాల గుండా గాలి సుడులు తిరుగుతూ

వచ్చి, ఆ మేఘములను పైకెత్తి, ఒకటి ఈ వైపుకు; తూర్పు, పడమర, ఉత్తర మరియు దక్షిణానికి తేలజేసినది. మరియు కొద్ది నిమిషాల్లోనే ఆ సూర్యుడు వెచ్చదనముతో చక్కగా ప్రకాశించెను. అది సత్యము! అది సత్యమని దేవునికి తెలియును.

108 నేను నా టోపీ తీసేసి, కేవలం చుట్టూ చూస్తూ, నేనక్కడ నిలబడ్డాను; నేను... మీరంటారు...నేను పూర్తిగా చలనం లేకుండా అయిపోయాను.

109 "ఇదంతయూ సృష్టికర్తయైన దేవుని చేతులలోనేయున్నది. ఆయన నాతో ఏమి చెప్పుచున్నాడు?" అని నేను ఆలోచించాను.

110 మరియు నేను నా తుపాకీని తీసుకొని, ఆ లెన్సును తుడిచి, ఆ కొండ దిగటానికి తిరిగి నడవడం ప్రారంభించాను, అప్పుడు ఏదో నాతో ఇట్లన్నది. "ఈ అరణ్యములో నీవు నాతో ఎందుకు నడవకూడదు? నీవు నాతో నడువుము."

111 "సరే, ప్రభువా, నా హృదయమంతటితో నడిచెదను, నేను చేయగలిగే అతి గొప్ప కార్యములో ఇది ఒకటిగా ఉంటుంది, అది నీతో నడుచుటయే." అని నేనన్నాను. కావున నా భుజమునకు నా తుపాకీని తగిలించుకొని, మరియు ఆ దారిగుండా నడుచుకుంటూ వెళ్ళడం ప్రారంభించాను; ఎన్నడూ ఒక గొడ్డలివేటు పడనటువంటి, కన్య కలప అనగా సాగుచేయబడని అడవిలోని ఆ కలప వృక్షాల గుండా నడవసాగాను.

112 మరియు అక్కడ నివసించు జంతువులు తరచుగా తిరగడం వల్ల ఏర్పడిన ఆ బాటలలో నేను నడుచుచుండగా, నాకిట్లు అనిపించినది, "ఆ చోటునకు నేను వెళ్ళెదనని నేను నమ్ముచున్నాను...నిన్న మా వివాహ వార్షికోత్సవము, మరియు ఎక్కడైతే ఒక చిన్న కొండగట్టుపైన ఆస్పెన్ వృక్షములయొక్క చిన్న గుబుర్లు ఉన్నవో అచ్చటికి వెళ్ళి మరియు మేడా కు ఒక చిన్న అభివందనంగా కేవలం కొన్ని క్షణాలు అక్కడ నిలుచుంటాను." మరియు నేనిట్లన్నాను, "మా వార్శికోత్సవమునకు కేవలం ఒక అభివందనంగా నేను అచ్చటికి వెళ్ళెదనని నేను నమ్ముచున్నాను. పిదప ఈ దట్టమైన కలప వృక్షములలో, ఈ ప్రక్కగా తిరిగి క్రిందకు వెళ్తాను, మరియు మామూలుగా తిరిగి, కొరల్ శిఖరాల వైపుగా వెళ్ళి మరియు దానిగుండా తిరిగి ఆ దారిలో క్రిందకు వెళ్ళెదను." ఆ విధంగా ఆనందిస్తూ నడవసాగాను.

113 "తండ్రీ, నీవు నాతో నడుచుచున్నావని నాకు తెలియును. మరియు ఇది ఎటువంటి భాగ్యం కదా; స్వయంగా ఆ దేవుడితో కాకుండా నేను నడవటానికి గొప్పవారు వేరెవరునూ లేరు." అని నేనన్నాను. మరియు ఆ వెచ్చని ఎండవేళలో!

114 నేను ఆ పర్వతాల నుండి బయటకు వచ్చినప్పుడు కూడా ఆ పెట్రోలు బంకులవద్ద నేను ఆగినప్పుడు, "అందమైన రోజు!" అని నేనన్నాను. మూడు రోజులు గడిచాయి. ఆ దేశములో ఆ భాగములో నాలుగు రోజుల వరకు వర్షం అసలు పడలేదు. ప్రతిరోజు సూర్యుడు ప్రకాశించాడు. సహోదరులారా అది నిజమేనా? [ఆ సహోదరులు, "ఆమేన్" చెప్పుచున్నారు.—సంపా.] చూశారా? ఆకాశములో ఒక మేఘము కూడా లేకుండెను.

115 మరియు నేను బయట ఒక పెట్రోలు బంకువద్దకు వచ్చాను, "నిశ్చయంగా, ఒక అందమైన రోజు" అని నేనన్నాను.

అవును, నిజమే!

"చాలా పొడిగా ఉండియున్నది," అని నేనన్నాను.

116 "ఇది ఒక వింత విషయము! మీకు తెలుసా మనకొక పెద్ద మంచు తుఫాను రాబోవుచున్నదని వారు మాకు చెప్పారు, కానీ అకస్మాత్తుగా అది ఆగిపోయినది" అని ఈ పనివాడు చెప్పాడు.

117 నేను న్యూ మెక్సికో సరిహద్దు వద్దకు వచ్చాను. ఆ ఉదయమున మేము బయలుదేరి, ఏదైనా తెచ్చుకొనుటకు నా కుమారుడైన బిల్లీ మరియు నేను అక్కడొక చిన్న స్థలమునకు వెళ్ళాము...మరియు నేనిట్లన్నాను, "నిశ్చయంగా, ఇది ఒక ఆహ్లాదకరమైన దినము"

"అవును, నిశ్చయంగా!" అని అన్నాడు.

"చూడటానికి చాలా పొడిగా ఉన్నట్లు కనిపిస్తుంది," అని నేనన్నాను.

"అవును అది అట్లేయున్నది," అని అతడన్నాడు.

"నీవు ఇక్కడ వాడవేనా?" అని నేను అడిగాను.

118 "లేదు, నేను విస్కాన్సిన్ నుండి వచ్చాను," అని చెప్పాడు లేదా ఎక్కడినుండోయైయున్నది. "దాదాపు ఇరువది సంవత్సరాలుగా నేను ఇక్కడే ఉంటున్నాను, కావున నేనిక్కడివాణ్ణే అని మీరనవచ్చును" అని అతడన్నాడు.

119 "అలాగైతే నీవు స్థానికుడవేనని నేను అనుకుంటున్నాను," అని నేనన్నాను. ఇంకా నేనిట్లన్నాను, "అవునయ్యా వాతావరణం చాలా పొడిగా ఉన్నట్లు కనిపించుచున్నది."

120 "మీకు తెలుసా విచిత్రమైన సంగతి జరిగినది!" అని అతడన్నాడు. "విపరీతముగా మంచు పడుతూ, ఒక పెద్ద మంచు తుఫాను రానున్నదని హెచ్చరికలు జారీ చేయబడినవి; మరియు వాస్తవానికి అది మొదలైంది అయితే పిదప ఆగిపోయింది!" అని అతడు చెప్పాడు.

121 ఇంత ప్రశాంతంగా ఉండగా, "మీరు అలా అనకండి" అని నేనన్నాను.

122 మరియు నేను ఇంటికి వచ్చాను. ఒక మంచు తుఫాను రానైయున్నది గనుక నీవు ఆ దారి గుండా వెళ్ళవద్దని తనకు చెప్పబడినదని సహోదరుడు టామ్ చెప్పాడు. అయితే కనీసం ఒక్క వర్షపుజల్లైనా లేక మరేదైనా పడకుండానే సరిగ్గా ఆ ప్రాంతం గుండానే అతడు వచ్చియున్నాడు! చూడండి, ఆయన ఎప్పుడూ ఉన్నట్టుగానే ఇంకనూ ఆయన దేవుడైయున్నాడు. చూశారా?

123 అక్కడికి నడుచుకుంటూ నేను అలా వెళ్ళుచున్నాను...ఇప్పుడు, ఈ భాగము, నా భార్యకు ఈ టేపు అందవద్దని నేను ఆశిస్తున్నాను. చూశారా? అయితే నేను మీకు ఒక సంగతిని చెప్పబోవుచున్నాను మరియు ఇప్పుడు, నేను——నేను మీతో చెప్పను...నేను మీతో కేవలం సత్యమునే చెప్తాను, చూడండి మరియు దానిని చేయవలసిన ఒకే ఒక విధానము అదేయైయున్నది. మా వార్షికోత్సవముల నాడు నేను ఈ యాత్రలకు వెళ్ళుట గురించి ఆమె ఎందుకు ఫిర్యాదు చేయలేదని నేను చాలాసార్లు ఆలోచించాను. నా మనసులో నేనేమి నిర్ణయించుకున్నానో మీకు తెలుసా? నేనిట్లు అనుకున్నాను, "ఇంటినిండా జనాలు ఉంటారు, మరియు ఆపై నేను ఎల్లప్పుడూ, ఉద్రిక్తతతో ఉంటానని మీకు తెలుసు గదా. మరియు నేను మాట్లాడేదంతయూ, నేను దేవుడి గురించి, లేదా బైబిల్ లేదా అటువంటి దాని

గూర్చియే మాట్లాడగోరుదును. బహుశా తనకది చిన్న విశ్రాంతిగా ఉంటుందని ఆమె భావిస్తుందేమో గనుక కొద్దిరోజులు ఆమె నన్ను వేటకు వెళ్ళనిస్తుంది." అక్కడికి వెళుతూ నేను సగం దాని గూర్చియే ఆలోచించసాగాను.

124 అది, నేను...నేను ఆమెకు క్షమాపణ చెప్తాను, మరియు అటువంటి ఆలోచనలకై నన్ను క్షమించమని నేను దేవుడిని ప్రార్థించాను. ఎందుకంటే నేనక్కడికి వెళ్ళుచూ, "మంచిది, ఆమె అట్లనుకొనును...మంచిది, ఓ, మై! మీకు తెలుసా, ఆమె ఒక పనిమంతురాలు, మరియు—మరియు అన్ని వేళలా ఆమె వంట గదిలోనో లేదా వేరెక్కడో ఉన్నప్పుడు..."

125 మరియు ఆమెను గూర్చి మీలో ఎవరికైనా తెలుసుకదా, ఆ వాషింగ్ మిషన్ ఎప్పుడూ పనిచేస్తూనే ఉంటుంది. మరియు కావున నేను బయటకు వెళ్ళి, ఆమెను దగ్గరికి లాగి; నేనిట్లనేవాడిని, "అలా ఉతుకుతూనే ఉండకు. నాతో మాట్లాడు, చూడు నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నీవు నాతో ఏమైనా చెప్పవలెనని నేను కోరుచున్నాను; నీవును నన్ను ప్రేమించుచున్నావని నాతో చెప్పుము."

126 "మంచిది, నేను నిన్ను ప్రేమించుచున్నానని నీకు తెలుసు," అని చెప్పి, వెంటనే ఎప్పటిలాగానే గట్టిగా ఉతుకుతూ ఉండేది.

127 "నీవు దానిని చేయడం నాకిష్టంలేదు. నీవు లోపలికి వచ్చి మరియు నా ప్రక్కన కూర్చొవలెనని నేను కోరుచున్నాను." అని అనేవాడిని.

128 "ఓ, బిల్, నాకు బోలెడంత పని ఉంది!" అని ఆమె అనేది.

129 మరియు, "మంచిది, చూడు, నేనిక్కడికి రావడం వల్ల, తన పని చేసుకొనుటకు ఆమెకు సమయం దొరుకుతుంది." అని నేను అనుకున్నాను. అక్కడ దానిని గూర్చి ఆలోచిస్తూ వెళ్ళుచున్నాను.

ఇప్పుడు, గుర్తుంచుకొనండి, నేను వాక్యం ఎదుట ఉన్నానని మీరు చూచుటకు నేను ఈ బైబిల్ ను ఇక్కడ పైన ఉంచాను.

నేను అలా నడుచుచుండగా, నాకు ఏదో జరిగినది. నేను...

130 మొదట, హనీమూన్ కు నేను ఆమెను అక్కడికి తీసుకువెళ్ళినప్పటి దానిగూర్చి ఆలోచించసాగాను. అప్పుడు ఆమె నల్లని జుట్టు కలిగి, గోధుమరంగు కళ్ళను కలిగియున్న ఒక అందమైన యువతి మరియు నేను ఆమెను ఎత్తుకొని ఈ మొద్దుల మీదుగా వెళ్ళుచుండేవాడిని మరియు ప్రతీది మీకు తెలుసు గదా? మరియు నేనెక్కడైతే కొన్ని ఎలుగుబంట్లను చంపానో ఆ చోటుకు ఆమెను తీసుకొని వెళ్ళుటకు ప్రయత్నించసాగాను. మరియు నేను, ఈ ఎలుగుబంట్లు దొరికిన ఆ చోటును ఆమెకు చూపించగోరాను. మరియు కావున...మరియు ఆమె నా కౌబాయ్ బూట్లను వేసుకున్నది. మరియు అది దాదాపు ఇరువది—రెండు, లేదా ఇరవై ఒక్క సంవత్సరముల క్రితం విషయమైయున్నది; అది ఇరువది—రెండు సంవత్సరముల క్రితం సంగతియని నేను నమ్ముచున్నాను. మాకు 1941 లో వివాహము జరిగినది. మరియు ఆమెను ఎత్తుకొని నేనా మొద్దులను దాటుకుంటూ వెళ్ళేవాడిని.

131 మరియు నేనిట్లనుకున్నాను, "ఇప్పుడు, పాపం ఆ దీనురాలు, నన్ను భరించుకుంటూ ఉన్నది, ఆమె వెంట్రుకలు తెల్లబడిపోయినవి." అవును,

"సరి," అని నేననుకొని మరియు నేను వెళుతూ, "అహ్ మ్!" [సహోదరుడు బ్రెన్హామ్ తన గొంతును సవరించుకున్నారు.—సంపా.] నేను కొద్దిరోజులుగా గడ్డం చేసుకోలేదు మరియు నాకు కూడా తెల్ల వెంట్రుకలు వచ్చేశాయని నేను కనుగొన్నాను! మరియు ఇక్కడినుండి నా గడ్డం నెరవడం నేను గమనించాను, నేను ఇట్లు అనుకున్నాను, "వృద్ధబాలుడా, ఇప్పుడిక నీ పని అయిపోవచ్చినది. చూడు, నీవు, నీవేదైనా చేయబోవుచున్నయెడల, నీవు త్వరపడుట మంచిది. నువ్వు కూడా, వృద్ధుడవగుచున్నావు" చూశారా?

132 మరియు కావున నేను అలాగు వెళ్ళినప్పుడు, ఏదో జరిగినది. ఉన్నట్టుండి, ప్రతీ కదలికలోను, ప్రతి విధానములోనూ, నేను ఒక అబ్బాయి వలెనె ఉన్నాను, ఒక అబ్బాయి లాగా నేను ఆలోచించాను. నేను నా తలను క్రిందకు దించుకొనియున్నాను పిదప నేను పైకి చూశాను. మరియు ఆమె నాకు ఎప్పుడూ కనిపించినంత తేటగానే, తన చేతులను చాచి ఆమె నా యెదుట నిలబడియుండెను. మరియు నేను ఆగి, నా ముఖమును తుడుచుకున్నాను. నేను చూశాను. "మేడా, అది నువ్వేనా, హనీ?" అని నేనన్నాను.

133 నేను ఇటు చూసి, "ఇప్పుడు ఏమి జరిగినది?" అని అనుకున్నాను. మరియు నేనిట్లనుకున్నాను, "అవును, నేను ఆయనతో నడుచుచున్నాను." మరప్పుడు అది మారిపోయినది, నేను మరలా తిరిగి ఒక వృద్ధుడనైపోయాను, మరియు ఆ దర్శనము నా యెదుట నుండి వెళ్ళిపోయినది.

134 మరియు నేను ఆగిపోయాను; మరలా నేను నా టోపీని తీసివేసి, దానిని నా హృదయంపై పెట్టుకున్నాను. "యేసు, కొన్ని సంవత్సరాలుగా నా హృదయం ఎంతో భారముతో నిండియున్నది. నేను భారంతో నిండియున్నానని నీకు చెప్పనక్కర్లేదు. నేను పశ్చాత్తాపపడ్డాను, నేను పశ్చాత్తాపపడ్డాను, నాకు తెలిసినదంతయు నేను చేశాను. మరి ఎందుకని ఈ భారం నన్ను విడిచిపెట్టుటలేదు?" అని నేనన్నాను.

135 మరియు నేను మళ్ళీ నడుచుకుంటూ వెళ్ళడం ప్రారంభించాను. నాకు ఎదురుగా దాదాపు ముప్పై, నలభై గజాల దూరములోనున్న ఈ చిన్న గుట్టపైకి ఎక్కడం ప్రారంభించాను; అయితే నేను ఈ చిన్న గుట్టను ఎక్కియుండగా, నాకు చాలా నీరసంగా అనిపించడం మొదలైంది. మరియు అచ్చట ఒక చిన్న ఆస్పెన్ చెట్టు ఉన్నది, అది సుమారు పది అంగుళాలు ముందుకువచ్చి 'L' ఆకారము లాగా తయారై, ఆపై మళ్ళీ పైకి వెళ్ళింది. మరియు నేనక్కడికి చేరుకున్న వెంటనే, నాకు బలహీనంగా అనిపించినది, నేను తడబడుచుంటిని. కావున సరిగ్గా నేను--- నేను మళ్ళీ నా టోపీని పెట్టుకున్నాను. మరియు ఆ చిన్న ఆస్పెన్ పై నా తలను వాల్చాను; నేను దానిపై ఆనుకొనుటకు అది సరిగ్గా నాకు సరిపోవునట్లున్నది. అది నిజంగా ఒక చినారు వృక్షము. మీరు చూడండి, అది ఒక కొండ రావిచెట్టువలె కనిపించుచున్నది. మరియు అది---నేను దానికి ఆనుకొనియున్నాను. మరియు నేను నా తలను వంచుకొని అక్కడ నిలబడియున్నాను, ఆ వేడి సూర్యకిరణాలు నా వీపునకు తాకుచున్నవి. మరియు "ఆ వర్షమును, ఆ గాలిని వెళ్ళగొట్టినది అదే దేవుడు!" అని నేను తలంచాను.

136 మరియు ఏదో "పాట్, పాట్, స్పాట్" అనే శబ్దం నాకు వినిపించినది.

137 నేనిట్లనుకున్నాను, "అది ఏమిటి? నీళ్ళన్నీ కూడా ఆరిపోయినవి. సూర్యుడు ప్రకాశించుచున్నాడు. మరి ఆ స్ప్లాట్ శబ్దం ఏమిటి?" నేను క్రిందకు చూడగా; అవి నా తెల్లని గడ్డం మీదనుండి కారుతున్న, నా కన్నీళ్ళే మరియు అవి నా ముందున్నటువంటి, దేవుడు ఎండిపోజేసిన ఆ ఎండుటాకుల మీద పడుచున్నవి. నేను ఈ విధంగా అక్కడ ఆ వృక్షమునకు ఆనుకొని నిల్చున్నాను. నా చెయ్యి, ఈ చెయ్యి క్రిందకున్నది, నా తల ఆ చెట్టుకు ఆనుకొనియున్నది, నా చేయి ఈ విధంగా తుపాకీ యొక్క జోలె పైయున్నది, అలా ఏడ్చుకుంటూ నిలబడియున్నాను.

138 "దేవా, నీ సేవకుడిగా ఉండుటకు నేను అర్హుడను కాను" అని నేనన్నాను. మరియు నేనిట్లన్నాను, "నన్ను, నన్ను క్షమించు. నేను——నేను ఒక...నేను చాలా పొరపాట్లు చేసియున్నాను. ప్రభువా, నేను ఉద్దేశపూర్వకంగా పొరపాట్లు చేయలేదు. నీవు నా పట్ల ఎంతో మంచితనాన్ని చూపించావు."

139 నేను కళ్ళు మూసుకొనియుండగా, స్టాంప్, స్టాంప్; స్టాంప్ స్టాంప్ అని ఏదో వినిపించినది.

140 నేను నా కన్నులెత్తి చూడగా, మూడు జింకలు సరిగ్గా నా యెదుటకు వచ్చి నిలబడియున్నవి. అప్పుడు నేనిట్లు అనుకున్నాను, "సహోదరుడు ఇవాన్స్ కొరకు ఒకటి సహోదరుడు ఉడ్స్ కొరకు ఒకటి ఉన్నది. కానీ చూడు, నేను వేటికొరకైతే వెదకుచున్నానో సరిగ్గా ఆ మూడు జింకలు అక్కడ ఉండియున్నవి." ఇప్పుడు, ఆ వర్షపు నీరు ఆరిపోయినది; నేను, నా తుపాకీని తీసుకోవడానికి ముందుకు జరిగాను. నేనిట్లన్నాను, "నేను దానిని చేయలేను. నేను దానిని చేయనని దేవునికి వాగ్దానము చేసియున్నాను." చూశారా? "నేను దానిని చేయనని ఆయనకు వాగ్దానం చేశాను."

141 మరియు నాతో ఏదో ఇట్లు చెప్పినది, "కానీ అవి సరిగ్గా ఇక్కడే ఉన్నవి!"

142 మరియు, "అవును, సా-...'దేవుడు, నీ చేతికి అతణ్ణి అప్పగించెనని నేను చెప్పుచున్నాను, అని ఒకసారి దావీదుతో ఒక——ఒక వ్యక్తి చెప్పాడు కదా!'" అని నేను అనుకున్నాను. అది రాజైన సౌలు గూర్చి అని మీకు తెలుసు.

143 "అతనక్కడ పడుకొనియున్నాడు, అతణ్ణి చంపివేయుము!" అని యోవాబు అతనితో చెప్పాడు.

144 మరియు "దేవుడు అభిషేకించిన వానిని ముట్టడం నాకు దూరమగును గాక." అని అతడు అన్నాడు.

145 అయితే ఆ జింకలు అక్కడ నిల్చొని నావైపు చూసినవి. "అవి తప్పించుకోలేవు. తప్పించుకోడానికి వాటికి ఏ దారి లేదు. అవి నాకు కనీసం ముప్పై గజాల దూరములో కూడా లేవు. మరియు ఈ తుపాకీని కలిగియుండి, నేనిక్కడ నిలబడియున్నాను, మరక్కడే ఆ మూడు జింకలున్నవి. లేదు, నేను దానిని చేయలేను. నేను——నేనసలు అలా చేయలేను." అని నేను అనుకున్నాను. అది ఒక తల్లి జింక మరియు రెండు పెద్ద జింక పిల్లలైయున్నవి. కావున నేను——నేను——నేనస్సలు ఆ తుపాకీని తీయలేకపోయాను. "నేనట్లు చేయలేను" అని నేనన్నాను. నేనస్సలు కదలలేదు. నేను కేవలం అచ్చట ఉండిపోయాను. నేనిట్లన్నాను, "దానిని చేయనని నేను దేవునికి వాగ్దానము చేశాను గనుక, నేను దానిని చేయలేను. ఆ

సహోదరులున్నప్పటికినీ వారికి——వారికి ఆ జింకలు అవసరం లేదు. చూశారా? నేను——నేను దీనిని చేయలేను. నేను దానిని అస్సలు చేయలేను."

146 మరియు ఆ తల్లి జింక నడుచుకుంటూ, వచ్చినది. ఇప్పుడు వినండి, నాలుగైదు రోజులుగా, దాదాపు ఒక వందమంది అక్కడపైన వాటిని వేటాడుచుండిరి. భయం కలిగించే ఆ మొదటి సూచన ఏమిటంటే, ఎరుపురంగే...మరియు నేను ఒక ఎర్రని చొక్కాను, ఎర్రని టోపీని ధరించియున్నాను. ఆ మొదటి సూచనతోనే అవి వెళ్ళిపోతాయి; కానీ ఆ మూడు జింకలు, సరిగ్గా నావైపే చూస్తూ అక్కడే నిలబడియున్నవి.

147 "తల్లీ, నీ పిల్లల్ని తీసుకొని అడవిలోనికి వెళ్ళిపొమ్ము. నీవు నా చేతుల్లో ఉన్నావు. నేను...నీ ప్రాణాలు నా చేతుల్లో ఉన్నవి. కానీ నేను నిన్ను గాయపరచను. నేనలా చేయనని దేవునికి వాగ్దానం చేశాను" అని నేనన్నాను. చూశారా? మరియు అది నాకు ఇంకా దగ్గరగా నడిచి వచ్చి నావైపు చూసింది. దాదాపు, నేరుగా నా చేతుల్లో నుండి అవి తినగలిగేంత దగ్గరగా అవన్నీ నడుచుకుంటూ వచ్చినవి. మరియు నేరుగా వాటిమీదకు గాలి వీచుచున్నది. కాబట్టి అది వెనుకకు తిరిగి, మరి అవన్నీ కూడా కొద్దిగా వెనుకకు వెళ్ళినవి.

148 మరియు అది మరలా వెనుకకు వచ్చి, సరిగ్గా నా దగ్గరకే నడుచుకుంటూ వచ్చినది. నేనస్సలు కదలలేదు; కేవలం అక్కడ నిలబడియున్నాను. "అడవిలోకి వెళ్ళిపో; దానిని నేను కూడా ప్రేమిస్తాను. బ్రతుకు! చూడూ, నీ ప్రాణం నా చేతుల్లో ఉంది, కానీ నేను నిన్ను వదిలేస్తున్నాను. నువ్వు తప్పించుకోలేవు. నువ్వు తప్పించుకోలేవని నీకు తెలుసు," అని నేనన్నాను. కేవలం ఒక్క క్షణంలో, లేదా మూడు క్షణాల్లో నేనెంత వేగముగా కాల్చగలనో అంత వేగముగా కాల్చి, ఆ మూడు జింకల్ని ఎలాగైనా నేను చంపివేయగలను, మరియు సరిగ్గా నా ప్రక్కనే నిలబడియుండగా ఇక అవి తప్పించుకోలేవు. చూశారా? నేనింకా ఇట్లన్నాను, "నేను మిమ్మల్ని వదిలివేయుచున్నాను. వెళ్ళి, బ్రతకండి." మరియు నేనక్కడే నిలబడ్డాను. అవి నడుచుకుంటూ, ఆ అడవులలోనికి వెళ్ళిపోయినవి.

149 నేను నా ముఖమును అలా తుడుచుకున్నాను, మరియు సరిగ్గా అప్పుడే ఏదో జరిగినది. ఒక మేఘమునుండి కాదు గానీ నేరుగా ఆ నీలిఆకాశం నుండి, ఒక స్వరము ఎంతో స్పష్టంగా మాట్లాడినది. ఇదంతా కూడా కేవలం దాదాపు...కేవలం కొద్ది సమయములోనే జరిగిపోయినది. మరియు ఒక స్వరము మాట్లాడి ఇట్లన్నది, "నీ వాగ్దానమును నీవు జ్ఞాపకం చేసుకున్నావు. అవునా?"

150 "అవును, ప్రభువా." అని నేనన్నాను.

151 "నేను కూడా నా వాగ్దానమును జ్ఞాపకం చేసుకుంటాను. 'నేను నిన్ను ఏ మాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను'" అని ఆయన అన్నాడు. ఆ భారము నా హృదయమునుండి తొలగిపోయినది. అప్పటినుండి అది లేకుండెను; మరలా ఎన్నడూ అది ఉండకుండును గాక.

152 తరువాత నేను టూసాన్ కు వచ్చాను. విచిత్రమైన విషయమేమిటంటే నేను వచ్చినప్పటి నుండి అటువంటిది ఎన్నడూ జరగలేదు. దేవుడే ఆ ఘడియకొరకు దానిని పట్టుకొనియున్నాడని నేను——నేను నమ్ముచున్నాను. ఏదో జరగడానికి ఇప్పుడు సమయం సమీపించినదని నేను నమ్ముచున్నాను.

153 మనము ఈ సత్యమును స్వీకరించగలిగితే అంతే చాలు! ఇప్పుడు ఒక్క క్షణం. "మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు" అను ఈ లేఖనముయొక్క భావమును మనము గ్రహించగలిగితే చాలు. మనము దానిని గ్రహించలేము, అయినప్పటికీ మేము దానిని నమ్ముచున్నామని మనం చెప్తాము. మరియు అది సత్యమని మనకు తెలియును, కాని మనము నిజంగా దానిని గ్రహింపకయున్నాము.

*...మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు.*

మీలో ఉన్న ఆ గొప్పది ఏమిటి? అది అభిషిక్తుడైన క్రీస్తే! క్రీస్తులో ఉన్న దేవుడు మీలో ఉన్నాడు. "మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు."

154 అప్పుడాయన మీలో ఉన్నయెడల, ఇకను జీవించునది మీరు కానే కాదు, మీలో జీవించుచున్నది ఆయనే. చూశారా? ఇక అది మీ ఆలోచన కాదు, దీనిగూర్చి మీరు ఏమనుకుంటున్నారన్నది కాదు; అది ఆయన దీని గూర్చి ఏమి చెప్పాడన్నదైయున్నది. చూశారా? అయితే, ఆయన మీలో ఉన్నయెడల, ఖచ్చితంగా ఆయన చెప్పినదానిని ఆయన నిరాకరించడు. ఆయన దానిని చేయలేడు. కాని ఆయన చెప్పిన దానిని ఆయన నెరవేర్చుతాడు, మరియు ఎవరి ద్వారానైతే ఆయన తనను తాను నిరూపించుకోగలడో ఆ వ్యక్తిని కనుగొనుటకు ఆయన ప్రయత్నించుచున్నాడు.

155 ఇప్పుడు, దాని అర్థం ఆయన దానిని ప్రతియొక్కరికి చేయవలసియుందని కాదు. మోషే ఇశ్రాయేలీయులను నడిపించిన కాలంలో, మోషే ఒక్కడే ఎన్నుకోబడినవాడు. మిగతావారు కేవలం ఆ వర్తమానమును వెంబడించిరి. చూశారా? కొంతమంది లేచి దానిని అనుకరించుటకు ప్రయత్నము చేసిరి, అప్పుడు దేవుడు ఇట్లు చెప్పెను, "మిమ్మల్ని మీరు ప్రత్యేకపరచుకొనుడి," మరియు వారిని మ్రింగివేసెను. చూశారా? చూశారా?

156 అయితే ఇప్పుడు, "మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు," యేసుక్రీస్తులో ఉన్నట్లే దేవుడు మీలో ఉన్నాడు. ఎందుకనగా, దేవుడు ఏమైయున్నాడో అదంతా క్రీస్తులో కుమ్మరించినాడు; మరియు క్రీస్తు ఏమైయున్నాడో అదంతా ఆయన సంఘములో కుమ్మరించాడు. చూడండి, దేవుడు మీలో ఉండుట అంటే అదే, "మీలో ఉన్నవాడు."

157 గాలులు మరియు అలలు ఆయనకు, ఆయన మాటకు లోబడుటలో ఎటువంటి ఆశ్చర్యం లేదు; ఆయన మాటలకు లోబడినవి ఎందుకనగా అది ఆయన ద్వారా వచ్చిన దేవుని మాటయైయున్నది. ఆయన ఒక మానవుడే; కాని ఆయన శరీరధారియైన వాక్యమైయున్నాడు. చూశారా? మరియు ఆయన పలికినప్పుడు, అది దేవుడు, మానవ పెదవులద్వారా మాట్లాడుటయైయున్నది. చూశారా? ఆ గాలులు మరియు అలలు సద్దుమణుగుటలో ఎలాంటి ఆశ్చర్యం లేదు...ఆ గాలులను మరియు అలలను సృష్టించిన ఆ సృష్టికర్తయే ఆయనలో ఉన్నాడు. ఇప్పుడు దానిగూర్చి ఆలోచించండి! నేను ముగించబోయేలోపు మీరు ఇప్పుడు లోతుగా ఆలోచించండి. ఆయన మాటకు దయ్యములు చచ్చుబడటంలో ఎటువంటి ఆశ్చర్యం లేదు. అది ఆయనలోనున్న దేవుడు. అది క్రీస్తులోనున్న దేవుడైయున్నాడు. ఆ దయ్యములు చచ్చుబడినవి. ఆయన మాట పలుకగా తిరిగి

మన్నెపోవుచున్న మృతులుసైతం లేచారనుటలో ఎటువంటి ఆశ్చర్యం లేదు! ఏలయనగా, ఆయనే ఆ వాక్యమైయున్నాడు.

ఆయన లాజరుతో ఇట్లన్నాడు, అప్పటికే చనిపోయి మరియు కంపుకొడుతూ, నాలుగు దినములైనది; అతని ముఖము, ముక్కు అప్పటికల్లా రాలిపోయి ఉంటుంది, "లాజరు బయటకు రమ్ము!" అప్పుడు చనిపోయిన ఆ వ్యక్తి తన పాదములపై లేచి నిలబడెను. ఎందువలన? అది దేవుడై యున్నాడు. క్రీస్తులో ఉన్నవాడు దేవుడే. మృతులు ఆయన సన్నిధిలో నిలువలేకపోయిరి. అది క్రీస్తులోనున్న దేవుడైయుండెను.

158 ఆ గాలులు, ఇప్పుడు గుర్తుంచుకొనండి, దేవుడు ఆ గాలులను సృష్టించెను; అది వాయువు. దేవుడు ఆ అలలను సృష్టించెను; అది నీరు. అయితే అపవాది వాటిలోనికి ప్రవేశించినప్పుడు, నాశనమును తీసుకువచ్చుటకు, వాడు దానిని అల్లకల్లోలం చేశాడు. దేవునియొక్క కుమారులుగా ఉండుటకే దేవుడు మానవుని సృజించెను, కానీ అపవాది వారిలోనికి ప్రవేశించినప్పుడు, చూడండి, అది సమస్యగా మారుతుంది. ఇప్పుడు, ఆ గాలిలోనికి ప్రవేశించిన అపవాది వల్లనే ఆ తుఫాను వచ్చినది. ఆ గాలిని సృష్టించిన ఆ సృష్టికర్త, "నేను నిన్ను సృష్టించిన చోటికి తిరిగివెళ్ళుము," అని చెప్పలేడా?

ఆ రోజున కొలరోడా కొండమీద నిలబడినది అదే సృష్టికర్త కాడా? [సంఘము "ఆమేన్" చెప్పుచున్నది.—సంపా.] చూశారా?

ఒక చేపను తీసుకొని మరియు దానిని విరిచి, మరొక చేపను సృష్టించినది ఆయన కాడా? వాస్తవానికి ఆయన దానిని కలిగియుండనక్కర్లేదు. ఆయన దానిని పలికితే చాలును.

ఆ ఉడుతలను సృష్టించిన సృష్టికర్త ఆయన కాడా? [సంఘము "ఆమేన్" అని చెప్పుచున్నది.—సంపా.] క్రీస్తులో ఉన్నవాడు మనలో ఉన్నప్పుడు, చూడండి ఆయన చేసిన క్రియలనే అదిప్పుడు చేయును, అదే కార్యమైయున్నది.

ఆయన మాట పలుకగా మృతులు ఆయన సన్నిధిలో నిలువలేకపోయిరి.

159 చూడండి, "మరణించారు," అని ఐదుగురి ప్రామాణిక వాగ్మూలములు మనము కలిగియున్నాము మరియు ప్రభువు దర్శనమివ్వగా వారియొద్దకు వెళ్ళి వారిని తిరిగిలేపడం జరిగినది. అటువంటి ఒకాయన ఇక్కడ కూర్చొనియున్నాడు. సరిగ్గా ఇక్కడ కూర్చొని ఉన్నప్పుడే గుండెపోటుతో పడిపోయి, ఆ వ్యక్తి చనిపోయాడు. మరియు ఈ రాత్రి ఇక్కడ సజీవముగా ఉన్నాడు; అక్కడే అతని భార్య ఉన్నది, ఆమె ఒక నర్సు. మేము వెళ్ళి చూసేసరికి అంతా అయిపోయినది, అతని కళ్ళు మూతబడినవి మరియు చనిపోయాడు. మరి ఇప్పుడు ఇక్కడ సజీవునిగా ఉన్నాడు. ఏలయనగా, "ఇక్కడ, *మనలోనున్నవాడు*, లోకములో ఉన్నవాడి కంటే గొప్పవాడు!" చూశారా?

160 ఆయన గొప్పవాడైయున్నాడు! ఆయన సృష్టికర్తయైన దేవుడు! ఆ గాలులు మరియు తుఫానులు ఆయనకు లోబడవలసియున్నవి. దయ్యములు చచ్చుబడిపోయినవి. ఆయన ప్రకృతిని సృష్టించినవాడు గనుక ప్రకృతి అంతయూ ఆయనకు లోబడినది. ఓ, మనము దాని గూర్చి ఆలోచించినప్పుడు, శరీరము గగుర్పొడుస్తుంది. అప్పుడు ఈ సంగతులను మనము అర్థం చేసుకుంటాము,

మీరు చూడండి. అదేమైయున్నది? అది మానవుడు కాదు. మానవుడు దానిని చేయలేడు; మానవుడు సృష్టిలో భాగమైయున్నాడు. చూశారా? అయితే ఆ గాలులు మరియు తుఫానులు సృష్టికర్తకే లోబడతాయి. చూశారా?

మరియు దానిని సృష్టికర్తయే చేయగలడు, "ఎట్లనగా మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటే గొప్పవాడు." కలవరమును కలుగజేయువాడు, లోకములో ఉన్నవాడై యున్నాడు. మీలో ఉన్నవాడు, ఆ గాలులను చేసిన సృష్టికర్తయైయున్నాడు. ఆయన ఆ దయ్యమును గద్దించి, ఆ గాలులలోనుండి బయటకు వెళ్ళగొట్టగలడు, మరియు అక్కడ నిమ్మలమాయెను. ఆయన దయ్యమును గద్దించి ఆ తుఫానులో నుండి బయటకు వెళ్ళగొట్టగలడు, మరియు తుఫాను ఆగిపోయెను. ఆయన సృష్టికర్తయైయున్నాడు. "మరియు మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటే గొప్పవాడైయున్నాడు." చూశారా?

161 అపవాది ఈ లోకసంబంధియైయున్నాడు. ఈ లోకము వాడికి చెందినది. అది ఎప్పుడూ వానికి చెందినదైయున్నది. "తేజో నక్షత్రమా, వేకువ చుక్కా, నీవెట్లు ఆకాశము నుండి పడితివి?" చూడండి, ఈ లోకము వానికి చెందినదైయున్నది. వాడు పరలోకము నుండి బయటకు వెళ్ళగొట్టబడినప్పుడు, వాడు తిరిగి దానియొద్దకు వచ్చెను. చూశారా?

162 "ఈ రాజ్యములన్నియూ నావి, నేను వాటితో నా ఇష్టానుసారముగా చేయుదును," అని క్రీస్తుతో చెప్పినది వాడే. అవి వాడికి చెందియున్నవి మరియు "లోకములో" ఉన్నవాడు వాడేయైయున్నాడు.

163 యోహాను ఆ శిష్యులతో ఇట్లు చెప్పియున్నాడు, "క్రీస్తువిరోధి వచ్చునని మీరు విన్నారు కదా, అది ఇదివరకే ఇక్కడ అవిధేయులైన పిల్లలలో క్రియ చేయుచున్నది. అయితే చిన్నపిల్లలారా, మీరు ఈ లోక సంబంధులు కారు. మీరు దేవుని సంబంధులైయున్నారు. మరియు మీలో ఉన్నవాడు, లోకములో ఉన్నవాడి కంటే గొప్పవాడు." అది మీలోనున్న క్రీస్తే!

164 భూమ్యాకాశములను సృష్టించినవాడు యేసుక్రీస్తులో ప్రత్యక్షపరచబడినాడు; క్రీస్తునందున్న దేవుడు, లోకమును తనతో సమాధానపరచుకొనుచుండెను.

"బ్రెన్హామ్ సహోదరుడా, ఇంతకీ ఆయన దేవుని కుమారుడే గదా," అని మీరు అంటారనుకుందాం. సరే, ఆయన నిరంతరము, నిత్యుడగు దేవుడో కాదో మనము కనుగొందాం.

165 యెహోషువా లో ఉన్నవాడు, ఆ సూర్యుని కంటెను గొప్పవాడైయున్నాడు. మరియు యెహోషువా నీవలె మరియు నావలె, పాపములో జన్మించిన ఒక మానవమాత్రుడైయున్నాడు. మరియు యెహోషువాలో ఉన్నవాడు, దేవుని ఆజ్ఞవలన పరిగెడుతున్న ఆ సూర్యుని కంటెను గొప్పవాడైయున్నాడు. ఆ సూర్యుణ్ణి వెనుకకు వచ్చి మరియు ప్రకాశించమని దేవుడు ఆజ్ఞాపించెను, మరియు అది దేవునియొక్క నియమముల చేత నియంత్రించబడి, పాలించబడుచున్నది. అయితే దేవునియొక్క ఆ నియమముల కంటెను యెహోషువాలో ఉన్నవాడు గొప్పవాడైయున్నాడు; ఎందుకనగా ఆ సూర్యునివైపు చూసి, "నీవున్న చోటే నిలువుము. మరియు చంద్రుడా నేను యుద్ధము ముగించేవరకు నీవున్న చోటనే ఉండుము" అని యెహోషువా చెప్పినప్పుడు, యెహోషువాలో ఉన్నది

స్వయంగా సృష్టికర్తయే. ఆ సూర్యుడు మరియు ఆ చంద్రుని కంటే, యెహోషువాలో ఉన్నవాడు గొప్పవాడు గనుక ఆ సూర్యుడు మరియు చంద్రుడు ఆయనకు లోబడెను. యెహోషువాలో ఉన్నవాడు!

166 మోషేలో ఉన్నవాడు, ఐగుప్తు కంటే గొప్పవాడు. ఐగుప్తు సైన్యము ప్రపంచములోనే గొప్పది, ఆ కాలములో వారు ప్రపంచమును జయించారు. అయితే మోషేలో ఉన్నవాడు ఐగుప్తు కంటెను గొప్పవాడు, ఎందుకనగా మోషే ఐగుప్తును జయించాడు. మోషేలో ఉన్నవాడు ఆ ప్రకృతికంటెను గొప్పవాడైయున్నాడు. దేవుడు తన వాక్యమును మోషేకి ఇచ్చి, "నీవక్కడికి వెళ్ళి మరియు ప్రకాశించకుండునట్లు సూర్యునికి ఆజ్ఞాపించుము" అని చెప్పాడని మీరు ఎన్నడైనా అనుకున్నారా? మరియు సూర్యుడు గాడాంధకారమాయెను! అది నిజమేనా? ఆయన మేఘములను వెనుకకు మళ్ళించి మరియు ఆ సూర్యుణ్ణి ప్రకాశింపజేయగలడు, లేదా ఆయన సూర్యుణ్ణి చీకటిగా మార్చగలడు. ఆయన దేవుడైయున్నాడు; ఆయన తనకిష్టమైన దానిని చేయగలడు మరియు విశ్వసించుచున్న బిడ్డలో ఆయన ఉండియున్నాడు! ఆమేన్. అదంతే.

167 అక్కడ ఒక్క ఈగ కూడా కనిపించుటలేదు. బహుశా అది చలికాలం కావచ్చును, అక్కడ ఈగలు లేకుండెను, కానీ దేవుడు మోషేతో ఇట్లు చెప్పెను, "వెళ్ళి నా మాటలు పలుకుము, నీవు ఏమి చెప్పవలెనో దానిని నీ మనసులో ఉంచెదను. మరియు నీవక్కడికి వెళ్ళి నేలమీద కొంత ధూళిని తీసుకొని మరియు ఆ ధూళిని గాలిలోకి విసురుము."

168 మరియు, "ఈగలు కలుగును గాక!" అని పలికెను. అప్పుడు కొన్ని గంటలలోనే దాదాపు చాలా అంగుళముల ఎత్తున ఆ నేల మీదికి ఈగలు ముసురుకున్నవి. అది నిజమేనా? అది సృష్టికర్తయైయున్నాడు!

169 అక్కడ కప్పలు ఏమియూ లేకుండెను, కావున అతడు తన కర్రను చాపి మరియు "కప్పలు కలుగును గాక!" అని పలికెను. మరియు అప్పుడు ఆ భూభాగమంతా కంపు కొట్టేంతగా అంతటా కప్పలు పోగాయెను. అది నిజమేనా?

170 అతడు ఎర్ర సముద్రము వద్దకు రాగా మరియు అది అతని మార్గములో ఉన్నప్పుడు, "ఆ సముద్రముతో మాట్లాడుము" అని దేవుడు చెప్పెను. మరియు మోషే సముద్రముతో మాట్లాడెను; మరియు స్వయంగా ఆ సముద్రము కంటెను మోషేలో ఉన్న దేవుడు గొప్పవాడైయున్నాడు. అది నిజమేనా? ఓ, మై! ఇప్పుడు మీరు చూడండి, మోషేలో ఉన్నవాడు, లోకములో ఉన్నవాని కంటెను గొప్పవాడు. మోషేలో ఉన్నవాడు, లోకములోనున్న ఎటువంటి ప్రకృతికంటెను గొప్పవాడు. అతడు ప్రకృతికి ఆజ్ఞాపించెను. దేవుడు అతనికి పలుకమని చెప్పిన ప్రతీది, అతడు పలికెను, మరియు అది ఆ ప్రకారమే జరిగెను.

171 అదే దేవుడు ఈ రాత్రి మనతో ఉన్నాడు! కేవలం మనతోనే కాదు కాని మనలో ఉన్నాడు! ఆయన మనలో ఉన్నాడని ఆయనే ఋజువుచేసాడు. "మీలో ఉన్నవాడు, లోకములో ఉన్నవానికంటె గొప్పవాడు." లోకానికి మనమెందుకు భయపడాలి?

172 ఇక్కడ ఒక రోజు వారు ఒక విధమైన డైనోసర్ యొక్క పన్ను లాంటిది కనుగొన్నారు, ఇక్కడ పైన---దానిగూర్చి మీరంతా విన్నారని నేను అనుకొనుచున్నాను; ఇక్కడ పైన నయాగరా జలపాతము వద్ద అది దొరికినది.

"అది ఆరు పౌండ్ల బరువు ఉన్నదని" వారు చెప్పారు. అది ఒక మానవునికి చెందినదని వారు చెప్తారని నేను అనుకున్నాను, అయితే చివరకు అది ఒక రకమైన పురాతన జంతువుగా వారు నిర్వచించారని నేను—నేను అనుకుంటున్నాను. బహుశా ఆ జంతువులు ఒకానొక సమయంలో భూమి మీద నివసించియుండవచ్చును. ఇప్పుడు అవి ఎక్కడున్నాయి?

సర్వశక్తుడైన దేవుడు డైనోసర్లను భూమి మీదకు రమ్మని ఆజ్ఞాపించగా రాబోయే ఒక గంటలో నలభై మైళ్ళ విస్తీర్ణంలో అవి వ్యాపించి ఉంటాయని మీకు తెలుసా? దేవుడు ఈగల చేత ఈ ప్రపంచాన్ని నాశనం చేయగలడని మీకు తెలుసా? ఆయన ఈగలు కలుగునుగాక అని పలుకగలడు. అవి చనిపోయినప్పుడు ఎక్కడికి వెళ్తాయి? ఆ ఈగకు ఏమి సంభవిస్తుంది? ఆ మిడుతకి ఏమి సంభవిస్తుంది? చలికాలం వస్తుంది, మరప్పుడు వాతావరణం సున్నా కంటెను నలభై డిగ్రీలు తక్కువ అవుతుంది; మరియు, మరుసటి వసంతకాలం రాగానే అంతటా మిడుతలు ఉంటాయి. అవి ఎక్కడి నుండి వస్తాయి? వాటిని ఉనికిలోనికి వచ్చునట్లు పలుకు సృష్టికర్త ఆయనే. ఆయన దేవుడైయున్నాడు! ప్రకృతి ఆయన మాటకు లోబడును.

173 అయితే మన సహోదరులలో చాలామంది అత్యుత్సాహంతో, దేవుడు ఫలానా కార్యమును చేయమన్నాడన్న భ్రమతో, అది కాకపోయినా గాని, అది **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** అని వారు చెప్తారు. అది జరగకపోవడానికి కారణం అదేయైయున్నది.

అయితే మీకు దానిని చెప్తున్నది నిజంగా దేవుడైనప్పుడు, అది జరగవలసియున్నది, అది ఆ విధంగానే ఉండవలసి యున్నది. చూశారా? దేవుడు దానిని పలికినప్పుడు, అది జరగవలసియున్నది.

174 మోషేలో ఉన్నవాడు, ఐగుప్తులో ఉన్నవాని కంటె గొప్పవాడు. ఫరో తనయొక్క మాంత్రిక విద్యలన్నింటితో చేయగలిగిన దేనికంటెను మోషేలో ఉన్నవాడు గొప్పవాడు. మోషేలో ఉన్నవాడు, ఆ మంత్రగాళ్ళలో ఉన్నవాని కంటె గొప్పవాడు. చూశారా? మోషేలో ఉన్నవాడు, ఆ ప్రకృతి అంతటి కంటె గొప్పవాడు.

175 గొప్పవాడు! దానియేలులో ఉన్నవాడు, ఆ సింహముల కంటెను గొప్పవాడు. ఆయన ఆ ఆకలితోనున్న సింహాలను ఆపగలడు. కావున దేనినైనా ఆపగలిగినది ఏదైనా ఒకటి ఉంటే, అప్పుడది అతడు ఆపిన దానికన్నా గొప్పదైయున్నది. అయితే ఆకలితోనున్న ఆ సింహాలు దానియేలును తినుటకు ఎగబడినాయి; మరియు దానియేలులో ఉన్నవాడు, ఆ సింహములో ఉన్నవాని కంటె గొప్పవాడు.

176 ఇప్పుడు, మొదట ఆ సింహము సృష్టించబడినప్పుడు, అది మానవునికి స్నేహంగా ఉండెను. అయితే అది ఆ విధంగా చేయునట్లు చేసేది అపవాదియే. అది నిజము. వెయ్యేండ్ల పాలనలో, తోడేలు మరియు గొర్రెపిల్ల కలిసి మేత మేయును, మరియు ఎద్దు మేయునట్లు సింహము గడ్డి మేయును, మరియు ఎద్దుతో కలిసి అవి పండుకొనును. వెయ్యేండ్ల పాలనలో అవి హాని కలిగించవు లేదా నాశనము చేయవు. అపవాది తొలగిపోవును. అయితే అవి చేస్తున్న విధానములోనే ఆ క్రూర మృగములు చీల్చుతూ, రక్కుతూ మరియు తినుచూ మరియు అటువంటివి చేయునట్లు చేసినది ఆ అపవాదియే. ఆలాగున చేయునది

సాతానుడే. అయితే దానియేలులో ఉన్నవాడు, ఆ సింహములో ఉన్నవాని కంటె గొప్పవాడు. చూశారా? ఆ ప్రవక్తలో ఉన్నవాడు, ఆ సింహములో ఉన్నవాని కంటె గొప్పవాడు.

177 ఆ హెబ్రీ పిల్లలలో ఉన్నవాడు గొప్పవాడైయున్నాడు, వారిలో ఉన్నవాడు, ఆ అగ్నిలో ఉన్నవాని కంటె గొప్పవాడు. ఎట్లనగా వారు అగ్నిలోకి విసిరివేయబడినారు; మరియు వారిలో ఉన్నవాడు, వారితో ఉన్నాడు, మరియు ఆ కొలిమి ఎప్పటికన్నా ఏడంతలు వేడిగా చేయబడినప్పుడు, ఆ అగ్ని వారిని కాల్చకుండా ఆయన కాపాడినాడు. అది నిజమేనా? ఆ హెబ్రీ పిల్లలతో ఉన్నవాడు, లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు.

178 అచ్చట నెబుకద్నెజరు, లేదా బెల్షస్సరు కూర్చునియుండెను. ఆ కొలిమిని ఎప్పటికంటెను ఏడంతలు వేడి చేయించినది నెబుకద్నెజరే అని నేననుకుంటున్నాను. అతడు అపవాది చేత ప్రేరేపించబడినవాడై, వారు దేవునియొక్క వాక్యము కొరకు నిలబడియున్నారు గనుక; ఆ ప్రజలను తీసుకొని ఈ ఏడంతలు వేడి చేయబడిన కొలిమిలో పడవేసెను, అయితే అది వారిని దహించలేకపోయెను. ఎట్లనగా షద్రకు, మేషాకు, అబేద్నగోలతో ఉన్నవాడు, ఈ లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు. నిశ్చయంగా! ఓ, మై!

179 ఏలియాలో ఉన్నవాడు, ఇత్తడి వలె మారిన ఆ ఆకాశము కంటె గొప్పవాడు, ఎందుకనగా మూడున్నర సంవత్సరాల పాటు వర్షింపని ఆ ఇత్తడి ఆకాశము నుండి అతడు వర్షమును రప్పించాడు.

ఏలియాలో ఉన్నవాడు, మరణముకంటె గొప్పవాడు. ఎట్లనగా అతడు మరణించే సమయం వచ్చినపుడు, అలిసిపోయి ఉన్న ఆ వృద్ధుడగు ప్రవక్తను దేవుడు చూశాడు. అతడు యెజెబెలును ఆమె రంగుల విషయంలో మరియు నవనాగరిక విషయములలో గద్దిస్తూ ఉండెను, మరియు అతడు అలిసిపోయాడు, కావున ఆయన హనోకునకు చేసినట్లే, ఆయన ఇతడిని కూడా గృహమునకు నడిచిపోనీయలేదు. ఆయన ఒక రథమును పంపి మరియు అతణ్ణి గృహమునకు తీసుకొనిపోయెను. ఏలియాలో ఉన్నవాడు, యెరూషలేము, యూదయ మరియు ఆ పర్వతాల్లో ఉన్నవానికంటె గొప్పవాడు. ఏలియాలో ఉన్నవాడు స్వయంగా మరణముకంటే గొప్పవాడు. ఏలియాలో ఉన్నవాడు ఆ సమాధికంటే గొప్పవాడు; ఎందుకనగా అతడు ఆ సమాధిని తప్పించుకొనెను, అతడు మరణమును తప్పించుకొనెను, మరియు అతడు ఒక రథముపై నేరుగా గృహమునకు వెళ్ళాడు. చూడండి ఆయన గొప్పవాడు, మరియు ఆయన ఏలియాలో ఉన్నాడు.

180 "ఓ, సరి, అతడు చాలా గొప్ప వ్యక్తి." అని మీరు అనవచ్చు.

181 ఒక్క నిమిషం ఆగండి! "అతడు మనవంటి స్వభావముగల మనుష్యుడే," అని బైబిల్ గ్రంథము చెప్పుచున్నది. అది నిజము. అయితే అతను ప్రార్థన చేసినప్పుడు, అతడు దేనికొరకైతే ప్రార్థన చేశాడో దానిని పొందుకున్నానని అతడు నమ్మాడు; యేసు మనతో చెప్పినది అదే, "మీరు ప్రార్థన చేయునప్పుడు, వేటిని అడుగుదురో అవి పొందుకున్నారని నమ్మినయెడల మీరు వాటిని పొందుదురు." వర్షింపకుండునట్లు అతడు ఆసక్తితో ప్రార్థన చేయగా,

మూడున్నర సంవత్సరముల వరకు వర్షం పడలేదు. చూశారా? ఏలియాలో ఉన్నవాడు, ప్రకృతికంటెను గొప్పవాడు.

182 అలాగైతే రోగులను స్వస్థపరుచు విషయమేమిటి? చూశారా? మీలో ఉన్నవాడు ఆ వ్యాధికంటే గొప్పవాడు. చూశారా? ఎందుకనగా, వ్యాధి అనేది దేవుని నియమాలకు అంతరాయం కలిగించే ఒక ఆటంకమైయున్నది. మీ జీవితముయొక్క ప్రణాళికను ఆటంకపరిచిన ఆ అపవాదికంటెను మీలోనున్న ఆ స్వస్థపరచువాడు మరియు ఆ సృష్టికర్తయే "గొప్పవాడు." "మీలో ఉన్నవాడు, లోకములో ఉన్నవాని కంటే గొప్పవాడు." చూశారా?

ఏలియాలో ఉన్నవాడు గొప్పవాడు! యెషయాలో లేదా ఆ ప్రవక్తలలో ఎవరిలోనైనా ఉన్నవాడు, కాలముకంటె గొప్పవాడు; ఎందుకనగా వారు కాలమును దాటి చూడగలిగారు. చూశారా?

183 యోబులో ఉన్నవాడు, ఆ చర్మపు పురుగులు మరియు మరణము మరియు సమాధికంటె గొప్పవాడు. ఎందుకనగా అతడు ఒక దర్శనము ద్వారా ప్రభువుయొక్క రాకడను చూసి, మరియు ఇట్లు చెప్పెను, "నా విమోచకుడు సజీవుడనియు, తరువాత ఆయన భూమిమీద నిలుచుననియు నేనెరుగుదును; మరియు ఈలాగు నా చర్మము చీకిపోయిన తరువాత కూడా శరీరముతో నేను దేవుని చూచెదను." చూశారా? యోబులో ఉన్నవాడు, మరణముకంటె గొప్పవాడు; గొప్పవాడు, ఎందుకంటే మరణము అతణ్ణి తీసుకొని వెళ్ళుటకు ప్రయత్నించినది కాని దానిని చేయలేకపోయినది. "నేను మరలా పైకి లేచెదను," అని అతడు చెప్పాడు గనుక, అది దానిని చేయలేకపోయినది. మరియు అతడు లేచాడు. దానిని చేసింది ఆయనే.

184 వినండి, దీనిపై మరింత ముందుకు వెళ్ళడానికి మనకు సమయం ఉంటే బాగుండునని అనుకుంటున్నాను. అయితే, "మీలోనున్న క్రీస్తు" అనుదాని గూర్చి ఒకరోజు నేను చెప్పినదాని విషయమై నేను మిమ్మల్ని ఒక ప్రశ్న అడగగోరుచున్నాను.

ఇప్పుడు, "నాకు కొద్దిగా వణికినట్లయినది. నేను——నేను భాషలలో మాట్లాడినాను. నేను——నేను ఆత్మలో నాట్యమాడాను." అన్నట్టి, మీరు చేసిన దేనిపైనో దానిని ఆధారపడనీయకండి; ఇప్పుడు, దానికి వ్యతిరేకమేమియు లేదు. అది సరియే, చూడండి, అయితే వాటిపై ఆధారపడకండి. చూశారా?

మీ జీవితం ఇలా ఉండాలి. [సహోదరుడు బ్రెన్హామ్ తన బైబిల్ ను తట్టియున్నాడు.——సంపా.] దీని లాగ ఉండవలెను. మీరు మరియు ఇది ఐక్యము కావలసియున్నది. చూడండి, మరియు పిదప ఇది దానంతటదే ప్రత్యక్షపరుచుకుంటుంది. చూశారా?

185 ఇప్పుడు, ఈ రాత్రి షేక్ స్పియర్ యొక్క ఆత్మ మీలో నివసిస్తుందని, ఆ షేక్ స్పియర్ మీలో నివసిస్తున్నాడని హృదయపూర్వకంగా మీరు చెప్పినయెడల ఏమగును? మీరు ఏమి చేస్తారో మీకు తెలుసా? మీరు షేక్ స్పియర్ క్రియలను చేస్తారు. మీరు, మీరు కవితలను రచిస్తారు మరియు నాటకములను మరియు మొదలుగునవి సృష్టిస్తారు. ఎందుకనగా షేక్ స్పియర్ అటువంటి ఒక కళాకారుడు, ఒక కవి, ఒక గొప్ప రచయితైయున్నాడు. ఇప్పుడు, షేక్ స్పియర్

మీలో నివసించినయెడల షేక్ స్పియర్ చేసే పనులను మీరు చేస్తారు. అది నిజమేనా?

186 బీతోవెన్ మీలో నివసించినయెడల ఏమగును? బీతోవెన్ మీలో నివసిస్తే ఏమౌతుంది? మీరు ఏమి చేస్తారో మీకు తెలుసా? మీరు ఆ గొప్ప సంగీత దర్శకుడైన బీతోవెన్ వలె పాటలు వ్రాస్తారు. మీరు బీతోవెన్ జీవమును కలిగియుంటారు గనుక, మీరు బీతోవెన్ వలె పాటలు వ్రాస్తారు. మీరు మరలా బీతోవెన్ యొక్క అవతారం అవుతారు. బీతోవెన్ మీలో నివసించినయెడల, బీతోవెన్ యొక్క జీవము మీలో ఉంటుంది గనుక మీరు బీతోవెన్ చేయు పనులనే చేస్తారు. అది నిజమేనా?

187 అయితే, మీలో ఉన్నవాడు క్రీస్తేయున్నాడు! మరియు క్రీస్తు మీలో ఉన్నయెడల, క్రీస్తు మీలో జీవించుచున్నయెడల, అప్పుడు క్రీస్తు చేయు క్రియలను మీరు చేయుదురు. ఆయన అట్లు చెప్పెను. యోహాను సువార్త 14:12, "నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును," అది మీరు క్రీస్తులో ఉన్నప్పుడు, లేదా క్రీస్తు మీలో నివసించినప్పుడైయున్నది. అయితే, క్రీస్తు వాక్యమైయున్నాడు. అది నిజమేనా? మరియు ఆ వాక్యము ఆయన యొక్క ప్రవక్తల వద్దకు వచ్చును. చూశారా? మరియు క్రీస్తు మీలో జీవించినయెడల, క్రీస్తుయొక్క కార్యములు మీ ద్వారా జరుగును, క్రీస్తుయొక్క జీవము మీ ద్వారా జీవించబడును. ఒక షేక్స్పియర్ లేదా బీథోవెన్ లేదా——లేదా వేరెవరైనా మీలో జీవించినప్పుడు జరిగినట్లే; ఆయన చేసిన క్రియలు, ఆయన జీవించిన జీవితం మరియు ప్రతీది, మీలో జీవించును.

188 అది ఆయన జీవమైతేనే! కాని మీరింకనూ మీ స్వంత జీవితాన్ని జీవిస్తున్నయెడల, అప్పుడు మీరు మీ స్వంత క్రియలనే చేస్తారు. చూశారా? అయితే క్రీస్తు మీలో ఉండి, క్రీస్తుయొక్క జీవం మీలో నివసిస్తున్నయెడల, అప్పుడు, "మీలో ఉన్నవాడు, లోకములో ఉన్నవానికంటె గొప్పవాడైయున్నాడు." దేవుని వాగ్దానమును గూర్చి మీ సందేహములు మరియు నిరాశలు మీలో ఉన్నయెడల అప్పుడు క్రీస్తు అచ్చట లేడని అర్థం; చూడండి, అది కేవలం మీయొక్క ఉద్రేకమైయున్నది. కాని ఆ జీవము, క్రీస్తు మీలో జీవించుచున్నయెడల, ఆయన వాక్యమును ఆయన గుర్తిస్తాడు మరియు ఆయన వాగ్దానమును ఆయన నెరవేర్చుతాడు. చూశారా? ఆయన నెరవేర్చుతాడు.

189 "మీరు ప్రార్థన చేయునప్పుడు వేటిని అడుగుదురో అవి దొరకినవని నమ్మినయెడల మీరు వాటిని పొందెదరు. మీరు ఈ కొండను చూచి, 'నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుదువుగాక' అని మీ హృదయములో సందేహింపక మీరు చెప్పినది జరుగునని నమ్మినయెడల మీరు చెప్పినది మీరు పొందెదరు. తండ్రి దేనిని చేయునో నేను దానినే చేయుదును. తండ్రి ఏది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును ఆలాగే చేయును." చూశారా? మరియు ఆయన ఏమి చేయవలెనన్న దానిని తండ్రి చూపించినప్పుడు; ఆయన ఎటువంటి వైఫల్యము లేకుండా అక్కడకి వెళ్ళి, "కలుగును గాక" అని పలికెను మరియు అది జరిగెను.

మరియు అదే క్రీస్తు మీలో జీవించుచున్నాడు. అది మనలో జీవిస్తున్నది. అప్పుడు ఆయన చేసిన క్రియలు మనము చేస్తాము, ఎందుకనగా క్రీస్తు వాక్యమైయున్నాడు మరియు వాక్యముయొక్క వాగ్దానం మీకు స్వస్థతను తీసుకువచ్చును. మీరు దానిని నమ్ముచున్నారా? [సంఘము "ఆమేన్" అని చెప్పుచున్నది.—సంపా.] నిశ్చయంగా!

190 "నేను మిమ్మును ఆదరణ లేనివారిగా విడిచిపెట్టను" అని ఆయన చెప్పెను. కొద్దిసేపటి క్రితం నేను ప్రార్థిస్తుండగా అడిగాను, మత్తయి 24 లో చూడండి లేదా మత్తయి సువార్త 28:20. చూశారా? ఆయన ఇట్లు చెప్పెను, "నేను మీవద్దకు వత్తును, మీలోను ఉందును." నేను అనగా పరిశుద్ధాత్మ రూపములో ఉన్న క్రీస్తు అనే ఆ వ్యక్తి, "వచ్చి మరియు మీలో నివసించును. అప్పుడు మీరు మీ సొత్తు కారు—మీరు ఇక ఎంతమాత్రము మీ సొత్తు కారు. నేను మీలో ఉందును మరియు మీలో ఉన్నవాడు, లోకములో ఉన్నవానికంటె గొప్పవాడు." చూశారా? "ఆయన నిన్నా, నేడు మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు," అని హెబ్రీ పత్రిక 13:8 చెప్పుచున్నది.

191 నోవహులో ఉన్నవాడు ఆ జలముల తీర్పుకంటె గొప్పవాడు.

మరియు మీలో ఉన్నవాడు ఆ అగ్నియొక్క తీర్పులకంటె గొప్పవాడు. చూశారా? మీలో ఉన్నవాడు గొప్పవాడు, ఎందుకనగా ఆయన తీర్పునకై వెల చెల్లించెను మరియు మీ కొరకు ఆ తీర్పును జయించియున్నాడు. చూశారా? దాని విషయమై ఇక ఎటువంటి భయము లేదు. చూడండి, మీరు లోపల ఉన్నారు. అవునండీ.

నోవాహులో ఉన్నవాడు, ఆ అవిశ్వాసపు లోకమునకు తీర్పు తీర్చిన ఆ జల ప్రళయముకంటె గొప్పవాడు. ఎందుకనగా నోవహు విశ్వాసముంచియున్నాడు. మరియు తనతో మాట్లాడిన ఆయనను నమ్మినవానిలో ఉన్నవాడు, ఈ లోకంలో ఉన్నవాని కంటె గొప్పవాడు. దేవునియొక్క వాక్యము ఆ న్యాయతీర్పు కంటెను గొప్పదైయుండెను గనుక నోవహు దానిని తప్పించుకున్నాడు మరియు అతడు ఆ తీర్పులకుపైగా కొనిపోబడినాడు.

"గొప్పవాడు!" మనము కొంతసేపు ఈ అంశంపైనే ఎలా మాట్లాడుకోవచ్చుకదా! చూశారా?

192 తన గొర్రెను దొంగిలించిన ఆ ఎలుగుబంటి కంటెను దావీదులో ఉన్నవాడు గొప్పవాడైయున్నాడు. తన గొర్రెపిల్లలలో ఒక దానిని పట్టుకుపోయిన ఆ సింహముకంటెను, దావీదులో ఉన్నవాడు గొప్పవాడైయున్నాడు. శత్రువైయున్న ఆ గొలియాతుకంటె దావీదులో ఉన్నవాడు గొప్పవాడైయున్నాడు. దాదాపు పన్నెండు లేదా పద్నాలుగు అడుగుల ఎత్తు కలిగి, పద్నాలుగు-అంగుళముల పొడవు వ్రేళ్ళు కలిగియుండి; నేతగాని దోనెవలెనున్న ఈటెతో; మరియు రెండు లేదా మూడు అంగుళముల మందము గల ఇత్తడి కవచమును కప్పుకొని ఆ గొప్ప ఫిలిష్తీయుడు అచ్చట నిలబడియున్నాడు. అయితే వాడిలో ఉన్నదాని కంటె, దావీదులో ఉన్నది గొప్పదైయున్నది.

అతడు శక్తివంతమైన కండరములు గలవాడు. అతడొక యోధుడైయున్నాడు. వాడు దావీదును తన ఈటెతో పొడిచి పైకి వ్రేలాడదీసి, మరియు పక్షులకు ఆహారముగా వేయుదునని చెప్పెను.

193 మరియు దావీదు ఇట్లనెను, "నీవొక ఫిలిష్తీయుడిగా, ఒక ఫిలిష్తీయ నామములో నన్నెదుర్కొనుటకు వచ్చుచున్నావు. నీవు ఆ ఫిలిష్తీయ దేవత పేరట నన్ను శపించుచున్నావు." మరియు ఇంకా ఇట్లన్నాడు, "నీవు నీ బలమును గూర్చి గొప్ప చెప్పుకొనుచున్నావు మరియు నీవు కవచము ధరించుకొని ఒక ఈటెను పట్టుకొని నన్నెదుర్కొనుచున్నావు. అయితే నేను మాత్రం ప్రభువైన దేవుని నామమున నిన్ను ఎదుర్కొనుచున్నాను, మరియు ఈనాడు నేను నీ భుజములపై నుండి నీ తలను తెగవేతును." మరియు అతడట్లే చేసెను, ఎందుకనగా అటువంటి ధైర్యం కొరకు దావీదును ప్రేరేపించినవాడు గొప్పవాడైయున్నాడు.

194 మీలో ఉన్నవాడు, ఆ చక్రాలకుర్చీ కంటె గొప్పవాడు. మీలో ఉన్నవాడు, రోగులను మోసుకెళ్ళే ఆ మంచం కంటె గొప్పవాడైయున్నాడు. మీలో ఉన్నవాడు, ఆ క్యాన్సర్ కంటె గొప్పవాడు. మీలో ఉన్నవాడు, మీకున్న ఆ వ్యాకులము కంటె గొప్పవాడు. అపవాది మీపై మోపు దేనికంటెను, ఆయన గొప్పవాడు. "మీలో ఉన్నవాడు, లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు." ఆయన గొప్పవాడు! అవునండీ!

దావీదులో ఉన్నది ఏదో, అది గొప్పదైయున్నది; దావీదులో ఉన్నది దేవుడే!

195 మనలో ఉన్నది క్రీస్తేయైయున్నాడు. మన కొరకు ప్రతీ శత్రువును జయించినవాడు ఆయనే. ఆయన ఇక్కడ భూమి మీద ఉన్నప్పుడు, ఆయన పాపమును జయించాడు, ఆయన వ్యాధిని జయించాడు, ఆయన మరణమును జయించాడు, ఆయన పాతాళమును జయించాడు, ఆయన సమాధిని జయించాడు, మరియు ఇప్పుడు, ఆయన జయశీలునిగా మనలో జీవించుచున్నాడు! ఆయన వ్యాధిని, పాతాళమును, మరణమును, సమాధిని జయించి, మరియు వాటన్నిటినుండి మనలను స్వతంత్రులగా చేయడానికి మనయొద్దకు వచ్చియున్నాడు. మీలో ఉన్నవాడు, మీపై ఈ బుకాయింపులను మోపువాడి కంటె గొప్పవాడు. అవునండి! "మీలో ఉన్నవాడు, లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు."

196 ఆ విధంగానే ఈ అద్భుతాలు జరుగుతాయి. ఆ విధంగానే ఆ రోజు గాలితుఫాను ఆగిపోయినది. ఒక మానవమాత్రుడు దానిని చేయగలడా? లేదండి. అది అసాధ్యయం. నేను ఏడుస్తూ అక్కడ నిలబడినప్పుడు, మరియు ఆ గాలులు బలంగా వీచుచుండగా, మరియు...

ఇక్కడ ఉన్నవారిలో, ఎంతమంది అక్కడ ఉన్నారు? మీ చేతులు ఎత్తినయెడల మేము చూసెదము. అప్పుడు ఆ సమయములో కొలరాడోలో ఉన్నవారంతా మీ చేతులు పైకెత్తండి. అది సరియే. అప్పుడు సహోదరుడు ఫ్రెడ్ ఒక్కడే అక్కడ ఉన్నాడని నేననుకొనుచున్నాను. బహుశా సహోదరుడు మన్ ఇక్కడ ఉన్నాడని నేననుకొనుచున్నాను, కాని అతడు...అతడు సహోదరుడు ఇవాన్స్ కాదా? ఆ సమయములో సహోదరుడు ఇవాన్స్ ఉండియున్నాడు. అవునండీ. సరి. మరియు, అవునండీ.

197 గమనించండి. అది సత్యము కాదా? అది ఆ విధంగానే జరిగింది కదా? వర్షము ఆగిపోయినది, మరియు ఆ గాలులు వీచడం ఆగిపోయినది. అదేమైయున్నది? నా మాట చొప్పున జరిగినదా? కాదండి! అట్లు చేయమని ఆయన నాతో చెప్పియున్నాడు గనుక అది జరిగినది. మరియు మనలో ఉన్నవాడు, ఎటువంటి ప్రకృతి కంటెను గొప్పవాడైయున్నాడు. ఆ సముద్రముపై అలలను నిమ్మళపరచి, ఆ గాలులను వాటి స్థలమునకు పంపించినది అదే దేవుడు కదా? సూర్యుడిని చీకటి కమ్మునట్లు చేయగలిగి, మరదే సూర్యున్ని ప్రకాశించునట్లు చేయగలిగినవాడు ఒక్కడే కదా? సరి, "మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు." చూశారా? అది సరియే.

198 యోహాను సువార్త14:12 లో "నేను చేయు క్రియలు, మీరును చేయుదురు." అని చెప్పబడినది, అది దేవునియొక్క వాగ్దానమైయున్నది గనుక ఇప్పుడు అందునుబట్టియే, ఈ నిజమైన అద్భుతములు చేయబడుచున్నవి. ఆ గాలులను మరియు అలలను నిమ్మళపరచిన ఆ క్రీస్తే వాటియొక్క సృష్టికర్తయైయున్నాడు. ఆయన అప్పుడెంత సృష్టికర్తయైయున్నాడో, ఇంకనూ అంతే సృష్టికర్తగా ఉన్నాడు. ఆయన నిన్నా, నేడు మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు.

ఆయన రోగులను స్వస్థపరిచి మరియు పాపమును నాశనము చేసి దానంతటిని మీకొరకు మార్చివేసెను మరియు మీతో నివాసము చేయుటకు మీవద్దకు వచ్చెను. ఆయన వచ్చి మరియు మనలో నివాసము చేయుటకే వీటన్నింటిని జయించెను. ఆయన ఇదివరకే వీటన్నంటిని జయించిన, ఆ జయశీలుడైయున్నాడు; లేఖనములలో దానిని నిరూపించి, తిరిగి వచ్చి మరియు సమస్తమును జయించి మరియు ఆయన అదే దేవుడని మీకు నిరూపించియున్నాడు. మరియు పందొమ్మిది వందల సంవత్సరముల తర్వాత, ఆ మరణమును, పాతాళమును, వ్యాధిని, మరియు ఆ సమాధిని జయించిన ఆయన, అప్పుడు చేసినట్లే ఇంకను చేయుచూ ఇక్కడ మన మధ్యనున్నాడు!

199 ఈ "ఆయన" అంటే, ఈ క్రీస్తే, మీలో ఉన్నవాడు ఆయనే. ఆయన క్రీస్తైయున్నాడు. యోహాను చెప్పినట్లు, "మీలో ఉన్నవాడు, లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు." అది క్రీస్తే! ఆయన ఈ లోకములో ఉన్నదానంతటి కంటెను గొప్పవాడు, ఎందుకనగా ఆయన లోకమును జయించియున్నాడు, మరియు ఆ కార్యములన్నింటి కంటెను ఆయన గొప్పవాడు, ఎందుకనగా ఆయన దానంతటిని మనకొరకు జయించియున్నాడు. "అయినను మనలను ప్రేమించి మరియు తనను తాను మనకు అప్పగించుకున్నవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము," తద్వారా ఆయన నిన్నా, నేడు మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడని మనకు నిరూపించుకొనుటకు, ఆయన తిరిగివచ్చి మరియు మనద్వారా తన కార్యములను చేయునుగాక.

ఆయన భూమి మీద ఉన్నప్పుడు, ఆయన ఆ ప్రజల మధ్య నిలబడియుండగా, తానే మెస్సీయ అని ఆయన నిరూపించెను. వారి హృదయాలోచనలను ఆయన వివేచించగలిగెను. మరియు, "ఆయన ఒక ప్రవక్తయైయుండును," అని మోషే చెప్పెనని పరిశుద్ధ గ్రంథం చెప్పుచున్నది. అది నిజమేనా? ఆయన హృదయ రహస్యములను ఎరిగియున్నాడు. ప్రజలు ఎటువంటివారో ఆయనకు తెలియును. వారి సమస్య ఏమిటో ఆయనకు తెలియును. అది చేయబడుటను మనము

చూశామా? [సంఘము “ఆమేన్” అని చెప్పుచున్నది.—సంపా.] ఎన్నోమార్లు మనం చూశాము!

200 నేరుగా మరణించిన స్థితి నుండే మృతులు తిరిగి లేపబడుటను మనం ఎరిగియున్నాము. వారిలో కొందరు చనిపోయి ఒకటిన్నర దినము అయినది. సరి, ఉదయము చనిపోయిన వారిని ఆ రాత్రి తీసుకొని, మరియు రాత్రంతా ప్రయాణము చేసి మరునాడు దాదాపు మధ్యాహ్న వేళలో, లేదా కొద్దిగ ఆలస్యంగానే ఆ గుడారము వద్దకు తీసుకొని వచ్చిరి. చనిపోయి, చల్లబడిపోయిన ఒక చిన్నబిడ్డ తన తల్లి కౌగిట్లో ఉండియున్నది. మరియు ప్రభువైన దేవుడు జీవవాక్యమును పలుకగా ఆ బిడ్డ వెచ్చదనం పొందుకొని మరియు ఏడ్వటం మొదలుపెట్టెను; తిరిగి తన తల్లి చేతులకు అప్పగించబడెను.

201 అక్కడ నిలబడియున్న శ్రీమతి స్టడ్ క్లేవ్ అది జరుగుటను చూసెను. ఆ కారణము చేతనే ఆమె తన బిడ్డ కొరకై అంతగా ఏడుస్తూ, నన్ను జర్మనీకి రమ్మని కోరినది. కాని ప్రభువు ఇట్లు చెప్పెను, “అది నా హస్తము; నీవు దానిని తిరస్కరించవద్దు.” చూడండి, అది మీకు బాగా తెలిసినదే.

ఆయన మోషేతో మాట్లాడినప్పుడు, “ఈ బండతో మాటలాడుము,” దానిని కొట్టవద్దు, అని చెప్పెను. కొట్టవద్దు, కాని “మాట్లాడుము” అని దాని అర్థం. చూడండి. ఆయన ఏమి చేయమని చెప్పాడో దానికి మీరు విధేయత చూపవలసియున్నది. “అయితే ఏ మనుష్యుడును తనంతట తాను ఏమియూ చెయ్యలేడు,” అతడు మొదటిగా దేవునియొద్ద నుండి దానిని వినవలసియున్నది.

202 ఇప్పుడు ఆయన జీవించియుంటాడని దేవునియొక్క వాక్యము వాగ్దానము చేసెను. మరియు ఆయన జీవించియున్నాడు గనుక మీరును జీవించుదురు. “నేను చేయు క్రియలు మీరును చేయుదురు, అవే కార్యములు, అయితే మరిన్ని మీరు చేయుదురు, ఎందుకనగా నేను తండ్రియొద్దకు వెళ్ళుచున్నాను.” అని ఆయన వాగ్దానం చేసియున్నాడు. ఆయన సమస్తమును జయించియున్నాడు. దానిని ఆపినది ఆయనే...

ఆ ఉడుతలను కలుగజేసినది ఆయనే. అది రెండుసార్లు జరిగినది. చార్లీ, మీ స్థలములో ఒకసారి అది జరిగినది. మరియు సహోదరుడు ఫ్రెడ్ సహోదరుడు బ్యాంక్స్, మరి వారు మాతో ఉన్నప్పుడు ఒకసారి ఇక్కడ అది జరిగినది.

203 జర్మనీలో ఒకసారి పదిహేనుమంది మంత్రగాళ్ళు నా ఇరువైపులా నిలబడినప్పుడు అది జరిగినది. ఇట్లనెను...బిల్లీ మరియు సహోదరుడు ఆర్గన్ బ్రైట్, నన్ను చూడటానికి వారికి అనుమతివ్వలేదు గనుక, అప్పుడు, “సరి, మేము ఈ గుడారమును ఎగిరిపోవునట్లు చేసెదము.” అని అతన్నాడు. మరియు వారక్కడ కూర్చొని, మంత్రాలు జపిస్తూ, వారి దేవుడైన అపవాదిని పిలవసాగిరి, మరియు ఇదిగో వాడు ఒక తుఫానును తీసుకొనివచ్చాడు. దాదాపు ముప్పై, నలభై వేలమంది జర్మన్లు అచ్చటనున్నారు, మరియు ఆ గుడారము పైకి క్రిందికి ఆ విధంగా ఎగరసాగినది.

పిదప వారు ఒక కత్తెరను తీసుకొని ఒక ఈకను కత్తిరించారు మరియు దానిని ఈ విధంగా గురిపెట్టారు. వారి మంత్రాలన్నింటిని జపిస్తూ మరియు వారు ఆ

మూడు పవిత్ర మాటలు అని చెప్పే, “తండ్రీ, కుమార, పరిశుద్ధాత్మ; లు-లు-లు-లు-లు-లు!. తండ్రి, కుమార, పరిశుద్దాత్మ; లు-లు-లు!” అని చెప్పసాగారు.

204 ఆ విధంగా చేయుచుండగా మరి నిజంగానే ఆ తుఫాను వచ్చినది. నిశ్చయంగా. “వాడు ఆకాశ శక్తులయొక్క అధికారియైయున్నాడు.” వాడు సాతానుడు. మరియు వారు ఆ తుఫానును రప్పించారు. మరియు ఇప్పుడు, ఆ పెద్ద గుడారము, చెక్కలతో కట్టబడి దానిపైన కేవలం డేరా తో ముడివేయబడి అక్కడ ఉండియున్నది. ఓ, మై, అది ఒక పట్టణమును కప్పివేయగలదు. అయినాగానీ ఆ గాలి దాని క్రిందకు వచ్చి మరియు దానిని ఆ విధంగా పైకి లేపినది. ఆ గాలి, మరియు మెరుపులు ఆ విధంగా చెదరగొడుతున్ననూ, నేను మాత్రం ఆపకుండా ప్రసంగిస్తూనేయున్నాను.

205 మరియు ఓ, వారు మాత్రం ఇంకా మంత్రముగ్ధులైపోవుచూ, ఆ మూడు చిన్న పవిత్ర మాటలను పలుకుతూ, “ఆ మూడు గొప్ప పవిత్ర మాటలు: తండ్రీ, కుమార, పరిశుద్ధాత్మ,” అని ఇరువైపులా చెప్పుచూ ఆ విధంగా కొనసాగించారు. పిదప వాడు అక్కడ దయ్యముల చేత చుట్టబడి మరియు సాగిలపడటాన్ని నేను చూశాను, కానీ వాడు బంధించబడిలేడు.

206 మరియు సహోదరుడు లాస్టర్ తో, “దీనిని అనువదించవద్దు.” అని అన్నాను.

207 “సహోదరుడా ఆర్గన్ బ్రైట్, కేవలం ప్రార్థించుము.” అని నేను చెప్పాను.

208 “ప్రభువైన దేవా, భూమ్యాకాశములకు సృష్టికర్తా, నీవే నన్నిక్కడికి పంపించావు. నీవు నన్ను ఇక్కడికి పంపితివి గనుక, ప్రభువైన యేసుక్రీస్తు నామములో ఈ జర్మను నేల మీద నేను అడుగుపెట్టాను. మరియు ఈ ప్రజలయొక్క రక్షణార్ధమై నేను అభిషేకించబడి ఇక్కడికి పంపించబడియున్నాను గనుక ఆ మేఘమునకు నాపై ఎటువంటి అధికారము లేదు. దానికి లేదు.”

“ఇక్కడి నుండి వెడలిపొమ్మని యేసు నామములో నీకు ఆజ్ఞాపించుచున్నాను.”

209 మరియు ఆ ఉరుములు, ఢమా! ఢమా! ఢమా! మని, “గర్ ర్ ర్ ర్ ర్,” మంటూ నేరుగా ఆ గుడారము మీదుగా వెనకకు వెళ్ళిపోయెను; మరియు సూర్యుడు ప్రకాశించెను.

210 పది నిమిషాలలో, దాదాపు పదివేలమంది దేవుని శక్తిని చూచుటకు ఆ వేదిక చుట్టూ చేరి కృపకొరకు కేకలుపెట్టారు. ఎందువలన? “మీలో ఉన్నవాడు, లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు.” చూశారా?

211 “మీలో ఉన్నవాడు, లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు.” ఆ విషయంలోని శ్రమలను చూడండి, ఓ, సహోదరుడా, సహోదరీ, మనకు ఒక్క బాధయైనా లేదు. ఈ గొప్పతనమంతా దేవుడే, మరియు ఆయన మీలో ఉన్నాడు. దానిని మీరు నమ్ముచున్నారా? [సంఘము “ఆమేన్” చెప్పుచున్నది.—సంపా.]

212 ఇప్పుడు నేను సమయం దాటిపోయాను. తొమ్మిది దాటి దాదాపు పావుగంట గడిచినది. మరియు ఈ ప్రజలు చాలా దూరం కారు నడుపుకొని వెళ్ళాలని నాకు తెలియును.

ఒక క్షణం మన శిరములు వంచుదాము.

213 ఓ తండ్రివైన దేవా, కొలరోడా గూర్చి నీవు ఎరిగియున్నావు. ఈ సంగతులు సత్యమేనని నీవు ఎరిగియున్నావు. ఆ చిత్రపఠములు మరియు పరిశుద్ధాత్మక్రియలను గూర్చిన శాస్త్రీయ ఋజువంతటి తర్వాత, ఈ ప్రజలు తెలుసుకొనునట్లు, నీ మహిమార్థమై నేను వీటిని చెప్పుచున్నాను. మరియు ప్రభువా, నీవు ఎరిగియున్నావు---దానిని నీవు వాగ్దానము చేసినందుకేనని, ఎప్పటిలాగే ఈ ప్రజలకు నేను తేటపరిచాను. మరియు నీవు సజీవుడవనియు మరియు నిన్నా, నేడు, నిరంతరం ఒక్కటే రీతిగా ఉన్నావనియు ఎవరి ద్వారానైతే నిన్ను నీవు నిర్ధారించుకోగలవో అట్టివాని కోసం వెదక ప్రయత్నించుచు నీవిక్కడ ఉండియున్నావు. ప్రభువా, మా పట్ల కనికరముగలిగి, మాకు మార్గదర్శిగా ఉండి మా ఆలోచనలను నీవే నిర్దేశించమని నేను నిన్ను వేడుకొనుచున్నాను.

214 వ్యాధి మరియు బాధలు కలిగియున్నవారు ఇక్కడ కూర్చొనియున్నారు. బహుశా, వారికి, నీ వద్ద నుండి సహాయము రానియెడల చనిపోవువారు కూడా ఇక్కడున్నారు. వారిలో చాలామందికి వైద్యుల ద్వారా ఇక ఎటువంటి సహాయము అందక బహుశా మార్గాంతమున ఉండియున్నారు. నీవే దేవుడవు మరియు నీవు నిన్నా, నేడు, నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నావు. మరియు నీ ప్రసన్నత ఇచ్చట ఉండియున్నది.

215 మరియు ప్రభువా, దానిని మేము ప్రస్తావించినట్లే ఈ మూడవ ఈడ్పు ఏమైయుండునో మాకు తెలియదు. ఏమిటో నాకు తెలియదు. కాని ఒక సంగతి మాకు తెలియును, అదేదనగా, ఆ మొదటి ఈడ్పు పరిపూర్ణతయై యున్నది. అది ఐదు గనుక ఆ రెండవ ఈడ్పు కృపయై యున్నది.

మరియు దేవా, "మీలో ఉన్నవాడు!" అని చెప్తూ, ఈ సంగతులు చెప్పబడిన తరువాత ఈ రాత్రి నిన్ను నీవు మాకు బయలుపరచుకోవలసిందిగా నేను ప్రార్థించుచున్నాను. మరియు, "నేను చేయు క్రియలు మీరును చేయుదురు," అని నీవు చెప్పియున్నావు మరియు తండ్రి నీకు చూపించనంతవరకు నీవేమియు చేయవని చెప్పియున్నావు.

216 మరియు అపోస్తులుడైన పేతురు ఎవరో, అతని తండ్రి పేరు ఏమిటో నీవు చెప్పగలిగినప్పుడు నీవేమి చేశావో మేము చూసియున్నాము. అతనియొక్క పని ఏమిటో, అతనక్కడికి ఎలా వచ్చాడో, అంతకుముందు అతను ఎక్కడ ఉన్నాడు, ఏమి చేశాడు అన్నది నీవు నతానియేలుతో చెప్పియున్నావు. ఆ బావినొద్దనున్న స్త్రీతో, ఆమె పాపముల గూర్చి మరియు ఈ ఆరుగురు పురుషులతో వ్యభిచారములో జీవిస్తూ ఆమె ఎట్లుండినదనియు, నీవు చెప్పియున్నావు; ఆమె ఐదుగురిని కలిగియున్నది మరియు ఇప్పుడున్న వాడు ఆమె పెనిమిటి కాడని నీవు చెప్పియున్నావు. నీవింకను అదే దేవుడవైయున్నావు. నీవు చెప్పావు---

217 బర్తిమయి తన అంధత్వపు స్థితిలో అచ్చట నిలబడియున్నాడు; మరైనాగానీ, ఆ యెహోవాయే ఈ యేసుక్రీస్తుయొక్క కుమారత్వములో ప్రత్యక్షపరుచుకున్నయెడల, తన ఆర్తనాదాన్ని ఆయన తెలుసుకోగలడని చూడగలిగేంత దృష్టిని తన హృదయములో కలిగియున్నాడు. అతను, "దావీదు కుమారుడా, నన్ను కరుణించుము!" అని కేకలు వేసినాడు. మరియు అది నిన్ను ఆపివేసినది, మరియు ఓ తండ్రీ, అతని విశ్వాసమే అతడిని కాపాడినదని చెప్పుచూ, నీవు వెనుకకు తిరిగి అతడిని స్వస్థపరిచినావు.

218 రక్తస్రావము వలన మరియు జీవములోని మార్పు చేత రక్తహీనత ఏర్పడిన ఆ చిన్న స్త్రీ అచ్చట ఉండెను. ఎన్నో ఏండ్లుగా అది ఆగిపోలేదు గనుక ఆమె కలిగియున్న డబ్బంతయు వైద్యులకు వ్యయము చేసుకొనెను మరియు ఎవరును ఆమెకు సహాయము చేయకపోయిరి. నీవు యాయీరు ఇంటికి వెళ్ళు దారిలో, నీవు అక్కడ గలలీయ వద్ద ఒక మనుష్యునితో మాటలాడుచుండగా, నీ కూటములలో ఒక దానికి ఆమె హాజరైనది. దాని వెనుక ఎటువంటి లేఖనము లేకున్నను, ఈ చిన్న స్త్రీ తన హృదయంలో ఇట్లనుకున్నది, "నేను ఆయన వస్త్రపుటంచును తాకగలిగితే చాలు, నేను-నేను బాగవుతానని నేను నమ్ముచున్నాను." మరియు ఆమె నిన్ను తాకినప్పుడు, ఆమె కోరుకున్నది జరిగెను. మరియు ఆమెకు ఏమి కావలెనో వివరించి, ఆమె విశ్వాసమే దీనిని చేసినదని ఆమెతో నీవు చెప్పితివి, మరియు ఆమె బాగయినది.

219 ఉన్నత స్థలమున కూర్చుని, మా కొరకు విజ్ఞాపనలు చేయుటకు నీవు సదా జీవించుచున్న ప్రధాన యాజకుడవని వాక్యములో మాకు చెప్పబడినది. మరియు ఈ సమయంలో కూడా నీవు మా ప్రధాన యాజకుడవైయుండి, మా బలహీనతలందు మాతో సహానుభవము గలవాడవైయున్నావు. ప్రభువైన దేవా, ఈ రాత్రి ప్రతీ వ్యక్తికీ...ఈ రాత్రి ఆ గొప్ప ప్రధాన యాజకుడవైన నిన్ను తాకి మరియు స్వస్థతను పొందుకునే భాగ్యమును అనుగ్రహించండి. దేవునియొక్క మహిమార్థమై, దీనిని నేను యేసు నామములో అడుగుచున్నాను. ఆమేన్.

220 ఇప్పుడు నేను...ప్రార్థనా కార్డులు ఉన్నాయా? నేను—నేను బిల్లీతో వద్దని చెప్పాను...ఎవరి వద్దనైనా ప్రార్థనా కార్డు ఉన్నదా? సరి, అది మంచిది, వాటిని పంచవద్దని నేను తనకు చెప్పాను. బహుశా కొంచెం ఎక్కువ సమయాన్ని తీసుకుంటానని నేను అనుకున్నాను, ఎట్లనగా నేను...ఓ, నేను ఎక్కువసేపు మాట్లాడతాను. అయితే గమనించండి, చూడండి, "నేను ఎనిమిదిన్నరకు ముగించడానికి ప్రయత్నిస్తాను," అని నేను చెప్పినప్పుడు మీరు నవ్వారని మీరు నాతో చెప్పారు. అయితే నేను—మీరు దేనిగురించి మాట్లాడుచున్నారో మీకు తెలియునని నేను ఎరుగుదును. నేను—నేను...కాని నేను—నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. చూశారా?

221 ఏమిటి, స్నేహితుడా, నేను ఏమి చేయడానికి ప్రయత్నిస్తున్నానంటే, "సహోదరుడు బ్రెన్హామ్ దీనిని చేశాడు" అని ఎవ్వరూ ఎన్నడూ చెప్పకుండునట్లు నేనెల్లప్పుడు ప్రయత్నించాను. సహోదరుడు బ్రెన్హామ్ ఏమియూ చేయలేడు. చూశారా? అది యేసు క్రీస్తే. మరియు నాలో ఉన్నవాడే, మీలోను ఉండియున్నాడు. మీరు కేవలం నమ్మవలసియున్నది. అది నిజమే కదా? చూశారా? మీలో ఉన్నవాడు, మీ వ్యాధి కంటెను గొప్పవాడు.

222 ఇప్పుడు మీ శరీరములో బలహీనులైయుండి, నన్ను ఎరుగకయున్నను, ఆ ప్రధాన యాజకుని తాకగల విశ్వాసం మీకున్నదని నమ్మే ప్రజలు ఎంతమంది ఇక్కడ ఉన్నారు? మీ చెయ్యి ఎత్తి, "నేను దానిని నమ్ముచున్నాను" అని చెప్పండి. మంచిది. ఓ, దాదాపు అంతటా చేతులు లేచియున్నవి. అది సరియే. ఇక్కడ నన్ను ఎరిగియున్నవారిలో ఎంతమంది మీ అవసరతను గూర్చి నాకేమియు తెలియదని ఎరిగియుండి మరియు దేవుడు మిమ్మల్ని తాకవలెనని కోరుచున్నారు? మీ చేతులను ఎత్తండి. చూశారా? చూశారా? అది సరియే.

223 స్పష్టంగా, సరిగ్గా ఇప్పుడు ఈ సమయంలో వారు బలహీనంగా ఉన్నదానిగూర్చి నాకు తెలిసినవారెవ్వరు ఇక్కడ లేరు. అయితే ఇక్కడ కూర్చునియున్న ఈ అబ్బాయి మాత్రం, నాకు తెలియును. చాలాసార్లు నేను అతనికొరకు ప్రార్థించాను. నాకు అతని పేరు గుర్తులేదు గాని అతడు కెంటకీ వాడైయున్నాడు. అతడు నాకు ఎప్పుడూ ఉత్తరాలు వ్రాస్తుంటాడు, సహోదరుడు మరియు సహోదరి వుడ్ మరియు వారికి అతడు వ్యక్తిగత స్నేహితుడైయున్నాడు, మరియు అచ్చటకి వస్తుంటాడు. అతడు చాలా కాలము నుండి కూటమునకు వచ్చుచున్నాడు. నాకు తెలిసిన ఒకే ఒక వ్యక్తి అతడు మాత్రమే.

224 ఇప్పుడు నాకు తెలిసినంతవరకు, సహోదరుడు డాచ్ బాగానే ఉన్నాడు, లేనట్లైయితే అతను ఇక్కడ కూర్చొనియుండేవాడు కాదు. ఈ మధ్యనే ఒకరోజు అతడు ఎంతో అనారోగ్యం పాలైనాడు మరియు ప్రభువు అతణ్ణి స్వస్థపరచెను.

225 నేను ఈ వ్యక్తిని ఎరుగను. మరియు ఇక్కడున్న ఈ చంక కర్రలు ఎవరివో నాకు తెలియదు; బహుశా ఆ కుర్చీలో ఉన్న వ్యక్తివైయుండవచ్చు. నాకు——నాకు తెలియదు.

మరియు నేను——మీలో చాలామందిని నేనెరుగుదును. అయితే ఈ సమయంలో, మీకేమి కావలెనో నాకు తెలియదని, పరలోమందున్న ఆ దేవునికే తెలియును. నాకస్సలు కొంచెం కూడా తెలియదు. ఇక్కడ ఈ గుడారములో అది కష్టతరముగా ఉన్నది, ఎందుకంటే, చూడండి, చాలామంది ప్రజలను నేనెరుగుదును.

226 ఇప్పుడు ఆ విషయమేమిటంటే మీరు ఒక చోటునకు వచ్చినప్పుడు... ఇప్పుడు, కొన్నిసార్లు నేనిక్కడకు వచ్చి మరియు ఇట్లు చెప్తాను, "మంచిది, మనము అందరికి ప్రార్థనాకార్డులను ఇచ్చి మరియు వారిని వరుసలో నిలబెట్టెదము. వారు వేదికపైకి వచ్చెదరు." అని నేనంటాను. కొంతమంది వెళ్ళిపోతారు...ఇప్పుడు మీరు చేయలేరు...

ఇప్పుడు, స్నేహితులారా, నా హృదయమును తెరిచి మీకు ఒక విషయమును చెప్పబోవుచున్నాను. మీరు దానిని దాచలేరు. సరిగ్గా మీరు ఏమి ఆలోచిస్తున్నారో, దానిని నేను ఎరుగుదును. అది నిజము: మీరేమి తలంచుచున్నారో అది నాకు తెలియును. చూశారా? మరియు "సహోదరుడా, నేను నమ్ముచున్నాను" అని కొన్నిసార్లు మీరనవచ్చును. అంతెందుకు, సరి, మీరు కొంతవరకే నమ్ముతారు. చూశారా? చూశారా? నాకు తెలియును.

227 మరియు సరిగ్గా ఇక్కడే, సరిగ్గా ఇప్పుడే, ఆ అభిషేకము నా మీదకు వచ్చుచున్నప్పుడు, మీరు చూడండి. మరియు ఆ నాడి కొట్టుకొనుచున్నట్లు, నేను అనుభూతి చెందగలను. వివిధ స్థలములలోనుండి కొట్టుకొనుచున్నట్లు చూడగలను. చూశారా?

అయితే ఇప్పుడు——ఇక ఎంత మాత్రము అపనమ్మకం ఉంచకండి. వర్తమానమంతటిని నమ్మండి. దానిని నమ్మండి. ఒకవేళ అది లేనియెడల, అది బైబిలులో వ్రాయబడనియెడల, అప్పుడు మీరు దానిని నమ్మకండి. కానీ ఒకవేళ అది బైబిల్లో ఉన్నట్లైతే, దానిని మనం నమ్మినయెడల మనలో జీవించుచున్న

పరిశుద్ధాత్మ దానిని చేయుటకు బద్ధుడైయున్నాడు. అది సరియేనా? [సంఘము "ఆమేన్" అని చెప్పుచున్నది.—సంపా.]

అది కష్టమని నాకు తెలియును. చూడండి, ఏదీ కూడా సులభంగా రాదు.

228 ఇది మీకు అనుగ్రహించబడుట కొరకు మరణించడం ఆయనకు కష్టముగానే ఉండియున్నది. కల్వరికి వెళ్ళడం ఆయనకు కష్టముగానే ఉండియున్నది; "నా ఇష్టము కాదు, నీ చిత్తమే సిద్ధించును గాక," అని కేక వేసేంతగా ఆయన ఉండిపోవాలని కోరుకున్నాడు. చూశారా? చూశారా? ఆయన విడిచి వెళ్ళాలనుకోలేదు; ఆయన ఒక యౌవనస్తుడిగా ఉన్నాడు మరియు ఆయన తన సహోదరులను కలిగియున్నాడు. నేను మిమ్మల్ని ప్రేమించినట్లుగానే ఆయన వారిని ప్రేమించాడు. అయితే ఆయన—ఆయన జీవించి మరియు వారు కూడా జీవించటం అనేది జరగదు. కావున మనం జీవించునట్లు ఆయన మరణించాడు. అది సులభమైన విషయం కాదు. ఆయన దానిని చేయవలసివచ్చెను. ఆయన ముందు ఎటువంటి మరణమున్నదో చూడండి, "తండ్రీ, ఘడియ వచ్చియున్నది, మరియు నీ చిత్తమైతే ఈ గిన్నె నాయొద్ద నుండి తొలగించమని నేను ప్రార్థించనా? లేదు." ఆయన దానిని చేయాలనుకోలేదు; దేవుని చిత్తమే జరగాలని ఆయన కోరుకున్నాడు.

229 ఇప్పుడు, చూడండి, మీరును అదే విషయమును నమ్మితే చాలును! ఇప్పుడు, వద్దు—వద్దు—దానిని అస్సలు అనుకరించవద్దు. కేవలం దానిని నమ్మండి. ఖచ్చితముగా దానిని నమ్మండి. సందేహించకండి. మీరు దానిని నమ్మండి.

230 ప్రార్థనా వరుసలోకి నేను ప్రజలను తీసుకొని వచ్చి, మరియు, ఇట్లు చెప్తాను, "మంచిది, ఈ వ్యక్తి, ఇప్పుడు నీవెవరవో నాకు తెలియదని నేవెరుగుదువు."

231 "లేదు, బ్రెన్హామ్ సహోదరుడా అది నిజమే."

232 పిదప సరిగ్గా అక్కడనుండి ఎవరో, "ఆహ్ హా, వారు ప్రార్థన కార్డులో ఏమి వ్రాసినారో దానినే ఆయన చదువుచున్నాడు! అది మానసిక వివేచన!" అని చెప్పుటను మీరు వింటారు, నిశ్చయంగా వారు అలాగే అంటారు.

233 అప్పుడు "సరే, ఈ ఆదివారము మనమెటువంటి ప్రార్థనా కార్డులను ఇవ్వబోవడంలేదు. అపరిచితులైన వారందరూ ఇక్కడ ఉండాలని నేను కోరుదును, మీలో ఇంతకుముందెన్నడూ ఇక్కడకు రానివారు లేచి నిలబడవలెను." అని నేను చెప్పుదును. చూశారా? మరియు—మరియు పిదప పరిశుద్ధాత్మ చుట్టూ తిరిగి మరియు వారిలో ఉన్నదానంతటిని వివేచించును. చూశారా? అది నిజమేనా? [సంఘము "ఆమేన్" అని చెప్పుచున్నది.—సంపా.] మీరు దానిని రెండు విధాలుగా చూసియున్నారు.

234 "ఓ, సరి, అందులో ఏదో పొరపాటు ఉన్నది." చూశారా? చూశారా? అక్కడ అలా జరగడానికి అసలు వీలులేదు, మీరు—మీరు...చూడండి, అపవాది స్వాధీనపరచుకో గలిగినంతవరకు, వాడు మిమ్మల్ని దేనినైనా నమ్మునట్లు చేస్తాడు.

మరియు నాలోనున్న ప్రతి పొరపాటును వాడు మీకు చూపిస్తాడు, మరియు వాడు మీకు చూపించగలుగుటకు నేను అటువంటివి చాలా కలిగియున్నాను. అయితే మీరు వాటిని చూడకండి! మీరు వాటిని చూడవద్దు. నేను ఒక మానవమాత్రుడను. చూశారా? అయితే గుర్తుంచుకొనండి, ఈ దేవునియొక్క

వాక్యము సత్యమైయున్నది, మరియు నేను దాని ప్రకారంగా జీవించుటకు ప్రయత్నించుచున్నాను.

235 నేను బయటకు వెళ్ళి మరియు సరియైనవి కాకుండా, తప్పుడు కార్యములు చేయుటను మొదలుపెట్టి, పాపము చేయుచు మరియు త్రాగుచూ లేదా పొగ త్రాగుచూ లేదా——లేదా తప్పుడు పనులు చేయుచున్నయెడల, అది యోగ్యమైనది కాదు గనుక మీరు వచ్చి మరియు నన్ను మందలించవచ్చును. అటువంటప్పుడు నేను ఈ లోకాన్ని విడిచిపెట్టగోరుదును. నేను...అటువంటిది జరుగకముందే నేను వెళ్ళగోరుదును. చూశారా? నేను దానిని చేయగోరడం లేదు.

236 అయితే నేను సరియైన దాని ప్రకారంగా జీవిస్తూ మరియు సరైనది చేయడానికి ప్రయత్నిస్తూ మరియు ఒక క్రైస్తవుడు ఎట్లు జీవించవలసియున్నదో అట్లు జీవించుటకు ప్రయత్నిస్తూ ఉన్నంతవరకు, చూడండి, మరప్పుడు దేవుడిని తన వాక్యమును తీసుకోనిచ్చి, మరియు నేను చెప్పునది వింటూ, దాని పక్షమున నిలబడండి. అది నాకు అనేక స్నేహితులను, లోకములో పలుకుబడిని మరియు అటువంటి వాటిని దూరం చేస్తుందన్నప్పటికినీ, మరియు అనేకులచేత, సంఘశాఖలచేత ద్వేషించబడి, తరిమివేయబడినప్పటికిని, నేను ఈ వాక్యమునకు నమ్మకంగా ఉండగోరుచున్నాను. ఇది దేవుని వాక్యమైయున్నది. మరియు నేను దేవుడిని ప్రేమించుచున్నాను. అది దేవుని వాక్యమైయున్నది కాబట్టే, "ఆయన నిన్నా, నేడు మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు," అని నేను మీకు చెప్పుచున్నాను, మరియు ఇప్పుడు ఆయన మనలో ఉండియున్నాడు. మరియు ఒకవేళ...

237 ఇప్పుడు, షేక్ స్పియర్ యొక్క జీవం నాలో ఉండి, నాలో జీవించుచున్నయెడల, షేక్ స్పియర్ నాలో జీవించినయెడల, నేను షేక్ స్పియర్ చేయు క్రియలనే చేయనా? బీథోవెన్ నాయందున్నయెడల, నేను బీథోవెన్ చేయు క్రియలనే చేయనా? డిల్లింగర్ యొక్క ఆత్మ నాయందున్నయెడల, జాన్ డిల్లింగర్ నాయందు నివసిస్తున్నయెడల, అప్పుడు నేను ఒక జాన్ డిల్లింగర్ ని అవుతాను కదా? బీథోవెన్ నాయందున్నయెడల నేను ఒక బీథోవెన్ ని అవుతాను కదా? చూశారా? కాస్ట్రో నాయందున్నయెడల నేను ఒక కాస్ట్రోను అవుతాను కదా? చూశారా?

మరియు యేసుక్రీస్తు నాయందున్నయెడల, అది ఆయనైయున్నాడు గనుక నేను ఆయన క్రియలనే చేయుదును. మరియు అదే కార్యము జరుగునని ఆయన చెప్పియుండలేదా? చూశారా? [సంఘము "ఆమేన్" అని చెప్పుచున్నది.——సంపా.]

238 ఆయన నిన్నా నేడు మరియు నిరంతరం ఒక్కటే రీతిగానున్నయెడల, ఇప్పుడు ఆయన ఇక్కడ నిలబడియుంటే, ఆయన ఏమి చేయును? ఆయనిట్లు చెప్పెను, "తండ్రి నాకు ఏమి చేయమని చూపించునో దానినే నేను చేయుదును." అది నిజమేనా? మంచిది, ఆయన నిన్నటి దినమున ఆ విధంగానే చేసెను.

ఇప్పుడు ఆయన ఏకరీతిగా ఉన్నాడా? వ్యాధి విషయం ఏమిటి? నీ వెల ఇదివరకే చెల్లించబడెను. మీలో ప్రతిఒక్కరూ మీ వ్యాధి నుండి ఇదివరకే స్వస్థత పొందుకున్నారు. అది నిజమేనా? [సంఘము "ఆమేన్" అని చెప్పుచున్నది.——

సంపా.] దాని కొరకు...మీలో ప్రతిఒక్కరూ క్షమించబడియున్నారు, అయితే మీరు దానిని అంగీకరించవలసియున్నది. మీలో ప్రతిఒక్కరూ స్వస్థత పొందియున్నారు, అయితే మీరు దానిని అంగీకరించవలసియున్నది.

239 ఇప్పుడు, ఆయన ఇక్కడ నిలబడియున్నయెడల, ఆయన నిన్నా, నేడు మరియు నిరంతరం ఒక్కటే రీతిగా ఉన్నాడని నిరూపించుకొనుటకు మీ అవిశ్వాసమును బట్టి, ఆయన మిమ్మల్ని అస్సలు స్వస్థపరచడు. అది సరిగ్గా ఇప్పుడే అన్నట్లుగా మీరు దానిని నమ్మవలసియున్నది. అది ఒకటే రీతిగా ఉండవలసియున్నది, చూడండి "ఎందుకనగా వారి అవిశ్వాసమును బట్టి ఆయన తన దినమున అనేక గొప్ప కార్యములు చేయలేకపోయెను." అది నిజమేనా? ఈనాడు కూడా వారి అవిశ్వాసమును బట్టి ఆయన అనేక గొప్ప కార్యములు చేయజాలడు.

240 ఇప్పుడు, *దానిని ముందుగా* చెప్పగలిగినది ఎవరు? దేవుడే. *దీనిని* చెప్పినది ఎవరు? దేవుడే. *దానిని చేసినది* ఎవరు? దేవుడే. ఆ ఎలుగుబంటి, దుప్పి, జింక ఈ ఇతరమైన వాటన్నంటిని అవి ఎక్కడున్నవనియూ మరియు ఆ ఏడు...ఆ జరిగిన సంగతులన్నియూ చెప్పినది ఎవరు? దానిని చెప్పిన ఆయనెవరు? మనలో ఉండి, తనకు తాను మనద్వారా ప్రవచింపజేసుకుంటూ, ఆయన నిన్నా నేడు మరియు నిరంతరం ఒకటే రీతిగా ఉన్నాడని బయలుపరచుకుంటున్న ఆ క్రీస్తే ఆయన.

ఆ గాలులను ఆపినది ఎవరు? ఆ ఉడుతలను సృష్టించినది ఎవరు? ఆయనను, "యెహోవా-ఈరే" అని అతను పిలిచినప్పుడు, అబ్రహాము కొరకు ఒక పొట్టేలును సృష్టించిన ఆయనేయైయున్నాడు. ఆ సంయుక్త విమోచన నామములు ఇప్పటికి ఆయనకు వర్తించును. ఆయన ఇంకనూ యెహోవా ఈరే యైయున్నాడు. "ప్రభువు తనకొరకు తానే ఒక అర్పణను సిద్ధపరచుకోగలడు."

241 ఇప్పుడు, మీలో ప్రతిఒక్కరి నుండి, మీ లోతైన యధార్థతను ఇప్పుడు నేను కోరుచున్నాను. మీరు గనుక మీ హృదయమంతటితో నిజంగా నమ్మినయెడల, ఆ గడియారం ఇంకొక ఐదు నిమిషాలు ముందుకు కదిలేసరికి, మనమధ్యలో ఏ ఒక్క వ్యక్తియు బలహీనుడిగా ఉండడు. మీరు కేవలం దానిని నమ్మినయెడల, సరి, తమ పాదములు మీద నిలబడలేని ఏ ఒక్క వ్యక్తి కూడా ఇక్కడ ఉండడు. మీరు విశ్వసించగలరా?

242 ఇప్పుడు మన తలలు వంచియుండగా, ఆయన మన వద్దకు వచ్చి మరియు తనను తాను బయలుపరచుకుంటాడో లేదో చూద్దాం.

243 ప్రభువైన యేసు, ఇప్పుడు నాకు సహాయము చేయుము. మరియు ప్రభువా నాకు తెలిసిన అన్ని విధాల నేను నీకు విధేయుడనై ఉంటాను. నా పాపములు మరియు అతిక్రమములు క్షమించుము. యేసు నామములో ప్రార్థించుచున్నాను. ఆమేన్.

244 ఇప్పుడు, ఇక్కడ ఈ వరుసనుండి ఎవరినైనా తీసుకుందాము. నమ్మండి, విశ్వాసముంచండి, సందేహించకండి! సాధ్యమైతే, నన్నెరుగని వారినెవరినైనా తీసుకుందాము. దర్శనము ఎక్కడికి వెళ్ళునో నేను చెప్పలేను. నేను దానికొరకు కనిపెట్టవలసియున్నది. మరియు అది ఇప్పుడు అట్లే చేసినయెడల, అప్పుడు అది సత్యమా కాదా యని మీకు తెలియును. మీరు కేవలం నమ్మండి, మరియు

సందేహించకండి. చూడండి, ఈ రోజు చేయబడిన వాటన్నిటిని చూసిన తర్వాత, ఆయన దానిని చేసినయెడల మీరు నమ్ముదురా? చూశారా? కేవలం మీ స్వస్థతను స్వీకరించండి, చూడండి. "ప్రభువా, నేనిప్పుడు యేసుక్రీస్తును తాకుచున్నాను. నేను నమ్ముచున్నాను." అని చెప్పండి. ఇప్పుడు పరలోకపు దేవుడు దానిని అనుగ్రహించును గాక.

245 "మీలోనున్నవాడు, అనగా ఆ క్రీస్తు, లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు." క్రీస్తు ద్వారా ఆ స్త్రీ, దేవుడిని తాకినప్పుడు, తన అవసరతలు బయలుపరచినట్లు; మనము ఆయనను తాకగల ఈ కూటములో, ఆయన తిరిగి అట్లే తనను తాను బయలుపరచుకుంటాడు.

246 ఇక్కడ ఆ మూలాన ఒక పురుషుని వలె కనిపించుచున్న ఒక వ్యక్తిని చూచుచున్నాను, అతడు చాలా అనారోగ్యంగా ఉన్నాడు. కాదు, అది కాదు. అది ఒక పురుషుని కొరకు ప్రార్థించుచున్న ఒక స్త్రీయై యున్నది, మరియు ఆ పురుషుడు ఇక్కడ లేడు. అయితే ఆమె ఒక స్త్రీ. నేను ఆ స్త్రీ ని చూస్తున్నాను... ఆయన ఆమెయొక్క తండ్రి, మరియు అతడు క్యాన్సర్ తో మరణించనున్నాడు. మరియు చాలా త్రీవమైన స్థితిలో ఉన్నాడు. ఆ మనుష్యుడు ఇక్కడ లేడు. అతడు వేరొక ప్రాంతంలో ఉన్నాడు. అది ఈ దేశం కూడా కాదు. అది, అతడు జార్జియాలో ఉన్నాడు.

కేవలం ప్రార్థించుచు ఉండండి. ఇప్పుడు మీరు మీ హృదయమంతటితో నమ్ముచున్నారా? [సంఘము "ఆమేన్" అని చెప్పుచున్నది.—సంపా.] చూడండి, కేవలం ప్రార్థిస్తూ ఉండండి.

ప్రార్థించుచున్న ఆ స్త్రీ పేరు శ్రీమతి జోర్డాన్. ఆమె జార్జియా నుండి రాలేదు. ఆమె ఉత్తర కరోలినా నుండి వచ్చియున్నది. అమ్మా, అది నిజమే అయితే లేచి నిలబడుము. అది సరియే, అంతా నిజమే. ["దేవునికి వందనాలు! దేవునికి వందనాలు!" అని ఆ సహోదరి చెప్పుచున్నది.—సంపా.] నీవు అటువంటి దానికొరకు ప్రార్థించుచున్నావా? ["అవునయ్యా! మా నాన్న గారి కోసం."] అది సరియే. మంచిది. [ఆ సహోదరి తన తండ్రి గురించి ఇంకను చెప్పుచున్నది.]

"నీలో ఉన్నవాడు, లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు," అని నీవు నమ్ముచున్నావా? ["నేను నమ్ముచున్నాను" అని ఆ సహోదరి చెప్పుచున్నది.—సంపా.] నీవు దీనిని నమ్ముదువా, నీలోనున్న వాడు...

247 చూడండి, ఇక్కడ మరేదో ఉండియున్నది. నీవు నీ ప్రారంభదినములలో గొప్ప శిక్షణను లేక మరి దేనినైనా నీవు కలిగియున్నావు, ఎందుకంటె నీవు క్రైస్తవ్యంలో ఏదో ఒక దానిలో కలగలిసియున్నట్లు అనిపించుచున్నది...నీ తండ్రిగాని లేక అటువంటి వారెవరైనా, మీ వాళ్ళల్లో ఎవరైనా ఒక సేవకుడై ఉన్నారా? ["నా భర్త" అని ఆ సహోదరి చెప్పుచున్నది.—సంపా.] నీ భర్త, అది అతనే. మీరు సంఘములో ఉండగా, ఎవరో నీ ప్రక్కన నిలబడి ప్రసంగించుటను నేను చూచుచున్నాను. అతనికి నీతో అనుబంధం ఉన్నది. ["దేవునికి స్తోత్రం!"] అది సరియే, అదే విషయమైయున్నది.

ఇప్పుడా స్త్రీని నేనెరుగను కానీ దేవుడు ఆమెను ఎరిగియున్నాడు.

248 ఇప్పుడు నీ పర్సులో నీవొక చిన్న చేతిరుమాలు లేదా అటువంటి దేదైనా కలిగియున్నావా? అది సరియే, అప్పుడు నీవు ఉంచు...నీవు కూర్చున్నప్పుడు, సందేహించకుండా, ఆ చేతి రుమాలుపై నీ చేతులను ఉంచుము, మరియు నీలో ఉన్నవాడు, మీ నాన్నను చంపుచున్నవాడి కంటె గొప్పవాడు. నీ హృదయమంతటితో నమ్ముము, మరియు నీవు నమ్మిన ప్రకారమే జరుగును.

249 ఇప్పుడు, నేను నిన్ను ఒక విషయమును అడుగగోరుచున్నాను. నేను ఆ స్త్రీ ని ఎరుగను. నాకు తెలిసినంతవరకు, ఆమెను చూడటం ఇదే మొదటిసారి, అని నేను అనుకుంటున్నాను. అయితే ఆమె అక్కడ ఒక నిరాశ నిస్పృహ లో కూర్చుని ప్రార్థించుచున్నది. మరియు ఆ స్త్రీవైపు తిరిగి ఆమె యొక్క రక్తస్రావ సమస్య గూర్చి ఆమెకు చెప్పగలిగిన అదే దేవుడు, మీలో ఉన్నవాడు, లోకమును జయించియున్నాడని చూపించుచు ఇక్కడున్నాడు. మీరు నమ్ముచున్నారా? [సంఘము "ఆమేన్" అని చెప్పుచున్నది.—సంపా.] మీకు గనుక విశ్వాసమున్నయెడల సందేహించకండి.

250 క్యాన్సర్ విషయానికి వస్తే, ఆ చీకటి నీడను నేను మరలా చూస్తున్నాను. సరిగ్గా ఇక్కడ కూర్చొనియున్న ఒక స్త్రీ తలపై అది ఉన్నది. ఆమెకు గొంతు క్యాన్సర్ ఉన్నది మరియు ఆమె ఒక దురవస్థలో ఉన్నది. దానికొరకు ఆమెకు ప్రార్థన చేయబడినది మరియు తన స్వస్థతను స్వీకరించుటకు ఆమె ప్రయత్నించుచున్నది. శ్రీమతి బర్టన్, నీవు నమ్మితే చాలు! నేను ఆ స్త్రీని ఎరుగను. కానీ నీవు నీ హృదయపూర్వకంగా నమ్మితే చాలు...వాస్తవంగా, ఆ విషయం...

నీవేమి చేయుటకు ప్రయత్నిస్తున్నావన్న దానిని నన్ను నీకు వివరించనిమ్ము, దానివలన నీవు నీ స్వరమును కోల్పోయావు, గనుక నీ స్వరము తిరిగి రావడం కోసం నీవు ప్రార్థించడానికి ప్రయత్నించుచున్నావు. అది నిజమేనా? నీ చేతిని ఇలా ఆడించుము. ఇప్పుడు ఆ స్త్రీ నాకు పరిచయస్తురాలు కాదు. ఆమె ఎవరో నాకు తెలియదు. ఆమెను చూశారా? అది వాస్తవం. అదిగో, ఆమె అక్కడే ఉండియున్నది. చూశారా? "నీలో ఉన్నవాడు అనగా ఆయనను తాకగల ఆ విశ్వాసము, నీ గొంతులో ఉన్నవాని కంటె గొప్పదైయున్నది."

మీరు మీ హృదయమంతటితో నమ్ముతున్నారా? [సంఘము "ఆమేన్" చెప్పుచున్నది.—సంపా.]

251 సహోదరి లార్సన్, నీవు నాకు తెలుసు. ఆమె నాకు భూసామియైయున్నది. అయితే సహోదరి లార్సన్ నీవొకవైద్యుడినో లేక మరెవరినో సంప్రదించావు. నీవొక ఆపరేషన్ కొరకు సిద్ధమగుచున్నావు. అది నిజం. అది నిజమే కదా? సహోదరి లార్సన్, నీలో ఉన్నవాడు ఈ లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు. యేసు ఇట్లు చెప్పెను, "నేను పరదేశినైయుంటిని మరియు మీరు నన్ను చేర్చుకొంటిరి. మిక్కిలి అల్పులైన ఈ చిన్నవారికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయంగా మీకు చెప్పుచున్నాను."

ఓ పరలోకపు తండ్రీ, కనికరించుము!

252 నీవేమి అనుకొనుచున్నావు? నీవు కూడా ఆపరేషన్ చేయించుకోబోవుచున్నావు. నీవు నాకు అపరిచితురాలవు. అది నిజమేనా? ["అవును" అని ఆ సహోదరి చెప్పుచున్నది.—సంపా.] మీరు ఇక్కడివారు కాదు.

[నాకు మీరు తెలుసు, కానీ మీకు నేను తెలియదు."] నీకు నేను తెలుసు కానీ నాకు నీవు తెలియదు. ["మీకు నేను తెలియదు."] కానీ దేవుడికి నీవు తెలుసు. నీవు దానిని నమ్ముచున్నావా? ["అవును, నేను నమ్ముదును."] నీవొక ఆపరేషన్ చేయించుకోబోవుచున్నావు. నీవిక్కడ నివసించవు. నీవు బెడ్ ఫోర్డ్ దగ్గర స్ప్రింగ్విల్ నివాసివి. అది ఒక...అది స్ప్రింగ్విల్ వద్దనైయున్నది. శ్రీమతి బర్టన్...కాదు, కాదు, నన్ను మన్నించండి, నా ఉద్దేశ్యం అది కాదు. శ్రీమతి పార్కర్, అది నీ పేరు. అవునా? నీలో ఉన్నవాడు, నిన్ను చంపడానికి ప్రయత్నించువాని కంటె గొప్పవాడు. అది సరియేనా? నీ హృదయమంతటితో నీవు నమ్ముచున్నావా? నీవు నమ్మినట్లయితే, అప్పుడు ఇక నీకు ఆపరేషన్ అవసరం లేదు.

253 సహోదరి, దీనంతటి గూర్చి నీవేమి అనుకొనుచున్నావు? నేను నిన్ను ఎరుగను. నీవు నాకొక అపరిచితురాలివి. నేనాయన ప్రవక్తనని నీవు నమ్ముచున్నావా? ["దానిని నేను నమ్ముచున్నాను." అని ఆ సహోదరి చెప్పుచున్నది.—సంపా.] నమ్ముచున్నావు. నీకు ధన్యవాదములు. దేవుడు దానిని ఘనపరచును. నీ పేరు శ్రీమతి వైట్. నీవు టెక్సాస్ లోని ఫోర్ట్ వార్త్ నుండి వచ్చియున్నావు. నీకొక కండరముల వ్యాధి, నరాల బలహీనత ఉన్నది. నీ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. వైద్యశాస్త్ర ప్రకారమైతే, నీకిక ఆశలు లేవు. నీ భర్త ఒక ఆత్మీయ అవసరతను కలిగియున్నాడు, అతడు దానిగూర్చి ప్రార్థించుచున్నాడు. మీరక్కడ ఒక కుమారుణ్ణి కలిగియున్నారు, అతనికి వెన్ను సమస్య మరియు గుండెజబ్బు ఉన్నది. అతని ఒడిలో ఒక చిన్నబాలుడిని మీరు కలిగియున్నారు. ఆ చిన్న బాలుడికి ఒక విధమైన నోటిమాంద్యము గురించి నీవు ప్రార్థించుచున్నావు. అది నిజమే అయితే మీ చెయ్యి పైకెత్తండి. ["అది నిజము. అవే మా అవసరతలు" అని ఆమె భర్త చెప్పుచున్నాడు.]

"మీలో ఉన్నవాడు, లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు." దానిని మీరు నమ్ముచున్నారా? [సంఘము, "ఆమేన్" అని చెప్పుచున్నది.—సంపా.] మీ హృదయమంతటితో నమ్ముచున్నారా? ["ఆమేన్."] దానంతటితోనా? ["ఆమేన్."]

ఇప్పుడు మన తలలు వంచుదుము.

254 ఇప్పుడు ఆయన ఈ భవనం గుండా వెళ్ళాడు. తాను దేవుడని ఆయన మీకు నిరూపించియున్నాడు. "మీలో ఉన్న, ఈయన, లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు." అది ప్రభువైన దేవుడు. ఇప్పుడు మీలో ఉన్న ఆయనను ప్రధానస్థానం తీసుకోనివ్వండి. మీరేమి చేయవలెనో ఆయన్నే ముందుగా చెప్పనివ్వండి...

మీ హృదయమంతటితో దానిని చేయగలిగి మరియు దానిని నమ్మగలిగినయెడల, సరిగ్గా ఇప్పుడే, "నా శరీరంలో ఉన్నటువంటి ఆ వ్యాధి వెళ్ళిపోయినది," అని మీ హృదయమందు అనుకొనుము. చూశారా? "నేను ఇక ఎంతమాత్రం బాధించబడుటలేదు. నాకిక ఏ రోగము లేదు. నాలోనున్నవాడు నా శరీరంలో ఉన్నవాని కంటె గొప్పవాడు. నా హృదయంలో ఉన్నవాడు నా శరీరంలో ఉన్నవాని కంటె గొప్పవాడు. కావున నా హృదయంలో ఉన్నవాడు భూమ్యాకాశములు సృజించినవాడు. నా శరీరం అపవాది చేత పాడుచేయబడినది, అయితే పరిశుద్ధాత్మ నివసించుటకు నేనొక ఆలయమైయున్నాను. కాబట్టి సాతానా, నా శరీరమును విడిచిపెట్టమని నేను నీకు ఆజ్ఞాపించుచున్నాను. యేసు నామములో నాలో నుండి బయటకు రమ్ము."

అని చెప్పండి. చూశారా? మీరు దానిని నమ్ముచున్నారా? [సంఘము, “ఆమేన్” అని చెప్పుచున్నది.—సంపా.]

ఇప్పుడు నేను మీ కొరకు ప్రార్థించుచుండగా మనమందరము, ప్రతిఒక్కరము మన స్వంత విధానములో ప్రార్థించుకుందాం.

255 సర్వశక్తిమంతుడవైన దేవా, భూమ్యాకాశములకు సృష్టికర్తా, జీవపుదాతా, హృదయ రహస్యాలను బయలుపరచువాడా, “దేవుని వాక్యము రెండంచులుగల ఎటువంటి ఖడ్గము కంటెను వాడియైనదై హృదయముయొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది.” అని నీవు చెప్పియున్నావు.

256 ఆ కారణంచేతనే వాక్యము శరీరధారియైనప్పుడు, వారి ఆలోచనలను ఆయన గ్రహించియుండగా వారు దేనిగూర్చి ఆలోచిస్తున్నారన్నది అది ఎరిగియుండెను. ఆయన వాక్యమైయుండెను మరియు వాక్యము వారి హృదయ రహస్యములను ఎరిగియుండెను.

మరియు ఆ వాక్యము ఇంకనూ అదే వాక్యముగా ఉన్నది. మరియు రెండు వేల సంవత్సరాల తర్వాత ఈ రాత్రి దానికదే మనలో బయలుపరచుకొనుటను మనము చూచుచున్నాము, ఎందుకంటె ఆయన దానిని ఆ కాగితము మీద వ్రాసెను మరియు అది నిజమని చూపించుచు, దానిని నిర్ధారించుచు, ఇక్కడ ఉన్నాడు.

257 ఇక్కడ చేతి రుమాళ్ళు ఉండియున్నవి. అంతటా వ్యాధిగ్రస్తులు ఉన్నారు. ఎన్నడూ తప్పిపోకుండా, వాస్తవమైన దానినే చెప్పుచు, ఈ కార్యములను చూపించి, ఈ సంగతులను చెప్పుచు, ఒక్కసారియైనా విఫలము కాకుండా, మన మధ్యనున్న ఆ గొప్ప పరిశుద్ధాత్మకు నేను ప్రార్థించుచున్నాను, ఎందుకనగా ఆయన దేవుడైయున్నాడు. ఈ చేతిరుమాళ్ళను తన సన్నిధి చేత అభిషేకించి, మరియు అవి ఎవరి మీదైతే పెట్టబడినవో ఆ వ్యాధిగ్రస్తులందరిని ఆయన స్వస్థపరచును గాక! మరియు రెండు వేల సంవత్సరాల తర్వాత కూడా సజీవుడిగా ఉండగలిగిన దేవుడు, కృపద్వారా మరియు విశ్వాసముద్వారా విమోచించబడిన పాపాత్ముల హృదయములలో తననుతాను రూపుదాల్చుకొని, మర్త్యమైన పెదవులద్వారా తన స్వంత మాటలను పలుకుతూ మరియు ఆయన ఏమి వాగ్దానము చేశాడో అది సరిగ్గా అట్లే జరుగునట్లు చూస్తాడు.

258 ప్రభువైన ఓ దేవా, మాపట్ల కనికరము కలిగియుండమని నేను అడుగుచున్నాను. మరియు ఒకవేళ ఇక్కడ కూర్చునియున్న ప్రతీ స్త్రీ పురుషుడు ఎటువంటి వ్యాధియైనా బాధయైనా కలిగియున్నచో; మోషే ఆ ఖాళీలో తననుతాను త్రోసిపుచ్చుకున్నట్లు, ప్రభువా, ఈ రాత్రి ఈ ప్రజల కొరకు నా హృదయమును నీ యెదుట పరచుచున్నాను. మరియు నీవు నాకు అనుగ్రహించిన, నీయందు నేను కలిగియున్న విశ్వాసమంతటిని నేను వారికిచ్చుచున్నాను. శృంగారమనే దేవాలయం వద్ద పేతురు చెప్పినట్లు, “నేను కలిగియున్నదే, నేను నీకు ఇచ్చుచున్నాను. నజరేయుడైన యేసుక్రీస్తు నామములో లేచి నడువుము.” మరియు కుంటివాడైయుండి బలహీనంగా ఆ మనుష్యుడు ఉన్నాడు కానీ వారతణ్ణి పట్టుకొనగా వాని పాదములును చీలమండలును బలముపొందెను. మరియు వాడు నడుచుచు గెంతులు వేయుచు దేవుని స్తుతించుచు దేవాలయం లోనికి ప్రవేశించెను.

259 నీవు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నావు. మరియు ఆయనయొక్క అపోస్తలుడు ఇట్లు చెప్పెను, “నాకు కలిగినదే నీకిచ్చుచున్నాను.” అది విశ్వాసమైయున్నది. మరియు నేనిట్లు చెప్పుచున్నాను: నేను కలిగియున్న దానినే ఈ ప్రజలకు ఇచ్చుచున్నాను! నజరేయుడైన యేసుక్రీస్తు నామములో మిమ్మల్ని విడిచిపెట్టమని మీ వ్యాధికి ఆజ్ఞాపించండి, ఎందుకనగా మీ ప్రాణములను తీయడానికి ప్రయత్నించుచున్న ఆ అపవాది కంటెను మీలో ఉన్నవాడు గొప్పవాడు. మీరు దేవుని పిల్లలైయున్నారు. మీరు విమోచించబడినవారై యున్నారు.

260 సాతానా, ఈ ప్రజలను విడిచిపొమ్ము అని నేను ఆజ్ఞాపించుచున్నాను. ఒక దినమున ఆ తుఫానును వెనుకకు పంపిన ఆ దేవుడు, ఆ గాలులను మరియు ఆ అలలను నిమ్మళపరచిన ఆ దేవుడు, ఈ ప్రజలలో నుండి ప్రతీ వ్యాధి తీసివేయబడునట్లు చేయునుగాక! మరియు ఈ ఘడియలో క్రీస్తు యొక్క శక్తి వారి జీవితంలో ప్రత్యక్షపరచబడును గాక. ప్రతీ పాపి పశ్చాత్తాపము నొందును గాక. నీకు సమీపంగా లేని ప్రతీ వ్యక్తియు, ఈ ఘడియలోనే సరిచేసుకొందురు గాక! మరియు యేసు క్రీస్తు నామములో అట్లే అగును గాక.

261 నేను మీ సంఘ కాపరిగా, మీ సహోదరునిగా, నేను కలిగియున్న అదే విశ్వాసమును మీలో స్థాపించవలసిందిగా నేను దేవుడిని వేడుకున్నాను. నేను దేనినైతే అడిగానో, దానిని పొందుకుంటానని నేను నమ్ముచున్నాను. నేను కలిగియున్నదియు, మరియు ఈ ఘడియకు నేను మీకిచ్చినదియునైన అదే విశ్వాసంతో మీరు ఇప్పుడు దానిని నాతోపాటు నమ్మినట్లైతే చాలు!

మరియు దేవుని కుమారుడైయున్న యేసు క్రీస్తు నామములో మీ వ్యాధిని, మీ బాధను గద్దించి దానితో ఇట్లు చెప్పండి, “నీవు వెళ్ళవలసియున్నది,” ఎందుకంటె మీరు యేసు క్రీస్తు యొక్క శక్తితో పాటు మీ విశ్వాసమును మరియు నా విశ్వాసమును కలిగియున్నారు. దానిని ఋజువు చేయుటకు మరియు ఆయన ఇక్కడ ఉన్నాడని నిరూపించుటకు ఆయన సర్వవ్యాప్తియై ఇక్కడున్నాడు, ఆయనే ఈ సమయమున మిమ్మల్ని బాగుచేస్తాడు.

262 ఈ మంచం మీద పడుకునియున్న అమ్మా, నీవు దానిని నమ్ముచున్నావా? [ఆ సహోదరి, “అది నిజము,” అని చెప్పుచున్నది.—సంపా.] వాళ్ళు స్క్లేరోసిస్ మరియు అటువంటిది అని దేనినైతే అంటారో, ఆ విధంగా నీ కండరములు ఉన్నాగాని, నీవు ప్రయత్నించినయెడల నీవు నడువగలవు. యేసుక్రీస్తు నామములో లేచి నిలబడుము. అక్కడ ఆమెకు సహాయం చేయండి. అదిగో ఆమె నడుచుచున్నది. మీరు నమ్ముటలేదా? మిగతావారు, మీరు లేచి నిలబడండి. ఆమెయొక్క చీలమండలములు బలమును పొందుకున్నవి.

ఇప్పుడు మన చేతులను ఎత్తి మరియు ఆయనను స్తుతించెదము.

263 గొప్ప దేవుడవైన యెహోవా, స్వస్థత నిమిత్తము, యేసుక్రీస్తు నామములో మమ్మల్ని మేము నీకు అప్పజెప్పుకొనుచున్నాము. ఆమేన్.

**మీలో ఉన్నవాడు** TEL63-1110E

(He That Is In You)

అమెరికా దేశం, ఇండియాన రాష్ట్రంలోని, జఫర్సన్విల్ పట్టణంలో గల బ్రెన్హామ్ టెబర్నికల్ నందు 1963వ సంవత్సరం, నవంబరు 10వ తేదీన, ఆదివారం సాయంకాలం సహోదరుడు విలియం మారియన్ బ్రెన్హామ్ గారిచే మొదటిగా ఆంగ్లములో ప్రసంగించబడిన ఈ వర్తమానము, ఒక మ్యాగ్నటిక్ టేపు రికార్డింగు నుండి తీయబడి, ఆంగ్లములో సంక్షిప్తంగా అచ్చువేయబడినది. ఈ తెలుగు అనువాదము వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ చేత ముద్రించబడి మరియు పంచబడుచున్నది.

TELUGU

©2021 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

## కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హో ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక ఇతర తర్జుమా ప్రతుల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org